www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం | 5-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 14 సంచిక: 27 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం; తిథి: త్రయోదశి రా. 8.52 తదుపరి చతుర్దశి; నక్షత్రం: పూర్వాషాఢ రా. 11.35 తదుపరి ఉత్తరాషాఢ; వర్జ్యం: ఉ. 7.39-9.25; దుర్ముహూర్తం: ఉ. 6.00-6.51; అమృతఘడియలు: సా. 6.17-8.03; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.00; సూర్యాస్తమయం: 6.44 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai



'నాన్నకు ప్రేమతో'.. పన్ను కట్టాల్సిందే!

జూనియర్ ఎన్టీఆర్‌కు మినహాయింపు కుదరదు

షోకాజ్ నోటీసులిస్తాం కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి

వినోద రంగంలో పన్ను అవకతవకలపై కాగ్ నివేదిక

2



వెంకయ్యజీ.. దారి చూపాలి

ఎంపీలను నడిపించాలి

ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి

ఉప రాష్ట్రపతిగా నేడే ఎన్నిక

14

టెట్ ఫలితాల విడుదల

పేపర్-1లో 57.37శాతం, పేపర్-2లో 19.51% అర్హత

12



నీళ్లు లేవు.. కన్నీళ్లే!

మురిపించి ముఖం చాటేసిన వరుణుడు

నెల రోజులుగా చినుకు కోసం ఎదురు చూపు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

.. గత ఏడాది మంచి వర్షాలు పడ్డాయి. ఈ ఏడాది కూడా అలానే పడతాయని వాతావరణ శాఖ ఊరించింది. వాతావరణమూ మొదట్లో మురిపించింది. దాంతో ఈ ఏడాది ఖరీఫ్‌పై రైతన్నలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. భారీగా సాగుకు ఉద్యమించారు. కొంత

మిగతా 12వ పేజీలో...

పంటలు కాపాడే మార్గాలేమిటి?

ప్రత్యామ్నాయ ప్రణాళిక తెద్దామా?

ఎల్లుండి డీఏవోలతో సమావేశం

పాల్గొననున్న సాగు శాస్త్రవేత్తలు

సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రానికి చెందిన చిలుక చంద్రయ్య ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేశాడు. మరో ఎకరాన్నరలో కంది సాగు చేస్తున్నాడు. వర్షాభావంతో నాలుగు రోజులుగా మొక్క మొక్కకూ నీళ్లు పోస్తున్నాడు. ఇంటి నుంచి బకెట్‌లో నీళ్లు తెచ్చి మగ్గుతో ప్రతి మొక్క మొదట్లో చల్లుతూ పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటికే లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టగా, కౌలుకు తీసుకున్న భూమికి రూ.18 వేలు చెల్లించాల్సి ఉందని కారుతున్న చెమటలను తుడుచుకుంటూ చెప్పాడు.

సన్నాసులు అరుస్తుంటరు

ఇళ్లను వెనకో ముందో కడతాం

ఏడాదిలో లక్ష్మాపూర్‌లో లక్ష్మీదేవి నర్తించాలి.. ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధి

వచ్చే జూన్‌నాటికి గోదావరి జలాలు.. రాష్ట్రంలో 374 చెరువులను నింపుతాం

నా పొలంలో పారినట్లే మీ పొలాల్లోనూ పారాలి.. వచ్చే ఏడాది దావత్ చేసుకుందాం

రెవెన్యూ, రిజిస్ట్రేషన్లలో లంచాలుండవు.. సమస్యల పరిష్కారంలో నేను మీలో ఒకడిని

గ్రామసభల్లో సీఎం ఉద్ఘాటన.. కేశవరానికి 12 కోట్లు, లక్ష్మాపూర్‌కు 15 కోట్ల నిధులు



సీఎం కేసీఆర్‌కు రాఖీ కడుతున్న శామీర్‌పేట మండలం, కేశవరం సర్పంచ్ మంజుల

మేడ్చల్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టి తీరతామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. కొంతమంది సన్నాసులు అరుస్తుంటారని, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇళ్లను వెనకో ముందో నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూలో సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని కేసీఆర్ తెలిపారు. రైతులకు సులువుగా పట్టాదారు పాసు పుస్తకాలు, ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా పారదర్శకంగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖల్లో పైరవీలు లేకుండా చేస్తామన్నారు. రికార్డులను ప్రక్షాళన చేసే దిశగా సర్కారు

మిగతా 11వ పేజీలో...

కుమరం భీం జిల్లాలో లొద్దిగూడలు ఎన్నో

'సుద్ద' తప్పు!

ఆసిఫాబాద్ పట్టణం సహా 12 గ్రామాల్లో కిడ్నీ వ్యాధి

జిల్లా కేంద్రంలో ఐదో వంతు పీడితులే.. 100 మంది మృతి

సుద్ద నీరే అసలు సమస్యా?

ఆర్వో ప్లాంట్ల నీరు నాసిరకం

జిల్లా సహా మంచిర్యాలలోనూ డయాలసిస్ సౌకర్యం నిల్

రోగుల ఇక్కట్లు.. కరీంనగర్, వరంగల్‌లో సిట్టింగ్‌కు 3వేలు



బెజ్జూరు మండలం సలుగుపల్లిలో నీటిని తాగవద్దని బోరుకు గుర్తు

ఆసిఫాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటిలోనూ మంచం పట్టిన రోగులు.. ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించుకుంటే అందరి సమస్యల్లా ఒక్కటే.. మూత్రపిండాలు పాడై పోవడం. ఫలితంగా సంభవిస్తున్న అకాల మరణాలు! కుమరం భీం జిల్లాలో ఇలా ఒక్క లొద్దిగూడ గ్రామస్థులే కాదు.. ఎన్నో గ్రామాల ప్రజలు

మిగతా 2వ పేజీలో...



రాహుల్ కారుపై రాళ్ల దాడి

ముందు సీట్లో కూర్చున్న యువనేత.. వెనుక సీట్ల అద్దాలు బద్దలు.. రాహుల్ గాంధీ క్షేమం

అంగరక్షకులకు గాయాలు.. గుజరాత్‌లో వరద బాధితుల పరామర్శకు వెళ్తుండగా ఘటన

14



రోదిస్తున్న అహ్మద్ భార్య అబీబా; అహ్మద్(ఫైల్)

అహ్మద్ మృతదేహం వచ్చేనా..!

సౌదీ అరేబియాలో 2 నెలల క్రితం ఆత్మహత్య

రవాణా ఖర్చులు భరించలేమంటున్న కుటుంబం

ఆదుకోవాలంటూ కేటీఆర్, హరీశ్‌కు మొర

చేర్యాల: పొట్టకూటి కోసం దేశం కాని దేశం వెళ్లిన అహ్మద్ అక్కడ పరిస్థితి బాగోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త కడసారి చూపు కోసం అతడి భార్య 2 నెలలుగా దిక్కు తోచని స్థితిలో రోదిస్తూ ఎదురు చూస్తోంది. కన్నీళ్లు ఇంకిపోయినా, గుండె నిండా భారంతో భర్త మృతదేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చేందుకు ఆపన్నుల చేయూతను కోరుకుంటోంది అబీబా. వివరాలిలా ఉన్నాయి.. ఉపాధి కోసం 8 ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లిన చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన అహ్మద్ 2 నెలల క్రితం అక్కడ ఆత్మహత్య చేసుకున్నాడు. రవాణా ఖర్చులు భరించే స్థోమత లేకపోవడంతో అతడి కడసారి చూపునకు నోచుకుంటామో లేదో అని ఆందోళన చెందుతున్నారు అతడి కుటుంబ సభ్యులు. దేశం కాని దేశంలో సరైన ఉపాధి లభించక, తినడానికి తిండిలేక తల్లడిల్లిన అహ్మద్ మే 24న తన గదిలో ఉరి వేసుకున్నాడు. సమాచారం అందుకున్న అతడి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని రప్పించాలంటూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌లను కలిశారు. సౌదీ ఎంబసీ అధికారులతో మాట్లాడిన మంత్రులు మృతుడి భార్య అబీబాకు ఉద్యోగం, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూతతో పాటు పిల్లలకు ఉచిత విద్య అందిస్తామంటూ ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట కమలాకర్‌రెడ్డి మృతదేహాన్ని రప్పించేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సౌదీకి పంపించారు. అయితే, నెలలు గడుస్తున్నా మృతదేహం స్వదేశానికి చేరలేదు. అహ్మద్ విధి నిర్వహణలో మృతి చెందలేదని, మృతదేహాన్ని స్వదేశానికి పంపించేందుకు రవాణా ఖర్చులు భరించబోనంటూ అతడి యజమాని లేబర్ కోర్టును ఆశ్రయించాడు. అందుకే జాప్యం జరుగుతోందని కుటుంబ సభ్యులు అంటున్నారు. తమకు రవాణా ఖర్చులు భరించే స్థోమత లేదని, ప్రభుత్వం చొరవ తీసుకొని మృతదేహాన్ని రప్పించాలని కోరుతున్నారు.



మంత్రి తుమ్మలకు స్వల్ప అస్వస్థత

- యశోద ఆస్పత్రిలో చికిత్స

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో, జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉన్న తుమ్మలకు కడుపులో అల్సర్ పగలడంతో నోటి ద్వారా రక్తం బయటకు వచ్చింది. ఇదే సమయంలో బీపీ కూడా కొంత డౌన్ అయ్యింది. దీంతో, అక్కడే ఉన్న పలువురు అధికారులు, వ్యక్తిగత సిబ్బంది ఆయన్ను హుటాహుటిన సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు ఎండోస్కోపీ ద్వారా బ్లీడింగ్‌ను నియంత్రించారు. దీంతో, కొద్దిసేపటికి ఆయన కోలుకున్నారు. మంత్రిని ప్రస్తుతం ఐసీయూలో ఉంచారు. రెండు రోజుల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు సూచించారు. విషయం తెలియగానే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు యశోద ఆస్పత్రికి చేరుకుని తుమ్మలను పరామర్శించారు. సిటీ పోలీసుల సమయస్ఫూర్తి కారణంగా తుమ్మలను నిమిషాల వ్యవధిలో వ్యక్తిగత సిబ్బంది ఆస్పత్రిలో చేర్చగలిగారు. ముందుగా 108కు ఫోన్ చేశారు. అంబులెన్సు క్షణాల్లో మంత్రి నివాసానికి చేరుకుంది. జూబ్లీహిల్స్ నుంచి సోమాజీగూడకు అంబులెన్సు రావడానికి కనీసం పావుగంట పడుతుంది. సమాచారం అందగానే సిటీ ట్రాఫిక్ పోలీసులు ఎక్కడా సిగ్నల్ పడకుండా చూడటంతో మంత్రిని 10 నిమిషాల్లో ఆస్పత్రికి చేర్చారు. కొంతకాలంగా తుమ్మల అల్సర్‌తో బాధపడుతున్నారు. ఒంట్లో బాగోలేదని శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో యశోద ఆస్పత్రికెళ్లి పరీక్షలు కూడా చేయించుకున్నారు.

శత్రువుల గుండెల్లో 'స్పైక్'!

హైదరాబాద్ హార్డ్‌వేర్ పార్కులో క్షిపణుల తయారీ.. ఇజ్రాయెల్-పుణె సంస్థల భాగస్వామ్యంతో ప్రాజెక్టు

14 కిలోల బరువు.. రవాణా, ప్రయోగించడం సులభం

2.5 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాల ఛేదన సామర్థ్యం



స్పైక్ ఎంఆర్ క్షిపణి

రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో ప్రైవేట్ భాగస్వామ్య ప్రక్రియకు హైదరాబాద్‌లో తొలి అడుగు పడింది. ఇజ్రాయెల్‌కు చెందిన రేఫల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్- పుణెకు చెందిన కల్యాణి స్ట్రేటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ సంయుక్తంగా హైదరాబాద్‌లోని హార్డ్‌వేర్ పార్కులో క్షిపణి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాయి. ఇక్కడ తయారయ్యే ట్యాంకు విధ్వంసక క్షిపణి- 'స్పైక్ ఎంఆర్' శత్రువుల గుండెల్లో పిడిబాకులాంటిది! ఏడాదికి పైగా మైదాన ప్రాంతాల్లో.. ఎడారుల్లో పగలూ రాత్రి వేళల్లో పరీక్షలు నిర్వహించిన భారత సైన్యం స్పైక్ ఎంఆర్ సామర్థ్యంపై సంతృప్తి చెందింది. హార్డ్‌వేర్ పార్కులో స్పైక్ ఎంఆర్‌ను ప్రదర్శించారు.

భూభాగంపై జరిగే యుద్ధాలలో ట్యాంకు విధ్వంసక క్షిపణులు కీలక పాత్ర పోషిస్తాయి. ఇలాంటి క్షిపణుల్లో రేఫల్ తయారుచేసిన స్పైక్ ఎంఆర్ చాలా కీలకమైనది. ఇది 2.5 కిలోమీటర్ల దూరంలోపు ఉన్న లక్ష్యాలను గురి తప్పకుండా ఛేదిస్తుంది. మొత్తం 14 కిలోల బరువు ఉండే ఈ క్షిపణి వ్యవస్థను ఎక్కడికైనా సునాయాసంగా తీసుకెళ్లవచ్చు. దీనిలోని గైడింగ్ యూనిట్‌లో రెండు ఎలక్ట్రో ఆప్టికల్ సీకర్స్ ఉంటాయి. ఇవి మైదాన ప్రాంతాలు, ఎడారులు, మంచుకొండలనే తేడా లేకుండా ఎక్కడి నుంచైనా క్షిపణిని ప్రయోగించటంలో కీలక పాత్ర పోషిస్తాయి. జనసమర్థం ఎక్కువగా ఉండే పట్టణ ప్రాంతాల్లో ఉపయోగించగలగటం దీని ప్రత్యేకత. ఈ క్షిపణిని కెమెరాలను పెట్టుకొనే ట్రై పాడ్‌లాంటి పరికరంపైనుంచి.. కదులుతున్న వాహనాల నుంచి.. హెలికాప్టర్ల నుంచీ ప్రయోగించవచ్చు. ఈ క్షిపణిని 200 మీటర్ల నుంచి 2.5కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించటానికి ఉపయోగిస్తారు. ఫైర్ అండ్ ఫర్‌గట్ (ఒకసారి లక్ష్యాన్ని నిర్దేశించి ప్రయోగించిన తర్వాత అదనపు సంకేతాలు అందించాల్సిన అవసరం ఉండదు) పరిజ్ఞానంతో రూపొందించిన ఈ వ్యవస్థను దాదాపు 20 దేశాల్లో ఉపయోగిస్తున్నారు. స్పైక్- ఎస్ఆర్ (షార్ట్ రేంజ్), స్పైక్- ఎల్ఆర్ (లాంగ్ రేంజ్) అనే మరో రెండు క్షిపణి వ్యవస్థలనూ రేఫల్ తయారు చేస్తోంది.



అమెరికా 'జావలిన్'కు దీటుగా..

తక్కువ దూరం ఉన్న లక్ష్యాలను ఛేదించటంలో అత్యుత్తమమైన క్షిపణిగా స్పైక్‌ను రక్షణ రంగ నిపుణులు పేర్కొంటూ ఉంటారు. అమెరికాకు చెందిన జావలిన్ క్షిపణితో స్పైక్ పోటీ పడుతుంది. భారత సైన్యం కూడా ఈ రెండు క్షిపణులను పరీక్షించి.. చివరకు స్పైక్ వైపే మొగ్గు చూపింది. సైన్యం స్పైక్ వైపు మొగ్గు చూపిన తర్వాత రేఫల్- కల్యాణితో ఒప్పందం కుదుర్చుకొని జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. భారత సైన్యానికి 8,350 క్షిపణులను సరఫరా చేయటం ఈ జాయింట్ వెంచర్ ముఖ్యోద్దేశం. నెలలో 200 క్షిపణులు తయారవుతాయని అంచనా. లాంచర్లను, ట్రైనింగ్ స్టిమ్యులేటర్లను, ఇతర విడిభాగాలనూ ఈ కంపెనీలో తయారుచేస్తారు. ఈ మేడిన్ ఇండియా క్షిపణిని ఎగుమతి కూడా చేయనున్నారు. 'యంత్రాలన్నీ సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందంటే కొన్ని వారాల్లోనే క్షిపణులు సిద్ధమవుతాయ'ని జాయింట్ వెంచర్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

– స్పెషల్ డెస్క్

మిస్సైల్ హబ్.. హైదరాబాద్

రక్షణ రంగంలో హైదరాబాద్‌ను భారత మిస్సైల్ హబ్‌గా పిలుస్తారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)కు చెందిన అనేక ల్యాబ్‌లు ఇక్కడే ఉన్నాయి. బ్రహ్మోస్, అగ్ని, ఆకాష్, నాగ్ వంటి క్షిపణుల తయారీ కూడా ఇక్కడే జరుగుతుంది. క్షిపణుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే డీఆర్‌డీఎల్, ఆర్‌సీఐ, మిధానీ వంటి ల్యాబ్‌లు హైదరాబాద్‌లో ఉండటం వల్ల- వాటికి సేవలు అందించటానికి బాలానగర్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు ప్రారంభమయ్యాయి. రేఫల్ జేవీ ప్రారంభం కావటం అంతర్జాతీయంగా హైదరాబాద్‌కు రక్షణ రంగంలో ఉన్న స్థానం మరింత సుస్థిరమవుతుందని భావిస్తున్నారు.

మధుమేహం, ఊబకాయాలకు జన్యుచికిత్స

చర్మ మూలకణాల ద్వారా చెక్

యూనివర్సిటీ ఆఫ్ చికాగో శాస్త్రజ్ఞుల వెల్లడి

పార్కిన్సన్స్‌ను అడ్డుకునే మధుమేహ ఔషధం

వాషింగ్టన్, ఆగస్టు 4: టైప్-2 మధుమేహ, స్థూలకాయ బాధితులకు శుభవార్త. చర్మ మూలకణాల ద్వారా అలాంటి జీవనశైలి జబ్బులను నియంత్రించే జన్యు చికిత్సను వర్సిటీ ఆఫ్ చికాగో శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి సంబంధించి ఎలుకలపై వారు చేసిన పరిశోధన విజయవంతమైంది. పరిశోధనలో భాగంగా వారు నవజాత ఎలుకల నుంచి చర్మ మూలకణాలను సేకరించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న సీఆర్ఐఎస్‌పీఆర్ అనే జన్యు మార్పిడి విధానం ద్వారా ఆ మూలకణాల్లో మార్పులు చేసి కొన్ని ఎలుకల్లో ప్రవేశపెట్టారు. వారు చేసిన మార్పుల వల్ల ఆ మూలకణాలు రక్తంలో చక్కెరస్థాయులను నియంత్రించే ఒక రకం పెప్టైడ్‌ను స్రవించడం మొదలుపెట్టింది. తద్వారా వాటిలో మధుమేహం తగ్గడమే కాక.. ఎక్కువ కొవ్వులున్న ఆహారం ఇచ్చినా కూడా బరువు నియంత్రణలోనే ఉండడం గమనించారు. అంతేకాదు.. సుదీర్ఘకాలంపాటు ఇన్సులిన్ బయటినుంచి తీసుకోవడం వల్ల శరీరం సంతరించుకొనే 'ఇన్సులిన్ నిరోధకత'ను కూడా తగ్గించినట్లు వారు గుర్తించారు. ప్రస్తుతానికి ఎలుకల్లో ఇది విజయవంతమైందని.. మానవుల్లో మధుమేహాన్ని జన్యు చికిత్స ద్వారా తగ్గించే దిశగా ఇదో ముందడుగు అని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. నిజానికీ ఆలోచన తమకు ఎప్పట్నుంచో ఉన్నదని.. అది ఇంత బాగా ఫలితమివ్వడం ఆనందాన్ని కలిగిస్తోందని వర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన మూలకణ జీవశాస్త్రవేత్త జియావోయాంగ్ వు తెలిపారు. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మమే కావడం.. చికిత్స నిమిత్తం చర్మంలో అమర్చిన ఇంప్లాంట్లను అత్యవసరపరిస్థితుల్లో సులభంగా తీయగలిగే భాగం అయినందు వల్లనే చర్మాన్ని తమ పరిశోధనలకు ఎంచుకున్నట్టు వు తెలిపారు.

కీలక జన్యువు.. జీఎల్‌పీ1

గ్లూకగాన్ తరహా పెప్టైడ్ (జీఎల్‌పీ-1 హార్మోన్)ను ఉత్పత్తి చేసే జన్యువును పరిశోధకులు పరీక్షించారు. జన్యుమార్పిడి చేసిన కణాలను ఎలుకల శరీరాల్లో ప్రవేశపెట్టి వాటిలో కొన్నిటికి డాక్సిసైక్లిన్‌ను తక్కువ మొత్తాల్లో ఇచ్చారు. డాక్సిసైక్లిన్‌ను తిన్న ఎలుకల రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా ఉన్నాయని, వాటి బరువు కూడా పెరగలేదని తేలింది. డాక్సిసైక్లిన్ అందని ఎలుకలకు అదే ఆహారం ఇవ్వగా అవి బాగా లావయ్యాయి. మధుమేహం, ఉబకాయాలనే కాక వివిధ రకాలైన జీవనశైలి వ్యాధులకు కూడా ఈ థెరపీ ఉపయోగపడుతుందని వు పేర్కొన్నారు.

పార్కిన్సన్స్‌కు చెక్?

పార్కిన్సన్స్.. డోపమైన్ హార్మోన్‌ను విడుదల చేసే మెదడు కణాలు ధ్వంసమైపోతూ పోతూ చివరికి జ్ఞాపకశక్తి సమస్యలను తెచ్చిపెట్టే జబ్బు ఇది. దీనిబారిన పడినవారికి డోపమైన్ స్థాయిలను పెంచే మందులను సిఫారసు చేస్తారు. ఆ మందుల వల్ల ఒకింత ఉపశమనం కనిపిస్తుందిగానీ.. మెదడు పనితీరు నానాటికీ తగ్గిపోతుంటుంది. కానీ.. టైప్-2 మధుమేహ బాధితులకు ఇచ్చే ఎగ్జెనటైడ్ మందులు పార్కిన్సన్స్ పెరగడాన్ని అడ్డుకుంటున్నట్టు తమ పరిశోధనలో తేలిందని వర్సిటీ కాలేజ్ లండన్ పరిశోధకులు తెలిపారు.



'నాన్నకు ప్రేమతో'.. పన్ను కట్టాల్సిందే!

జూనియర్ ఎన్టీఆర్‌కు పన్ను మినహాయింపు కుదరదు

షోకాజ్ నోటీసులు ఇవ్వబోతున్నామన్న కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): నందమూరి నట వారసుడు.. ప్రముఖ కథానాయకుడు.. జూనియర్ ఎన్టీఆర్‌కు సేవా పన్ను మినహాయింపుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆక్షేపించింది. విదేశాల్లో సినిమా షూటింగ్ తీశాం కాబట్టి అది సేవల ఎగుమతి కిందికి వస్తుందని చూపిస్తూ ఎన్టీఆర్ పన్ను చెల్లించలేదని కాగ్ తన నివేదికలో పేర్కొంది. వినోద రంగంలో సేవా పన్నుల చెల్లింపుల్లో జరిగిన అవకతవకలపై కాగ్ అధ్యయనం చేసి రూపొందించిన ఈ నివేదికను కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 'నాన్నకు ప్రేమతో' సినిమాలో హీరోగా నటించిన ఎన్టీఆర్.. లండన్‌కు చెందిన వైబ్రంట్ విజువల్ లిమిటెడ్ ప్రొడ్యూసింగ్ కంపెనీ నుంచి 2015లో రూ.7.33 కోట్లు పారితోషికంగా తీసుకున్నారని కాగ్ పేర్కొంది. ఎక్స్‌పోర్ట్ ఆఫ్ సర్వీసు కింద పరిగణించి ఆయన చెల్లించాల్సిన 1.10 కోట్ల సర్వీసు పన్ను మినహాయించారని వివరించింది. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ వివరణ కోరగా.. జూనియర్ ఎన్టీఆర్‌కు షోకాజ్ నోటీసు ఇవ్వబోతున్నామని ఆర్థిక శాఖ అనుబంధంగా ఉండే రెవెన్యూ విభాగం సమాధానం ఇచ్చింది.

'సుద్ద' తప్పు!

(మొదటి పేజీ తరువాయి)

కిడ్నీ రోగాలతో బాధ పడుతున్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన పరిశీలనలో భయానక వాస్తవాలు తెలిశాయి. ప్రత్యేకించి 12 గ్రామాల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ గ్రామాల్లో తాగునీటిలో ఫ్లోరైడ్ తీవ్రత ఎక్కువగా ఉండటంతోనే జనాలు కిడ్నీ వాధుల బారిన పడుతున్నారని అంటున్నారు. జిల్లా కేంద్రం ఆసిఫాబాద్‌లోనూ కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. ఆసిఫాబాద్‌లో 30వేల పైగా ఉన్న జనాభాలో ఏకంగా 20% కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. గత పదేళ్లలో ఇక్కడ వందమందికిపైగా మూత్రపిండాలు చెడిపోవడంతో మృత్యువాత పడ్డా రు. ఈ ప్రాంతంలో భూ అంతర్గత పొరల్లో భారీస్థాయిలో సుద్ద (వైట్ క్లే) రేణువులు ఉండటం.. వాటితో కూడిన నీటినే ప్రజలు తాగుతుండటంతో ప్రజలు కిడ్నీ వ్యాధులకు గురవుతున్నట్టు అనుమానిస్తున్నారు. ప్రత్యేకించి సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని బెజ్జూరు మండలంలోని సలుగుపల్లి, లంబాడిగూడ, నాగెపల్లి, దొడ్డిగూడ, మొగవెల్లి, పాత మొగవెల్లి, ఇప్పలగూడ, చింతనపల్లిలో సుద్ద రేణువుల నీటిని తాగుతుండటం వల్లే జనాలు కిడ్నీ వ్యాధుల బారినపడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లింగాపూర్ మండలంలో లొద్దిగూడతో పాటు వంజర గ్రామంలోనూ కిడ్నీరోగుల సంఖ్య అధికంగానే ఉన్నట్టు తేలింది. ఇటీవల ఈ గ్రామంలో కిడ్నీలు చెడిపోయి 8 మంది చనిపోగా.. మరో ఆరుగురు మంచం పట్టారు. అలాగే కెరమెరి మండలంలోనూ, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దున వివాదాస్పద గ్రామాలైన బోలాపటార్, ఇంద్రనగర్ గ్రామాల్లోనూ కిడ్నీ వ్యాధి తీవ్రత అధికంగానే ఉంది. అధికార యంత్రాంగం కూడా సమస్యలు వెలుగులోకి వచ్చినప్పుడు మాత్రమే హడావుడి చేసి, తర్వా త పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కిడ్నీ వ్యాధి తీవ్రంగా ఉన్నవారు 15 రోజులకోసారి డయాలసిస్ చేసుకోవాలి. దీంతో ఒక్కో సిట్టింగ్‌కు ప్రైవేటు ఆస్పత్రుల్లో 3 వేలదాకా వసూలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న 50 పడకల ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. కాగా, ఆసిఫాబాద్ సహా ఫ్లోరైడ్ తీవ్రత ఉన్న గ్రామాల్లో నీటిని శుద్ధి చేసేందుకు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఈ పాంట్లలో నిర్దేశిత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోంది.



లింగాపూర్ మండలం వంజరలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రాంచందర్

లొద్దిగూడలో రక్తనమూనాలు సేకరణ

- నేడు గ్రామానికి నిమ్స్ బృందం

ఆసిఫాబాద్: కిడ్నీ వ్యాధులతో తల్లడిల్లుతున్న లొద్దిగూడలో శుక్రవారం వైద్యులు రక్తనమూనాలు సేకరించారు. గ్రామంలో కిడ్నీ వ్యాధులతో పాటు గిరిజనుల్లో 90% మంది తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. కాగా శనివారం హైదరాబాద్ నుంచి నిమ్స్ వైద్య నిపుణుల బృందం లొద్దిగూడ గ్రామాన్ని సందర్శించనుంది.

అధికారులు స్పందించాలి..



"గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటుకు అధికారులు స్పందించాలి. నాకు కిడ్నీ వ్యాధి సోకింది. రెండు లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకున్నాను. అధికారులెవ్వరూ మా గోడును పట్టించుకోవడం లేదు. 2010లో నా సోదరుడు రాజన్న కిడ్నీ వ్యాధితోనే మృతిచెందాడు"

– అవధూత సత్తన్న, సలుగుపల్లి, బెజ్జూరు

లోకం తీరు



ఇదిగో డైరెక్టరు ఇలాంటి కథలు కాదయ్యా.. కథంటే విక్రమ్‌గౌడ్ క్రైం స్టోరీలాగా ఉండాలి!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	21.8	31.0
హైదరాబాద్	23.4	31.6
సంగారెడ్డి	24.0	31.0
వరంగల్	25.0	33.0
నల్లగొండ	25.8	34.0
ఖమ్మం	27.0	34.0



అధికారులు నిష్పాక్షిక సలహాలివ్వాలి

అధికారులు తమపై పార్టీల ప్రభుత్వాల, రాజకీయ నాయకుల ముద్ర పడకుండా జాగ్రత్తపడాలి. రాజకీయ నేతలకు నిర్మొహమాటంగా, స్వతంత్రమైన, నిష్పాక్షిక సలహాలిచ్చే సాహసం వారికి ఉండాలి.

-ఐఏఎస్ అధికారులతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్



ఎంపీల పనితీరు మారాలి

"మారుతున్న భారత రాజకీయాల స్వరూప స్వభావాలను అర్థం చేసుకునేందుకు ఎంపీలు తమ పనితీరును మార్చుకోవాల్సి ఉంటుంది."

-బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ ఉద్బోధ

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.69.87	పాత ధర 60.95
కొత్త ధర రూ.70.17	కొత్త ధర 61.19
పెరుగుదల 30 పైసలు	పెరుగుదల 24 పైసలు

హఠ యోగాతో డిప్రెషన్ పరార్!

వాషింగ్టన్: యోగాతో ప్రయోజనాలు ఒక్కోటీ సాధికారికంగా రుజువవుతున్నాయి. మానసిక కుంగుబాటు నుంచి బయటపడేందుకు యోగా అత్యద్భుతంగా పనిచేస్తోందని అమెరికాలో జరిగిన తాజా పరిశోధనల్లో వెల్లడైంది. డిప్రెషన్ లక్షణాలున్న 23 మంది పురుషులు, 52 మంది మహిళలపై వేర్వేరుచోట్ల ఈ పరిశోధనలు సాగాయి. వీరందరితో ధ్యానం, ప్రాణాయామంతోపాటు హఠ యోగాను దాదాపు 8 వారాల పాటు చేయించారు. పాశ్చాత్య దేశాల్లో విక్రమ్ యోగా, హీట్ యోగా పేరిట హఠ యోగా ప్రాచుర్యంలోకి వస్తోంది. వారానికి రెండు క్లాసుల చొప్పున సాగిన వీరి యోగ సాధన పూర్తయ్యాక చూస్తే డిప్రెషన్ స్థాయి గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. శాన్‌ఫ్రాన్సిస్కో వైద్య కేంద్రం, మసాచ్యుసెట్స్ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలోని పరిశోధక బృందాలు వీరి ఆరోగ్య పరిస్థితుల్లో వచ్చిన మార్పులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ వచ్చాయి.

సైబర్ వీరుడు... పాస్‌వర్డ్‌ల చోరుడు!

లాస్‌వేగాస్: మార్కస్ హచిన్స్... బ్రిటన్‌కు చెందిన యువ పరిశోధకుడు! ఈ ఏడాది మే నెలలో ప్రపంచాన్ని కుదిపేసిన 'వానా క్రై' వైరస్ మరింత చెలరేగిపోకుండా అడ్డుకున్నాడు. 'సైబర్' ప్రపంచాన్ని కాపాడాడు. ఇప్పుడు... బ్యాంకు ఖాతాల పాస్‌వర్డులను గుర్తించే తప్పుడు సాఫ్ట్‌వేర్ కనిపెట్టి, దానిని ఇతరులకు అందిస్తున్నాడనే ఆరోపణలపై అరెస్టయ్యాడు. ఇటీవల బ్రిటన్‌లో జరిగిన హ్యాకర్ల వార్షిక సదస్సుకు హాజరై తిరిగి రాగానే లాస్‌వేగాస్‌లో పోలీసులు హచిన్స్‌ను అరెస్టు చేశారు. 'క్రోనోస్ బ్యాంకింగ్ ట్రోజాన్' పేరిట పాస్‌వర్డులను గుర్తించే సాఫ్ట్‌వేర్‌ను హచిన్స్ రూపొందించినట్లు అభియోగాలు నమోదు చేశారు. 2014-15లోనే ఈ సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేశాడని... టోర్ నెట్‌వర్క్ అనే రహస్య సంస్థకు ఆల్ఫాబే ద్వారా విక్రయించాడని తెలిపారు.

రామయ్యకు అష్టోత్తర శత కలశాభిషేకం



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

- భద్రాద్రిలో ఘనంగా సామూహిక కుంకుమార్చన
- యాదాద్రిలో మూలవరులకు పవిత్రలధారణ

బాసరలో భక్తుల సందడి

భద్రాచలం/యాదాద్రి/బాసర, ఆగస్టు 4: భద్రాచలంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం రామయ్యకు అష్టోత్తర శత కలశాభిషేకాన్ని నిర్వహించారు. 7వ తేదీన చంద్రగ్రహణం అవడంతో ఉదయమే పూర్ణాహుతి, పవిత్రాల ఉద్వాసన, మహాకుంభ ప్రోక్షణ చేయనున్నారు. శ్రావణ మాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి బాలాలయంలో పవిత్రోత్సవాల్లో ముఖ్య ఘట్టం మూలవరులకు పవిత్రలధారణ శుక్రవారం ఆగమశాస్త్ర పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. యాగశాలలో ఉత్సమూర్తులకు సంప్రోక్షణ జరిపి.. నవకలశ స్నపనం చేశారు. సప్తవర్ణ 108 నూలు దారాలతో సిద్ధం చేసిన పవిత్ర మాలలను సుదర్శన చక్రానికి, స్వయంభువులకు, ప్రతిష్ఠామూర్తులకు అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నిర్మల్ జిల్లాలోని బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రం శుక్రవారం భక్తులతో సందడి కనిపించింది. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. మొదట భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం కోసం భక్తులు క్యూ లైన్‌లలో గంటసేపు వేచి చూడాల్సి వచ్చింది.



'ఫిట్‌మెంట్ మా ఘనతే'

వనపర్తి: ఆర్టీసీ కార్మికులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇప్పించిన ఘనత తమదేనని టీఎంయూ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తిలో ఆయన మాట్లాడుతూ సకలజనుల సమ్మెను విజయవంతం చేసిన ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 44 ఫిట్‌మెంట్ ఇచ్చి గౌరవించిందని ఆయనన్నారు.

గోపరిరక్షణ కోసం చావడానికైనా..
చంపడానికైనా సిద్ధం: ఎమ్మెల్యే రాజాసింగ్

భువనగిరి టౌన్: గోవుల పరిరక్షణకు చావడానికైనా... చంపడానికైనా సిద్ధమని గోశామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. జనగాం జిల్లాలో గోరక్షకులు పట్టుకున్న సుమారు 70కి పైగా పశువులను అక్కడి పోలీసులు శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా గోశాలకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కొనసాగుతున్న వదశాల కోసమే ఇతర ప్రాంతాల నుంచి యథేచ్ఛగా గోవులను అక్రమంగా సరఫరా అవుతున్నా ప్రభుత్వం, పోలీసులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గోవధపై సుప్రీం కోర్టు ఇచ్చిన రూలింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని ఆరోపించారు.

రాష్ట్రంలో ఇసుక మాఫియా పాలన

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయం: మల్లారెడ్డి



సభలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

సిరికొండ/ములుగు , ఆగస్టు 4 : రాష్ట్రంలో ఇసుక మాఫియా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు విమర్శించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం గడ్కోల్‌లో జరిగిన రైతు పంచాయతీ సభలో మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ఎంతో సుభిక్షంగా ఉంటామని భావించిన ప్రజలకు మూడేళ్లలో టీఆర్ఎస్ సర్కార్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోందన్నారు. ప్రజలు నియంత, నిరంకుశ పాలనలో మగ్గిపోతున్నారన్నారు. ఇసుక లారీల కింద పడి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటే అడ్డుకోవాల్సిన ప్రభుత్వం కాంట్రాక్టర్‌లకు వత్తాసు పలుతోతుందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్నా రాష్ట్ర సర్కార్ మాత్రం రైతుల క్షేమాన్ని విస్మరిస్తోందన్నారు. కరువుకాటకాలు సంభవించి రైతులు నష్టపోతే ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పతకాన్ని తక్కువ ప్రీమియంతో తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం దానిని నీరుగార్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయ బావుటా ఎగురవేయడం ఖాయమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మల్లారెడ్డి అన్నారు. జయశంకర్ జిల్లా ములుగులో బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను తమ పథకాలుగా చెప్పుకుంటూ టీఆర్ఎస్ కాలం వెళ్లదీస్తోందన్నారు. ఏళ్లక్రితం గొలుసుకట్టు చెరువులు కట్టిన ఘనత ఉండగా మిషన్ కాకతీ, భగీరథ పేరిట కనిపించని అవినీతికి ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలు వేశారని విమర్శించారు. గతంలో తెలంగాణాలో 2400 కిలీమీటర్లు మాత్రమే జాతీయ రహదారులు ఉండగా మూడేళ్లలో 5400ల కిలీమీటర్ల ఎన్‌హెచ్‌ను విస్తరించిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి ఉందన్నారు. టీఆర్ఎస్‌కు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమని ఆయన అన్నారు.

కేంద్ర ప్రజా పనుల శాఖ
ఇ-టెండరింగ్ కోరుతూ ప్రకటన

దిగువ పని(లు) కొరకు CPWD (కాంపోజిట్ కేటగిరి) ఆమోదిత మరియు అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైన్ పర్సంటేజ్ రేట్ బిడ్లను భారత రాష్ట్రపతి తరపున హైదరాబాద్, CPWD, HCD-III, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు కోరుచున్నారు.

1. NIT No. 43/17-18/HCD-III/HYD
పనిపేరు: UIDAI (ఆధార్) రిజినల్ కార్యాలయము హౌసింగ్ కొరకు హైదరాబాద్, అమీర్‌పేట్, స్వర్ణ జయంతి కాంప్లెక్స్, ఆరవ అంతస్తు వద్ద మోడిఫికేషన్స్ / నవీకరణ పనులు ECPT: రూ. 44,29,999/-, బయానా: రూ. 88,600/-, వ్యవధి: 120 రోజులు పైబిడ్ల దాఖలుకు చివరి తేది, సమయము: 14.08.2017న 15.00 గం.ల వరకు టెండరు ఫారాలు మరియు ఇతర వివరములను వెబ్‌సైట్ www.tenderwizard.com/cpwd నుండి పొందగలరు. పత్రికా ప్రకటన www.eprocure.gov.in నందు కూడా లభ్యమగును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

కేసీఆర్‌కు గుణపాఠం ఖాయం

- రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టుల నిరసనలు
- సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మల దహనం



నల్లగొండలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: కమ్యూనిస్టులను నోటికొచ్చినట్లు మాట్లాడిన కేసీఆర్‌కు రానున్న కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని వామపక్ష నేతలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కమ్యూనిస్టులను కించపరిచే విధంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాష్ట్రంలో నిరసన ఆందోళనలు చేశారు. ఈ ఆందోళనలకు సీపీఐ, సీపీఐ ఎంఎల్ (ఎన్డీ) నేతలు మద్దతు పలికారు. ఖమ్మంజిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో ఆందోళనలు నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకార పూరితంగా మాట్లాడుతున్నారని, ఆయనకు ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు. సీపీఐ ఎంఎల్ (ఎన్డీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి నోటి దురుసుతనం తగ్గించుకోక పోతే రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మతిభ్రమించిన కేసీఆర్ తన మాటలను వెనక్కి తీసుకోవాలని మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో వామపక్షాలు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూహిట్లర్ కూడా నియంతృత్వధోరణికి పాల్పడితే కమ్యూనిస్టులు కాలగర్భంలో కలిపారని అన్నారు. ప్రతిపక్షాలు, వామపక్షాలపై సీఎం కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వామపక్షాలు, సీపీఎం శ్రేణులు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేశాయి. నల్లగొండ జిల్లాలోని పలు చోట్ల సీఎం దిష్టిబొమ్మలను సీపీఎం ప్రజా సంఘాల నాయకులు దహనం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT.No.5-7/RDF/2017-18, తేది: 02.08.2017.

కరీంనగర్ జిల్లాకు సంబంధించి RDF క్రింద 3 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరుదార్లు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుంచి **08.08.2017**న 4.00 గం. నుండి టెండర్ షెడ్యూళ్లను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది, సమయం: **22.08.2017**న మ.3.30 గం. వరకు లేదా ఆలోగా. తదుపరి వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ వద్ద అనగా **"www.eprocurement.gov.in"**ను దర్శించండి.

సం/- ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), SR&CRN, A/c రూరల్ రోడ్స్

DIPR RO No.1289/CL/ADVT/1/1/2017-18, తేది: 04.08.2017

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్య మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ

"ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం. 163/SE/PH/WGL/KRMR/Plan Grants/2017-2018/682 తేది: 03.08.2017.

పని పేరు: SDF (Plan Grants) క్రింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో (13 పనులు) రోడ్లు వేయుట. అంచనా వ్యయం: రూ.12.00 కోట్లు, స్వీకరణకు ఆఖరి తేది, సమయం: 22.08.2017న సా.5.00 గం.వరకు. సంబంధిత SE పేరు మరియు చిరునామా: శ్రీ. M. రాజేశ్వర్‌రావు, M.Tech., సూపరింటెండింగ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ సర్కిల్, H.No.1-8-71, చిల్డ్రన్ పార్క్ దగ్గర, బాలసముద్రం, హన్మకొండ, వరంగల్.
తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in (లేదా) https://tender.eprocurement.gov.inలో చూడగలరు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, P.H. సర్కిల్, వరంగల్

DIPR RO No.1293/CL/ADVT/1/1/2017-18, తేది: 04.08.2017

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (LA) శాఖ
ఫారం - C
(10ఎ యొక్క సెక్షన్ 11 క్రింద మినహాయింపు ఇవ్వబడింది)
(రూల్ 6 / 12 చూడగలరు)

నం.B1/45/2017 తేది: 31-07-2017
గజిట్ నం.56/2017 తేది:03-08-2017

ప్రజోపయోగార్థం అనగా కి.మీ 6-422 నుండి కి.మీ 8-519 వరకు సంగంబండ బాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింద హై లెవల్ కుడి ప్రధాన కాలువ యొక్క డిస్ట్రిబ్యూటరీ-10 త్రవ్వకానికి మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, మంగనూర్ మండలం, ముద్మల్‌దొడ్డి గ్రామంలో మొత్తం ఎ. 2-64 సెంట్ల విస్తీర్ణం భూమి అవసరమైఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ గారు భావిస్తున్నారు.

కొంచెం హెచ్చుతగ్గులతో ఎ. 2-64 సెంట్ల విస్తీర్ణం భూమి మహబూబ్‌నగర్ జిల్లా, మంగనూర్ మండలం, ముద్మల్‌దొడ్డి గ్రామంలో పై సదరు ప్రాజెక్ట్ కొరకు అవసరమై ఉన్నదని ప్రకటన చేయడమైనది, సేకరణ క్రింద ఉన్న భూమి సవివర వివరణ దిగువ తెలియజేయడమైనది.

1. గ్రామం : ముద్మల్‌దొడ్డి మండలం : మంగనూర్ జిల్లా : మహబూబ్‌నగర్

క్ర సం	సర్వే నం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎ-గుంటలు)	పట్టాయ / తండ్రి / భర్త పేరు	సరిహద్దులు N	S	E	W	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1	51	పట్టా	మెట్ట	1.11	ఈశ్వరయ్య తండ్రి నర్సింహులు		49	52	50	-	-	-
2	55	పట్టా	మెట్ట	1.53	ఈశ్వరయ్య తండ్రి నర్సింహులు		54	56	52	పైపల్ లైన్ (75) నిమ్మ నారింజ (56) కొబ్బరి చెట్లు	-	-
				2-94	మొత్తం							

భూసేకరణ, రిహబిలిటేషన్ అండ్ రిసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పరిహారం మరియు పారదర్శకత హక్కు ద్వారా సవరించిన విధంగా భూసేకరణ, రిహబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్ర చట్టం నం. 30/2013)లో సముచిత పరిహారం మరియు పారదర్శకత హక్కుకు సెక్షన్-11(1) ప్రొవిజన్లక్రింద ఇందుకు సంబంధితులందరికి ఈ ప్రకటన చేయబడింది.

జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ & స్పెషల్ డిప్యూటి కలెక్టర్ LA & R&R యూనిట్ -I ఇరిగేషన్ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ కార్యాలయంలోని భూమి ప్లానును కార్యాలయ వేళలతో ఏదేని పని రోజున తనిఖీ చేసుకోవచ్చును

సదరు చట్టంలోని సెక్షన్ -12తో ఏర్పాటుచేసిన, నిర్దేశించిన విధంగా వారి పనిని తగిన విధంగా నిర్వర్తించుటకు అవశ్యక అన్ని ఇతర చట్టాలు నిర్వర్తించుట & సబ్ సాయిల్‌లో త్రవ్వుట లేదా బోరు వేయుట, ఏదేని భూమిని చదును చేయుట, భూమిలోకి ప్రవేశించుట, సర్వేచేయుటకు అధీకృత అధికారి మహబూబ్‌గర్ వారి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ LA & R&R యూనిట్ -I ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు ఆయన సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం / కలెక్టరు సహిత - సముచిత ప్రభుత్వం అధికారమిచ్చింది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద, కలెక్టర్ ముందస్తు అనుమతిలేకుండా అట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఏవేని తాకట్టు రుణభారాలు కల్పించరాదని లేదా ఏదేని కార్యవ్యవహారాలు అనగా భూమి కొనుగోలు / అమ్మకం వంటి కార్యకలాపాలు ఏ వ్యక్తి చేపట్టరాదు.

పరిహార బదలాయింపు ద్వారా పరిష్కారానికి ప్రయోజనంగల / ప్రభావితం అయిన వ్యక్తులందరి నుండి క్లెయిము మరియు సేకరణకు ఆక్షేపణలు ఉన్నచో చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు)లోగా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులు జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ & స్పెషల్ డిప్యూటి కలెక్టర్ LA & R&R యూనిట్ -I ఇరిగేషన్ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ సమక్షంలో దాఖలు చేయవలెను.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్,
LA మరియు R&R యూనిట్-I
ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌గర్

సం/-
జాయింట్ కలెక్టర్
మహబూబ్‌నగర్

సం/-
జిల్లా కలెక్టర్
మహబూబ్‌నగర్

నలుగురు రైతుల ఆత్మహత్య

ఆంధ్రజ్యోతినెట్‌వర్క్: వర్షాలు తగ్గుముఖం పట్టి పంటలు ఎండిపోయే దశకు చేరుకోవటంతో రైతుల గుండెలు పగులుతున్నాయి. ఈ ఏడాదైనా అప్పుల ఊబి నుంచి బయటపడదామనుకుంటే పరిస్థితులు ప్రతికూలంగా ఉండటంతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. శుక్రవారం ఒక్కరోజే రాష్ట్రంలో నలుగురు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం కొత్తకుంటతండాలో కేతావత్ సీతారాం నాయక్(36) ఆత్మహత్య చేసుకున్నాడు. మూడేళ్లుగా వర్షాభావంతో సాగు చేసిన పంటలు చేతికి రాలేదు. ఖరీఫ్ వ్యవసాయానికి పెట్టుబడికి అప్పు పుట్టక పురుగల మందు తాగాడు. జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం కేశవాపురంలో దుంద్ర కొమురయ్య(28) ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగాడు. జనగామ జిల్లా గుండాల మండలం పెద్దపడిశాలలో తోట శ్రీహరి(45) పెట్టుబడికోసం రూ. 6 లక్షల అప్పు చేశాడు. వర్షాలు పడక చేను ఎండి పోతుండడంతో పురుగుల మందు తాగాడు. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం రత్యతండాలో రమావత్ మధు(25) పెట్టుబడుల కోసం రూ.5లక్షల వరకు అప్పు చేశాడు. అప్పులు తీరే మార్గంలేక పురుగుల మందు తాగాడు.



పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళి అర్పిస్తున్న మంత్రి పోచారం


అధికార లాంఛనాలతో విఠల్ రెడ్డి అంత్యక్రియలు

కామారెడ్డి, ఆగస్టు 4 : మాజీ ఎమ్మెల్యే జీడిపల్లి విఠల్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం కామారెడ్డిలో అధికార లాంఛనాలతో పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం సిరిసిల్ల రోడ్డులోని ఆయన స్వగృహం నుంచి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. ఆయన స్వస్థలమైన నేతాజీ నగర్‌లోని భూపుత్రమ్మ కల్యాణ మండపం సమీపంలో అంత్యక్రియలను నిర్వహించారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విఠల్‌రెడ్డి పార్థివదేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. అంత్యక్రియలకు ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, శాసన మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్‌అలీ, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, ఎస్పీ శ్వేతారెడ్డి తదితరులు హాజరయ్యారు.

అక్రమ రుణాల కేసులో 11మంది అరెస్టు

సత్తుపల్లి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి అక్రమ రుణాల కేసులో 11 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఏసీపీ బల్లా రాజేష్ తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ కోంద్రు ప్రసాద్, అటెండర్ ముత్యాలరావుతో పాటు మరో తొమ్మిది మందిని అరెస్టుచేసినట్లు చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 32మంది నేరానికి పాల్పడినట్లు బయటపడిందని, వీరిలో ఇద్దరు పరారీలో ఉండగా 11మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఐవోబీలో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు బయటపడటంతో సత్తుపల్లిలోని అన్ని బ్యాంకులను తనిఖీ చేశామని, ఈ క్రమంలో సిండికేట్, యూనియన్, ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ (ఏడీబీ)లలో నకిలీ పాస్‌పుస్తకాలు బయటపడ్డాయన్నారు. మరో 19మందిని విచారించాల్సి ఉందన్నారు. రుణాలు ఇప్పించటంలో నకిలీ, ఫోర్జరీ తదితర నేరాలకు పాల్పడిన వారితో పాటు రుణ గ్రహీతలందరిపైనా కేసులు నమోదు చేస్తామని ఏసీపీ తెలిపారు.

గుట్కా స్వాధీనం-నలుగురి అరెస్ట్



స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

జగిత్యాల: గుట్కా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి పెద్దఎత్తున గుట్కా స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ అనంతశర్మ తెలిపారు. ఎస్పీ తెలిపిన ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి జగిత్యాలకు వారానికి రూ.50 లక్షలు విలువ చేసే గుట్కా జగిత్యాలకు సరఫరా అవుతోంది. గురువారం అర్ధరాత్రి దాడులు చేసి రూ.3 లక్షల 49 వేల 900 నగదును, రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయికి గుట్కా వస్తోందని ఎస్పీ పోలీసులను అప్రమత్తం చేశారు. వారు రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని జన్నారం మండలం పొన్కల్‌కు చెందిన బోరుకాని బానయ్య(32), మునిమడుగుకు చెందిన బోర్లకుంట రాజవెంకటయ్య(33), పెగడపల్లి మండలం మద్దులపల్లెకు చెందిన వెలకంటి శ్రీధర్(36), అయిత్‌పల్లి గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు(45)ను అరెస్టు చేశారు.

ఆదిలాబాద్ చేరిన సేవ్ ఇండియా

ఆదిలాబాద్‌టౌన్: దేశంలోడబ్బున్న వారికే నాణ్యమైన విద్య అందుతోందని, పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు అఫ్తాఫ్ ఆలంఖాన్, వాలీఉల్లాఖాద్రి అన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సేవ్ ఇండియా, ఛైంజ్ ఇండియా నినాదంతో దేశంలో విద్యార్థి-యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలనే కన్యాకుమారి నుంచి చేపట్టిన లాంగ్ మార్చ్ ఆదిలాబాద్ చేరుకుంది.

అర్బన్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యం

- ఆదిలాబాద్, నాగపూర్ హైవేపై ఎవెన్యూ ప్లాంటేషన్
- 50 లక్షల మొక్కల మైలురాయిని దాటిన సింగరేణి
- వీడియో కాన్ఫరెన్స్‌లో అటవీ సంరక్షణ ప్రధానాధికారి

హైదరాబాద్, ఆగస్ట్ 4(ఆంధ్రజ్యోతి): అటవీశాఖ బ్లాకుల్లో అర్బన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, పట్టణ ప్రాంతాలకు సమీపంలోని అటవీ భూముల్లో వీటి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు కొత్త అటవీ సంరక్షణ ప్రధానాధికారి(వైల్డ్‌లైఫ్) డాక్టర్ మనోరంజన్ భాటియా సూచించారు. హరిత హారం పురోగతిపై జిల్లాల అధికారులతో సచివాలయం నుంచి శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ మరికొద్ది రోజులు వర్షాభావ పరిస్థితులు కొనసాగే పరిస్థితి ఉన్నందున ఇప్పటికే నాటిన మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. డ్రై స్పెల్ రోజుల్లో హరితహారంలో ప్రత్యామ్నాయ పనులపై దృష్టి సారించాలన్నారు. మూడోవిడత హరితహారంలో భాగంగా ఇప్పటికే 17 కోట్లకు పైగా మొక్కలు నాటడం పూర్తయిందన్నారు. ప్రజలు, గ్రీన్ బ్రిగేడ్‌లు, పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొక్కలకు నీటి సౌకర్యం, ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిధులను సమకూర్చేందుకు నేషనల్ హైవే అథారిటీ సిద్ధంగా ఉన్నందున ఆదిలాబాద్ హైవేపై ఎవెన్యూ ప్లాంటేషన్‌ను మూడు వరుసల్లో చేపట్టాలని కోరారు. సింగరేణి సంస్థ 50 లక్షల మొక్కల మైలురాయిని అధిగమించిందని, ఇతర సంస్థలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అటవీ శాఖ సిబ్బంది ఈ దిశగా మరింత కృషి చేయాల్సి ఉందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (LA) శాఖ
ఫారం - C
(10ఎ యొక్క సెక్షన్ 11 క్రింద మినహాయింపు ఇవ్వబడింది)
(రూల్ 6 / 12 చూడగలరు)

నం.B1 /845/2013 తేది: 31-07-2017
గజిట్ నం.56/2017 తేది:03-08-2017

ప్రజోపయోగార్థం అనగా కి.మీ 8-600 నుండి కి.మీ 9-500 వరకు చిన్న గోప్లాపూర్ నుండి కర్నె గ్రామాల వరకు బి.టి రోడ్ నిర్మాణం కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, మక్తల్ మండలం, భగవాన్‌పల్లి గ్రామంలో మొత్తం ఎ. 1-30 సెంట్ల భూమి అవసరమైఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ గారు భావిస్తున్నారు.

కొంచెం హెచ్చుతగ్గులతో ఎ. 1-30 సెంట్ల విస్తీర్ణం భూమి మహబూబ్‌నగర్ జిల్లా, మక్తల్ మండలం, భగవాన్‌పల్లి గ్రామంలో పై సదరు ప్రాజెక్ట్ కొరకు అవసరమై ఉన్నదని ప్రకటన చేయడమైనది, సేకరణ క్రింద ఉన్న భూమి సవివర వివరణ దిగువ తెలియజేయడమైనది.

1. గ్రామం : భగవాన్‌పల్లి మండలం : మక్తల్ జిల్లా : మహబూబ్‌నగర్

క్ర సం	సర్వే నం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరించాల్సింది ఎకారాలలో	ప్రయోజనంగల వ్యక్తిపేరు, & చిరునామా	సరిహద్దులు N	S	E	W	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
1	71	పట్టా	మెట్ట	0.12	ఎర్రమ్మ భర్త నర్సిరెడ్డి	72	70	69	40	-	-	-
2	68	పట్టా	మెట్ట	0.79	టి.హన్మంతు తండ్రి చిన్న హన్మంతు	67	69	59	70	-	-	-
3	72	పట్టా	మెట్ట	0.21	హన్మంతు తండ్రి తిప్పన్న మామిడి(0.23) చలసాని ఆజాద్ కుమార్ తండ్రి శ్రీమన్‌నారాయణ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఐసి, హైదరాబాద్ (0.20) టి.రాములు తండ్రి హన్మంతు (0.18) ఆశప్ప తండ్రి చంద్రప్ప (0.18)	73	71	87	36/2	-	-	-
4	73	పట్టా	మెట్ట	0.18	హన్మంతు తండ్రి తిప్పన్న మామిడి	74	72	97	80	-	-	-
				1-30	మొత్తం							

భూసేకరణ, రిహబిలిటేషన్ అండ్ రిసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పరిహారం మరియు పారదర్శకత హక్కు ద్వారా సవరించిన విధంగా భూసేకరణ, రిహబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్ర చట్టం నం. 30/2013)లో సముచిత పరిహారం మరియు పారదర్శకత హక్కుకు సెక్షన్-11(1) ప్రొవిజన్లక్రింద ఇందుకు సంబంధితులందరికి ఈ ప్రకటన చేయబడింది.

జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ & స్పెషల్ డిప్యూటి కలెక్టర్ LA & R&R యూనిట్ -I ఇరిగేషన్ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ కార్యాలయంలోని భూమి ప్లానును కార్యాలయ వేళలతో ఏదేని పని రోజున తనిఖీ చేసుకోవచ్చును

సదరు చట్టంలోని సెక్షన్ -12తో ఏర్పాటుచేసిన, నిర్దేశించిన విధంగా వారి పనిని తగిన విధంగా నిర్వర్తించుటకు అవశ్యక అన్ని ఇతర చట్టాలు నిర్వర్తించుట & సబ్ సాయిల్‌లో త్రవ్వుట లేదా బోరు వేయుట, ఏదేని భూమిని చదును చేయుట, భూమిలోకి ప్రవేశించుట, సర్వేచేయుటకు అధీకృత అధికారి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ LA & R&R యూనిట్ -I ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు ఆయన సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం / కలెక్టరు సహిత - సముచిత ప్రభుత్వం అధికారమిచ్చింది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద, కలెక్టర్ ముందస్తు అనుమతిలేకుండా అట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఏవేని తాకట్టు రుణభారాలు కల్పించరాదని లేదా ఏదేని కార్యవ్యవహారాలు అనగా భూమి కొనుగోలు / అమ్మకం వంటి కార్యకలాపాలు ఏ వ్యక్తి చేపట్టరాదు.

పరిహార బదలాయింపు ద్వారా పరిష్కారానికి ప్రయోజనంగల / ప్రభావితం అయిన వ్యక్తులందరి నుండి క్లెయిము మరియు సేకరణకు ఆక్షేపణలు ఉన్నచో చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు)లోగా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులు జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ & స్పెషల్ డిప్యూటి కలెక్టర్ LA & R&R యూనిట్ -I ఇరిగేషన్ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ సమక్షంలో దాఖలు చేయవలెను.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్,
LA మరియు R&R యూనిట్-I
ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌గర్

సం/-
జాయింట్ కలెక్టర్
మహబూబ్‌నగర్

సం/-
జిల్లా కలెక్టర్
మహబూబ్‌నగర్

Dr. NTR UNIVERSITY OF HEALTH SCIENCES
A.P: VIJAYAWADA-520 008
NOTIFICATION FOR SECOND PHASE OF WEB OPTIONS

The 2nd phase of exercising web options to fill up the vacant seats under Competent Authority Quota in MBBS/BDS courses in Government, Private Un-Aided Non-Minority, Minority Medical and Dental Colleges (under Dr. NTRUHS) and MBBS seats in Sri Padmavathi Medical College for Women (under SVIMS), Tirupati for the year 2017-18 in the State of Andhra Pradesh will be **from 2.00 PM on 05.08.2017 upto 2.00 PM on 07.08.2017.**

The candidates whose names are figured in the Final Merit List displayed on 22-07-2017 are only eligible to exercise web options. For detailed Notification refer the websites: http://ntruhs.ap.nic.in and http://apmedadm.apsche.ac.in

Date : 04-08-2017 Sd/- Dr. S. APPALA NAIDU, REGISTRAR.

SAINIK SCHOOL KALIKIRI, CHITTOOR DIST, ANDHRA PRADESH: 517 234
(Under Ministry of Defence)

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING VACANCIES

Advt. No. SSKAL/1013/ADVT/2017/02 Dated :05 Aug 2017

S.No.	Vacancy Particulars	No. of Vacancies	Pay Scale	Age Limit
1.	Asst. Master (English)	01 Regular (Unreserved)	PB-2; Rs. 9300-34800 Grade Pay Rs. 4600/-	Between 18 and 35 years as on 31 Aug 17
2.	Asst. Master (General Science)	01 Regular (Unreserved)	PB-2; Rs. 9300-34800 Grade Pay Rs. 4600/-	Between 18 and 35 years as on 31 Aug 17
3.	Lower Division Clerk	01 Regular (Unreserved)	PB-1; Rs. 5200-20200 Grade Pay Rs. 1900/-	Between 18 and 50 years as on 31 Aug 17

For eligibility and other details, kindly visit the school website www.kalikirisainikschool.com. Duly filled in applications should reach Sainik School Kalikiri within 21 days from the date of publication of advertisement. The school administration reserves the right to cancel any one or all the vacancies due to administrative reasons.

Sd/- *PRINCIPAL*

OFFICE OF THE STATE MEDICAL COMMISSIONER
क्षेत्रीय कार्यालय: REGIONAL OFFICE : TELANGANA
ESIC Chinta Se Mukti
कर्मचारी राज्य बीमा निगम
కార్మిక రాజ్య బీమా సంస్థ
కార్మిక & ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
5-9-23, హిల్ ఫోర్ట్ రోడ్, ఆదర్శనగర్, హైదరాబాద్ - 500063

No:52.W/19/15/2017-PMD తేది :03/8/2017

ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన
టెండరు ప్రకటన నం. 01/2017-18

దిగువ తెలిపిన 3 సంవత్సరములు ప్రాథమిక కాలం కొరకు తెలంగాణలో హైదరాబాద్ & ఇతర ప్రాంతాలలో దిగువ ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీలకు లీజ్ అకామిడేషన్ అద్దెకొరకు రెండు బిడ్ల విధానంలో బహిరంగ ఇ-టెండర్లు స్టేట్ మెడికల్ కమిషనర్, ESI కార్పొరేషన్, హైదరాబాద్ వారు కోరుచున్నారు.

క్ర. సం.	డిస్పెన్సరీ పేరు	చ. అ.లలో ఏరియా	బయానా టెండర్ డాక్యుమెంట్ యొక్క వాస్తవ కాపీ దాఖలు కొరకు ప్రాంతం & ఇ-బిడ్లు దాఖలు చేయుట కొరకు చివరి తేది	ఇ-టెక్నికల్ బిడ్ల ప్రారంభ తేది
1.	ఫతేనగర్, హైదరాబాద్	4300		
2.	యాకుత్‌పుర, హైదరాబాద్	4300		
3.	చెర్లపల్లి, హైదరాబాద్	1600	టెండరు : ID No. 655 బయానా: రూ. 20,000/- ప్రతి ప్రదేశం కొరకు	
4.	తార్నాక, హైదరాబాద్	4300		
5.	శామీర్‌పేట, హైదరాబాద్	3200		
6.	గోల్కొండ, హైదరాబాద్	1600		
7.	కూకట్‌పల్లి, హైదరాబాద్	1600		
8.	అమీర్‌పేట్, హైదరాబాద్	2100		
9.	సనత్‌నగర్-I, హైదరాబాద్	4300		
10.	సనత్‌నగర్-II, హైదరాబాద్	3200		
11.	సనత్‌నగర్-III, హైదరాబాద్	4300	బిడ్ల ఆన్‌లైన్ ప్రారంభించు తేది: 24.08.2017 ఉ. 11.00 గం.లకు	24.08.2017 11.30 గం.కు
12.	సికింద్రాబాద్	3200		
13.	మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా	1600		
14.	బసంత్‌నగర్, కరీంనగర్ జిల్లా	1600		
15.	సదాశివపేట, మెదక్ జిల్లా	1600		
16.	నిజామాబాద్	1600		
17.	ఖమ్మం	1600		
18.	బీబీనగర్, నల్గొండ జిల్లా	1600		
19.	సారపాక, భద్రాచలం	1600		
20.	కరీమాబాద్, వరంగల్	1600	రీజనల్ కార్యాలయం, ESI కార్పొరేషన్, హైదరాబాద్	
21.	జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా	1600		
22.	మహబూబ్‌నగర్	1600		
23.	హన్మకొండ	1600		
24.	బోరబండ, హైదరాబాద్	1600		
25.	బాలానగర్, హైదరాబాద్	1600		

ఇ-టెండర్లు ఆన్‌లైన్‌ద్వారా మాత్రమే సమర్పించవలెను. https://esictenders.eproc.in మరియు ఇతర మొత్తం వివరాలకు టెండరు డాక్యుమెంట్ల (down-loadable Format) మొ.నవి www.eprocure.gov.inలో లభించును. మరియు www.esic.nic.inలో లభించును.

సం/- డా।। కె. ఇమ్మాన్యుయేలు
స్టేట్ మెడికల్ కమిషనర్

క ల్లోల పరిస్థితులు దేశంలో నెలకొన్నపుడు ఎన్నికల ఎత్తుగడను ప్రయోగించడం అన్ని చోట్లా ఉన్నదే. అదే తీరులో ప్రభుత్వ వ్యతిరేక ప్రజాందోళనలను నియంత్రించేందుకు వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో ఎన్నికల ఎత్తుగడను మరోసారి ప్రయోగించాడు. తీవ్ర ఆర్థిక సంక్షోభం, అదుపు తప్పిన ద్రవ్యోల్బణం పర్యవసానంగా సామాజిక కల్లోలాన్ని చక్కదిద్దేందుకు కొత్త చట్టసభ అవసరమన్న మదురో ప్రచారాన్ని నిరసిస్తూ ప్రతిపక్షాలు ఆదివారం నాడు జరిగిన కొత్త రాజ్యాంగ నిర్ణాయక సభ (constitutional assembly) ఎన్నికల్ని బహిష్కరించాయి. కొన్ని నెలలుగా సాగుతున్న ప్రతిపక్షాల నిరసనోద్యమాలు, ప్రభుత్వ బలగాల దాడుల్లో దాదాపు వంద మందికి పైగా మృతి చెందిన నేపథ్యంలో సగం మంది ఓటర్లు కూడా (41.5 శాతం) ఈ ఎన్నికల్లో పాల్గొనలేదు. అయినప్పటికీ ఈ ఎన్నికల ద్వారా కొత్త అసెంబ్లీలోని మొత్తం 545 సీట్లకూ అధికార పార్టీ, దాని సోషలిస్టు మిత్రపక్షాలు ఎన్నికయ్యాయి. రాజ్యాంగాన్ని తిరగరాసే నెపంతో ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తూ కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ దేశవ్యాప్త నిరసనల నడుమ శుక్రవారం ప్రారంభమైంది. యూరోపియన్ యూనియన్, మెర్కోసర్, ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ వంటి అంతర్జాతీయ ఆర్థిక కూటములు, అమెరికా, రష్యా సహా ప్రపంచవ్యాప్తంగా 40 దేశాలు వెనిజులాలో జరిగిన ఈ ఎన్నికల్ని తప్పుపట్టాయి. అమెరికా సహా కొన్ని దేశాలు మదురోపై ఆంక్షలు విధించగా, క్యూబా, ఎల్ సాల్వడార్, నికారగువా, సిరియా తదితర దేశాలు వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదంటూ మదురోకు మద్దతు పలికాయి.

ప్రజాస్వామ్యమనేది ఒక సామాజిక వ్యవస్థగా చరిత్రలో ఎన్నడూ లేదని, అది అధిపత్య వర్గాలపైన, ప్రతిపక్షాలపైన, ప్రత్యర్థులపైన ఎక్కుపెట్టే నిందారోపణ మాత్రమేనని ఒక పాశ్చాత్య మేధావి వ్యాఖ్యానాన్ని వెనిజులా ఎన్నికలు మరోసారి రుజువు చేస్తున్నాయి. రాజకీయ ఖైదీల విడుదల, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యల నుంచి వెనిజులాను బయటపడేసేందుకు అవసరమైన చర్యలపై ఈ కొత్త సభ దృష్టి పెట్టింది. అంతేకాదు వచ్చే ఏడాది తర్వాత జరుగనున్న అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించేందుకు సైతం పావులు కదపటం ప్రారంభించింది. అయితే 2015 ఎన్నికల నుంచి రెండింట మూడొంతులు మెజారిటీతో ప్రతిపక్షాలు ఉన్న జాతీయ సభ (National assembly)ను నిర్వీర్యం చేసే ఉద్దేశంతో కొత్త రాజ్యాంగసభను మదురో ఏర్పాటు చేస్తుండడంపై అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జోంగ్ ఉన్, సిరియాలోని అస్సాద్, జింబాబ్వేలో

మదురోస్వామ్యం

రాబర్ట్ ముగాబెల సరసన వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోపైనా ఈ సందర్భంగా అమెరికా కఠిన ఆంక్షలు విధించింది. తాజా ఆంక్షల ప్రకారం అమెరికాలోని మదురో ఆస్తులన్నింటినీ స్తంభింప చేయడంతో పాటు, మదురో ప్రభుత్వంతో అమెరికన్లు వ్యాపార లావాదేవీలు కొనసాగించటంపై నిషేధం విధించింది. అయితే వెనిజులా ఎగుమతుల్లో 40 శాతంగా ఉన్న అమెరికా చమురు కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన అంశాన్ని ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. ప్రపంచంలో తమకు మెజారిటీ లేని చట్టసభలను రద్దు చేసిన నియంతను చూసాము, కానీ ఉనికిలో ఉన్న ప్రజాప్రాతినిధ్య సభకు పోటీగా తనకు అనుకూలమైన మరొక సభను చట్టవిరుద్ధంగా రూపొందించిన ఘనత మదురోదే. ప్రజల వాస్తవ ఆకాంక్షల్ని నెరవేర్చని ప్రజాస్వామిక ప్రక్రియలన్నీ ప్రపంచవ్యాప్తంగా అభాసుపాలయ్యాయి. అలా 2017లో జరిగిన ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డం, ప్యూర్టోరికో ఎన్నికల్లో సగానికి పైగా ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనకుండానే చట్టసభలు ఏర్పడడం ఒక ధోరణిగా మారింది. వాస్తవ పరిస్థితులకు సంబంధించిన యధార్థ సమాచారంపై కాక, వ్యక్తిగత విశ్వాసాలు, అస్తిత్వ ఉద్వేగాలపై ఆధారపడి ప్రజాభీష్టం తయారవుతున్న 'సత్యానంతర (post truth) యుగం'లో ఎన్నికల ప్రక్రియలు డొల్లబారాయి. విద్వేష విషాన్ని చిమ్మే ట్రంప్ లాంటి జాత్యహంకారులనో, మతత్వవాదుల్నో భావోద్వేగానికి లోనై భారీ మెజారిటీలతో గెలిపించడమో, లేదా రాజకీయ పార్టీలపై విశ్వాసం కోల్పోయి ప్రజలు ఎన్నికల్లో పాల్గొనకుండా ప్రత్యక్ష/పరోక్ష బహిష్కరణను పాటించడమో ప్రపంచవ్యాప్తంగా అన్నిచోట్లా కనిపిస్తున్నది. వెనిజులాలో మదురో చేపట్టిన ప్రజాస్వామిక ప్రక్రియా అలాంటిదే.

2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో వెనిజులాలో హ్యూగో చావెజ్ హయాం నుంచి మొదలైన ఆర్థిక సంక్షోభం నేడు పరాకాష్టకు చేరింది. చమురు ఎగుమతుల ఆధారిత వెనిజులా ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ చమురు ధరలు ఘోరంగా పతనం కావడంతో బాగా క్షీణించింది. 2016లో అక్కడ వినిమయ వస్తువుల ధరలు 800 శాతం పెరిగాయి. నిరుద్యోగం, ఆకలి చావులు, అవినీతి, నిత్యావసరాల కొరత తారస్థాయికి చేరుకోవడంతో ప్రజాజీవనం అతలాకుతలమైంది. దాంతో మదురో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి జ్వాలలు ప్రజ్వరిల్లాయి. అమెరికా ప్రాంతీయ ఆధిపత్యాన్ని ధిక్కరిస్తున్న మదురో ప్రభుత్వాన్ని దించేందుకు అవకాశం కోసం చూస్తున్న అమెరికా, అక్కడి ప్రతిపక్షాలకు, ప్రధానంగా ప్రభుత్వేతర సంస్థలకు సకల విధాలుగా మద్దతునిచ్చి ప్రోత్సహిస్తోంది. అంతర్జాతీయంగా తనతో పోటీపడుతున్న చైనా, ఈయూ, ఇరాన్, రష్యా దేశాల కూటమిలోకి భారీ చమురు నిక్షేపాలున్న వెనిజులా వెళ్ళిపోకుండా మదురో ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అమెరికా అనేకవిధాలుగా ప్రయత్నిస్తున్నది. మదురో ప్రభుత్వం స్థానంలో ప్రతిపక్షాలు అధికారంలోకి వచ్చినా, అమెరికా ఆర్థిక, రాజకీయ పెత్తనానికి బలికావడం మినహా వెనిజులా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. మహా అయితే అధికార, ప్రతిపక్షాల మధ్య సాగే అధిపత్య పోరులో ప్రజలకు వాస్తవాలు మరింత అవగతమవుతాయి. లాటిన్ అమెరికా దేశాల ఆర్థిక, రాజకీయ, సామాజిక సార్వభౌమత్వానికి, సామాజిక న్యాయానికి విప్లవ సంకేతంగా నిలిచిన సైమన్ బొలివర్ స్ఫూర్తితో కొత్త తరం ఆవిర్భవిస్తేనే వెనిజులా సమస్యకు ఒక ప్రజాస్వామిక పరిష్కారం దొరికే అవకాశం వస్తుంది.

పనగరియా ఎందుకు నిష్క్రమించారు?

ప్ర ధాన మంత్రి నరేంద్ర మోదీ ఏరి కోరి తెచ్చుకున్న ఆర్థిక నిపుణుడు అరవింద్ పనగరియా అనూహ్యంగా, అకస్మాత్తుగా 'నీతి ఆయోగ్' వైస్‌చైర్మన్ పదవికి రాజీనామా చేసి అర్థాంతరంగా వెళ్లాలనుకోవడం విస్మయకర పరిణామమే. పనగరియా చెబుతున్నట్లు కొలంబియా విశ్వవిద్యాలయం తన సెలవు పొడిగింపునకు అంగీకరించకపోవడం కారణం కాకపోవచ్చని తెలుస్తున్నది. రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ సైతం సరిగ్గా ఇదే కారణంతో, షికాగో విశ్వవిద్యాలయం తన సెలవు పొడిగింపునకు సుముఖంగా లేదంటూ వెళ్లిపోవడం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవలసి వున్నది. ఇద్దరూ అమెరికాను కేంద్రం చేసుకొని ఆర్థిక వేత్తలుగా ప్రఖ్యాతి గాంచిన వారే. ప్రస్తుతం ఆర్థిక సలహాదారునిగా ఉన్న అమెరికా ఆధారిత ఆర్థికవేత్తగా పేరొందిన అరవింద్ సుబ్రమణియన్ సైతం త్వరలో నిష్క్రమించవచ్చని రాజన్, పనగరియా వ్యవహారాలను బట్టి భావించవలసి వస్తున్నది.

64 సంవత్సరాల వయస్సులో ఉన్నందున ఉద్యోగం పోతే మరో ఉద్యోగం పొందటం తేలిక కాదని, అందుకనే కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉద్యోగాన్ని వదులుకోలేనని అంటూ ఈ సందర్భంగా పనగరియా ఇచ్చిన వివరణ చాలా పేలవంగా ఉన్నది. అంతటి ప్రతిష్టగల ఆర్థికవేత్త ఉద్యోగ అవకాశం గురించి మాట్లాడటం వింతగా కూడా ఉంది. మోదీ ప్రభుత్వంలో రిటైర్డ్ అధికారులు, గుజరాత్‌లో పనిచేసిన అధికారులు అన్నిరంగాల్లో ఆధిపత్యం వహిస్తుండటం గమనార్హం. అటువంటి భజనపరులకు తప్ప స్వతంత్ర మేధావులకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని గ్రహించే మొన్న రఘురామ్ రాజన్ గానీ, నేడు పనగరియా గానీ నిష్క్రమిస్తున్నట్లు భావించవలసి వస్తున్నది.



మోదీ ప్రభుత్వం పనితీరు పట్ల పలు సందర్భాలలో పనగరియా గత ఏడాది కాలంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. మోదీ ఆర్థిక విధానాల పట్ల తన విముఖతను దాచుకోవడం లేదు. ఉద్యోగ కల్పన పట్ల దృష్టి సారించకుండా 6-8 శాతం మేరకు వృద్ధిరేటు సాధించడం సాధ్యం కాదంటూ పనగరియా చేసిన వ్యాఖ్యలే పలు అంశాల్లో ప్రభుత్వంతో ఆయన విభేదిస్తున్నట్లు స్పష్టం చేస్తున్నాయి.

మోదీ ప్రభుత్వం పనితీరు పట్ల పలు సందర్భాలలో పనగరియా గత సంవత్సర కాలంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ముఖ్యంగా మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల పట్ల విముఖతను దాచుకోవడం లేదు. ఉద్యోగ కల్పన పట్ల దృష్టి సారించకుండా 6–8 శాతం మేరకు వృద్ధి రేటు సాధించడం సాధ్యం కాదని అంటూ కొద్ది వారాల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలే పలు అంశాలలో ప్రభుత్వంతో ఆయన విభేదిస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

గతకాలపు ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వలే నేటి నీతి ఆయోగ్‌లో పనగరియానే సూపర్ బాస్ కాదు. పలు అధికార కేంద్రాలు ఉన్నాయి. ఆయనకు కేబినెట్ మంత్రి హోదా ఇచ్చినా, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వలే మంత్రివర్గ సమావేశాలకు హాజరు కావడానికి వీల్లేదు. నీతి ఆయోగ్ ద్వారా ఆయన చేయదలచిన పలు ఆర్థిక, సామాజిక సంస్కరణల విషయంలో ప్రభుత్వం నుంచి తగు సహకారం లభించకపోవడంతో నిస్సహాయంగా మిగిలి పోయారు. స్వతంత్రించి పనిచేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. అందుకనే పనగరియా నిష్క్రమిస్తున్నట్లు కనబడుతున్నది.

గత జనవరిలో పనగరియా మొదటిసారిగా ప్రభుత్వంపై నోట్ల రద్దు అనంతరం పన్నులు చెల్లించేవారు వేధింపులకు గురయ్యే అవకాశం ఉన్నదంటూ బాహాటంగానే తన 'అసంతృప్తి' వ్యక్తం చేశారు. పాత నోట్లను మార్చుకోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, ముఖ్యంగా మహిళల పట్ల ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. రూ 2.5 లక్షల వరకు డిపాజిట్ చేసుకొనే వారిని ఎటువంటి ప్రశ్నలు అడగవద్దని, దానితో చాలా మందికి వెసులుబాటు కలిగించినట్లు కాగలదని చెప్పారు.

మోదీ ప్రభుత్వం తొలి రెండేళ్లలో తాము చేసిన పలు సిఫార్సుల అమలులో, సంస్కరణలను అమలు చేయడంలో తగు ప్రగతి చూపించకపోవడం పట్ల కూడా పనగరియా అసంతృప్తిగా ఉన్నారు. గత ఏప్రిల్‌లో నీతి ఆయోగ్ సమర్పించిన మూడేళ్ళ కార్యాచరణ ప్రణాళిక ముసాయిదాలో ప్రభుత్వ ఆర్థిక విధానాలలో పలు ఆందోళనకర అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా పన్ను వివాదాలు పెరుగుతూ ఉండటం, ప్రభుత్వ బ్యాంకులలో పేరుకుపోయిన మొండి బకాయిల అంశం, పన్ను చట్టాలకు భాష్యం చెప్పడం వంటి పలు అంశాలను ప్రస్తావించారు.

ప్రభుత్వంలో పెట్టుబడులపై కన్నా రెవిన్యూ వ్యయం పెరుగుతూ ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. ఆరోగ్యం, విద్య వంటి సామాజిక రంగాలపై కన్నా సబ్సిడీలపై ఎక్కువ మొత్తాలు ఖర్చు పెడుతూ ఉండడం పట్ల కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు.

గత సెప్టెంబర్‌లో భారత దేశ ప్రతినిధిగా జీ20 సదస్సులో ప్రసంగించిన ఆయన 2016 చివరి వరకు వాతావరణంపై ప్యారిస్ ఒప్పందంపై సంతకం చేయడం భారత్‌కు సాధ్యం కాదని స్పష్టం చేసారు. అయితే కొద్ది రోజులకే, అక్టోబర్ 2న కోజికోడ్‌లో జరిగిన బీజేపీ జాతీయ మండలి సమావేశాలలో మాట్లాడుతూ ప్యారిస్ ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు నరేంద్ర మోదీ ప్రకటించడం సహజంగానే దిగ్భ్రాంతి కలిగించి ఉంటుంది.

సార్వత్రిక కనీస ఆదాయ పథకం ప్రారంభించాలని ప్రధాన ఆర్థిక సలహాదారుడు అరవింద్ సుబ్రమణియన్ చేసిన ప్రతిపాదన పట్ల కూడా ఆయన తీవ్ర అసమ్మతి తెలిపారు. అటువంటి పథకం అమలుకు అవసరమైన భౌతిక పరిస్థితులు దేశంలో లేవని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఆదాయాల స్థాయి, ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగాలకు చేయవలసిన కేటాయింపుల అవసరాలను దృష్టిలో పెట్టుకొంటే 130 కోట్ల మందికి సహేతుకమైన కనీసం ఆదాయం సమకూర్చడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

టెండూల్కర్ పట్టణ పేదరికం స్థాయిని 2011–12 ధరల ప్రకారం నెలకు తలసరి రూ. 1,000గా తీసుకున్నా 130 కోట్ల మంది ప్రజలకు నెలకు రూ. 1,000 చొప్పున బదిలీ చేయడానికి రూ. 15.6 లక్షల కోట్లు అవసరం కాగలదు. 'అంతటి భారీ ఆర్థిక వనరులు మనకు లేవు' అని నిష్కర్షగా చెప్పేసారు.

తొలి నుంచి ఆర్‌యస్‌యస్ అనుబంధ సంస్థలు పనగరియా విధానాల పట్ల బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉన్నాయి. బీజేపీ ఎంపీ సుబ్రమణియన్ స్వామి అయితే ఆయనను తొలగించాలని బహిరంగంగానే డిమాండ్ చేశారు. స్వదేశీ జాగరణ్ మంచ్ అయితే వ్యవసాయం, ఆరోగ్యం వంటి రంగాలతో పాటు వివిధ రంగాలకు తాము చేసిన సిఫార్సులను విమర్శిస్తూ గత జనవరిలో రౌండ్ టేబుల్ సమావేశం కూడా జరిపింది.

ఇటువంటి సమయాలలో ప్రభుత్వంలో ఎవ్వరు తనకు గానీ, నీతి ఆయోగ్‌కు గానీ బాసటగా నిలబడక పోవడం సహితం ఆయనను ఆందోళనకు గురిచేసింది. ఈ ప్రభుత్వానికి నిర్దిష్టమైన ఆర్థిక దిశ, ఆలోచనలు లేవని గ్రహించినట్లు ఉన్నారు. అందుకనే నిస్పృహతో వైదొలుగుతున్నట్లు అర్థం చేసుకోవలసి ఉంటుంది.

■ చలసాని నరేంద్ర

■ రామచంద్ర గుహ



గతానుగతం

ఆర్థిక వెలుగులూ రాజకీయ నీడలూ

భా రత స్వాతంత్ర్య వజ్రోత్సవ సంవత్సరం(2007)లో భారత్ 'సగం-సగం' (ఫిఫ్టీ-ఫిఫ్టీ) ప్రజాస్వామ్య వ్యవస్థగా వున్నదని నేను అభివర్ణించాను. రాజ్యాంగం నిర్దేశించినట్టుగా నియతకాలంలో ఎన్నికలు జరుగుతున్నప్పటికీ మన ప్రభుత్వ సంస్థల నిర్వహణలో తీవ్ర లోపాలున్నాయి. మన న్యాయస్థానాలు, మన సివిల్ సర్వీస్‌లు, మన పోలీసు వ్యవస్థలూ, మన విద్యాలయాలూ వైద్యశాలలూ, చివరకు మన పార్లమెంటు సైతం అసమర్థత, అవినీతికి మాత్రమే లోక విఖ్యాతి పొందాయి. ఈ నెల 15న 70 ఏళ్ళ రాజకీయ స్వాతంత్ర్య వేడుకలకు దేశం సిద్ధమవుతోంది. గత పదేళ్ళ (2007–17)లో భారత్ ఎలా పురోగమించింది? అంతకు ముందటి కంటే దేశంలో ప్రజాస్వామ్యం అధికమయిందా? లేక తగ్గిపోయిందా?? ఈ ప్రశ్నలకు సూటియైన సందిగ్ధతకు తావులేని సమాధానమివ్వడం కష్టమే. ఈ కారణంగా ఈ కాలమ్ వివిధ అంశాల వారీగా దృష్టిని కేంద్రీకరిస్తుంది.

గత పదేళ్ళుగా మన రాజకీయ ప్రజాస్వామ్య ఆరోగ్యం మరింతగా దిగజారింది. ప్రతి ఐదేళ్ళకొకసారి ఎన్నికలు జరుగుతున్నాయి. పోటీచేస్తున్న అభ్యర్థుల ప్రచారవ్యయం అమితంగా పెరిగిపోయింది. ధన బలం అపరిమితంగా ఉన్న అభ్యర్థి లేదా పార్టీకి మాత్రమే సాధారణంగా విజయావకాశాలు వుంటున్నాయి. చట్టసభలకు ఎన్నికవుతున్న సభ్యులలో అత్యధికులపై పలు క్రిమినల్ కేసులు కోర్టుల్లో విచారణలో వున్నాయి. 2017లో వలే 2007లో కూడా మన పోలీసులు అవినీతిపరులుగా వున్నారు. అప్పుడప్పుడూ అత్యంతక్రూరంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని విద్యాలయాలు, వైద్యాలయాలు సరిగ్గా పనిచేయడం లేదు. రాజకీయ జోక్యాలు పెచ్చరిల్లడంతో మన కళాశాలల, విశ్వవిద్యాలయాల ప్రాధాన్యం బాగా తగ్గిపోయింది. చివరకు రిజర్వ్ బ్యాంక్ వ్యవహారాల్లో కూడా రాజకీయజోక్యం చోటుచేసుకొంటోంది! మన కోర్టులపై కేసులభారం బాగా పెరిగిపోయింది. న్యాయమూర్తులు సంచలనాలు సృష్టించే తీర్పులు వెలువరించడానికి శ్రద్ధచూపుతున్నారు. ఆదాయపు పన్ను శాఖ, సీబీఐ మొదలైన ప్రభుత్వసంస్థలు అంతకంతకూ పాలకపక్షం ప్రయోజనాలు కాపాడేందుకే ఉపయోగపడుతున్నాయి.

రాజకీయవేత్తలలో నియంతృత్వ ధోరణులు పెచ్చరిల్లిపోవడం వల్ల భారతీయ ప్రజాస్వామ్యం మరింతగా బలహీనపడింది. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘకాలంగా ఒకే ఒక కుటుంబ నాయకత్వంలో వున్నది. అలాగే ప్రాంతీయ పార్టీలు కూడా (టీఎమ్‌సీ, బిజూ జనతాదళ్ లాంటివి ఏక వ్యక్తి పెత్తనంలో వున్నాయి). మరింత ఆందోళనకరమైన విషయమేమిటంటే భారతదేశపు ప్రధాన (ఏకైక జాతీయ) రాజకీయ పక్షంలో అంతర్గత ప్రజాస్వామ్యం తగ్గిపోతోంది. కేవలం ఇద్దరు వ్యక్తులు– నరేంద్ర మోదీ, అమిత్ షా– మాత్రమే భారతీయ జనతా పార్టీ కార్యకలాపాలను నియంత్రిస్తున్నారు.

రాజకీయాలు, ప్రభుత్వ సంస్థల నిర్వహణ కోణం నుంచి చూసినప్పుడు భారత ప్రజాస్వామ్యం ప్రమాణాలు ఉన్నతస్థాయిలో లేవు. మన రాజకీయ పార్టీలు, మన పత్రికలు, మన పాఠశాలలు, ఆస్పత్రులు, మన న్యాయస్థానాలు, చట్టాలను అమలుపరిచే సంస్థలతో పాటు మన పార్లమెంటు సైతం, ఉత్తర అమెరికా లేదా పశ్చిమ ఐరోపా దేశాలలోని సదృశ సంస్థలతో పోల్చినప్పుడు, మనకు గర్వకారణంగా లేవు. నిజానికి పది లేదా ఇరవై సంవత్సరాల కిందట కంటే ఇప్పుడు అవి మరింత అధమంగా పనిచేస్తున్నాయి.

భారతీయులను, ముఖ్యంగా హిందువులను 'హోమో హయరార్కీ' అని ఫ్రెంచ్ మానవ శాస్త్రజ్ఞుడు లూయీ డుమాంట్ అభివర్ణించారు. ఇది అనుచితమైన అభివర్ణన కాదు. ఎందుకంటే హిందూ కులవ్యవస్థ ఎంత అధునాతనమైనదో అంత అమానుషమైనది. మానవుడు సృష్టించిన వ్యవస్థలలోకెల్లా అది అత్యంత వివక్షా పూరితమైనది. భారతీయులు కులంతో పాటు జెండర్ విషయంలో కూడా చాలా కఠోర వైఖరితో వ్యవహరిస్తారు. హిందూ మతం, ఇస్లాం రెండూ కూడా స్త్రీ కంటే పురుషుడికే అధిక ప్రాధాన్యమిచ్చాయి. స్త్రీలపై పురుషులకు ఒక శాశ్వత ఆధిపత్యాన్ని అవి కట్టబెట్టాయి. అంటరానితనాన్ని నిషేధించడంతో పాటు స్త్రీ పురుషులకు



సమాన హక్కులు కల్పించడం ద్వారా భారత రాజ్యాంగం మతాలు ఏర్పరిచిన సామాజిక వివక్షలను సవాల్ చేసింది. ఆరున్నర దశాబ్దాలకు పైగా అమలులో వున్న ఆ మహోన్నత రాజ్య సంవిధానం మూలంగా కుల నిర్మూలన, జెండర్ సమానత్వంల దిశగా భారత్ పురోగతి నెమ్మదిగానే వున్నప్పటికీ ప్రాధాన్యం లేనిదిగా తీసివేయాల్సిన విషయం మాత్రం కాదు. నిజానికి గత దశాబ్దంలో ఆ లక్ష్యాల దిశగా చోటుచేసుకొంటున్న మార్పు కొంచెం వేగవంతమయింది.

భారత్ ఇప్పటికీ ఒక నిచ్చెనమెట్ల సమాజంగా వున్నది. పాకీ పని మొదలైన అమానుష ఆచరణలు ఇప్పటికీ కొనసాగుతుండడంవల్ల భారత ప్రజాస్వామ్యం వికృతమవుతోంది. అయితే సమాజంలోని హెచ్చుతగ్గులను సవాల్‌చేయడం కూడా అంతకంతకూ పెరిగిపోతోంది. డాక్టర్ అంబేడ్కర్ స్ఫూర్తితో దళితులు విద్యను తమ విముక్తి మార్గంగా ఎంచుకొని ఉన్నత విద్యావంతులవుతున్నారు. తమ సామాజిక, రాజకీయ హక్కుల కోసం కలసికట్టుగా ఉద్యమిస్తున్నారు. అలాగే మహిళలు కూడా. తమ హక్కుల కోసం చైతన్యశీలంగా ఉద్యమిస్తున్నారు. స్వతంత్ర వ్యక్తిత్వంతో వివిధ రంగాల్లో అసాధారణంగా పురోగమిస్తున్నారు. చారిత్రకంగా యుగయుగాల నుంచి అణగిమణిగి వున్న ఈ రెండు సామాజిక వర్గాలు ఇప్పుడు ప్రదర్శిస్తున్న చైతన్యం పట్ల అగ్రకుల, పితృస్వామ్య శక్తులు తీవ్రంగా ప్రతిస్పందిస్తున్నాయి. దళితుల, మహిళల పురోగతిని ప్రతిఘటిస్తున్నాయి. తత్కారణంగానే గ్రామాల్లో దళితులపై, గ్రామాలతో పాటు పట్టణాల్లోనూ మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయి. దళితులు, మహిళలు ఇప్పటికీ దోపిడీ, అణచివేతకు గురవుతున్నారు. అయితే భారతదేశ చరిత్రలో మరే ఇతర యుగంలో ప్రస్తుత కాలంలోనే వారు తక్కువగా దోపిడీ, అణచివేతకు గురవుతున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

దళితులు, మహిళలు ఇటీవలి సంవత్సరాలలో స్ఫూర్తిదాయకమైన ప్రగతిని సాధించారు. అయితే మరో రెండు సామాజిక వర్గాలు పది లేదా ఇరవై సంవత్సరాల క్రితం కంటే బహుశా ఇప్పుడే మరింత దుర్బలంగా వున్నాయి. ముస్లింలు, ఆదివాసులే ఈ దుర్బల సామాజిక వర్గాలు. హిందూత్వ శక్తుల ప్రాబల్యం పెరిగిపోయిన అనంతరం భారతదేశపు అతి పెద్ద మత మైనారిటీ వర్గమైన ముస్లింలలో అభద్రతా భావం మరింతగా పెరిగిపోయింది. రాజకీయాలు, వృత్తులలో ముస్లింల కంటే ఆదివాసీల ప్రాతినిధ్యం మరీ తక్కువ. వీరి ఆర్థిక పరిస్థితి మరింత దయనీయమైనది. ప్రభుత్వ నేతృత్వంలో పారిశ్రామికీకరణ అమలయిన కాలంలో ఆదివాసీలు తమ భూములు, అడవులు, జీవనోపాధులు, గృహాలను ప్రభుత్వరంగ డ్యామ్‌లు, గనులు, ఫ్యాక్టరీలకు కోల్పోయారు; ఇప్పుడు ప్రైవేట్ కంపెనీల యాజమాన్యంలోని డ్యామ్‌లు, గనులు, ఫ్యాక్టరీలకు తమ భూములు, అడవులను కోల్పోతున్నారు. భారతదేశ జనాభాలో ఆదివాసీలు 8 శాతం మంది వుండగా మెగా ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులవుతున్న వారిలో 40 శాతం మంది ఆదివాసీలే కావడం గమనార్హం. ఆదివాసీలు ఎంత దుస్థితిలో ఉన్నదీ ఈ గణాంకం మనకు స్పష్టంచేస్తుంది.


సరళీకృత ఆర్థిక విధానాల ప్రధాన బాధితులు కూడా ఆదివాసీలే కదా. ఆర్థిక సంస్కరణల వల్ల లక్షలాది గిరిజనేతర భారతీయులు లబ్ధి పొందారు. పేదరికం నుంచి బయటపడి మంచి జీవన స్థితిగతులను సాధించుకున్నారు. ముఖ్యంగా గమనించాల్సిన విషయమేమిటంటే భారతీయ వ్యాపార పారిశ్రామిక రంగ సామాజిక ప్రాతిపదికల్లో చోటు చేసుకున్న మార్పు. ఒకప్పుడు ఈ రంగాల్లో జైన్‌ల, బనియాల, పార్సీల యాజమాన్యంలోని సంస్థలే అగ్రగాములుగా వుండేవి. ఇప్పుడు గౌండర్, మరాఠా మొదలైన రైతు వర్గాల నుంచి ప్రభవించిన వ్యక్తులు వ్యాపార, పారిశ్రామిక రంగాలలో అసాధారణ విజయాలు సాధిస్తున్నారు. దక్షిణ, పశ్చిమ భారత నగరాలైన పూణే, బెంగళూరు, హైదరాబాద్ మొదలైన వాటిలో కొత్త వ్యాపారసంస్థలు ఏర్పాటవుతున్నాయి. వివిధ సామాజిక వర్గాల నుంచి వచ్చిన వారు ఈ సంస్థలను ప్రారంభిస్తున్నారు. వారి నిర్మాణ దక్షత, వ్యాపార దార్శనికత దేశంలోని ఇతర ప్రాంతాల వారిని ఉత్తేజితులను చేస్తున్నాయి. ఆర్థిక ప్రయోజనాల గురించి మరి చెప్పనవసరం లేదు.

భారత్‌లో ప్రజాస్వామ్యం పది సంవత్సరాల క్రితం కంటే నేడు ఎక్కువగా వున్నదా? లేక తక్కువగా వున్నదా? ఎక్కువగా వున్నదనీ చెప్పలేము. తక్కువగా వున్నదనీ చెప్పలేము. ఆ రెండు వాస్తవాలను ఆంగీకరించడమే బహుశా పై ప్రశ్నకు సరైన సమాధానమని చెప్పవచ్చు. గత పదేళ్ళలో రాజకీయ ప్రజాస్వామ్య నాణ్యత శిథిలమవ్వగా సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యం కొంతమేరకు వృద్ధి చెందింది. స్వతంత్ర భారత వజ్రోత్సవ సంవత్సరం(2007)లో వలే ఇప్పుడూ మన ప్రజాస్వామ్యం లోపభూయిష్టంగానూ, అసంపూర్ణంగానూ వున్నది. భారత గణతంత్ర రాజ్యం ఏ విధంగానూ హిందూ పాకిస్థాన్ కాదు. అయితే నిత్యజీవితంలో హింసాకాండ, మన ప్రభుత్వవ్యవస్థల ప్రమాణాలు దిగజారిపోవడం గమనిస్తే మన దేశం దక్షిణాసియా కెనడా అని చెప్పడానికి కూడా వీలు కాదు.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

జనవాక్యం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com



జయశంకరుడు

నెత్తురు మడుగైన నేలన
పిడికెడు మాటల్ని
విత్తనాలుగా చల్లితే
ఉద్యమ దివిటీలై మండినవి

నిశ్శబ్దం ఆవరించినప్పుడు
పిడికెడు అస్తిత్వాన్ని
సిద్ధాంతంగా బోధిస్తే
ఉద్యమ కిరణాలై వెలిగినవి

కుంటల్ని బావుల్ని
చెరువుల్ని నదుల్ని
ఉద్యమ సముద్రం చేసి
స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు
పురుడు పోసిన అజేయుడు!

చెట్టు పుట్టల్ని
నట్టు గుట్టల్ని
ఊరు వాడలని మానవహారం చేసి
ఆశయాలని
ఆకాశం చేసిన జయశంకరుడు

స్వరాలను, దరువులను
పాటలను, కథలను
తీగలను, వీణలను
పోరు పందిరి అల్లిన
ఆశల ఇంద్రధనుస్సు!

పోరాటానికి
జెండా ఎజెండై
యుద్ధానికి బల్లెం డాలై
ఆట పాట విముక్తికి ప్రాణవాయువైన
విజయ శిఖరం

మనింటి బోనం
మన ఊరు చెరువు
మన బతుకమ్మ నవ్వు
తెలంగాణ సూర్యుడు
జయశంకరుడుకు
కవితాంజలి!

- వనపట్ల సుబ్బయ్య

(ఆగస్టు 6న ప్రొఫెసర్ జయశంకర్ జయంతి)

వ్యవసాయశాఖ వికలాంగులకు ప్రాధాన్యమివ్వాలి

వ్యవసాయ భూమి వారసత్వంగా కలిగి, రెవెన్యూ రికార్డులు, పహాణీల్లో పేర్లు ఉన్న వికలాంగులైన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే 1995, 2016 వికలాంగుల చట్టం ప్రకారం 3 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. బ్యాంకు రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్ర పరికరాలు, మరీముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ట్రాక్టర్లలో వికలాంగులకు ప్రాధాన్యమివ్వాలి. స్వయం ఉపాధి నిమిత్తం వికలాంగులకు, వారి కుటుంబాలకు వీటిని అందించాలి. అలాగే వికలాంగుల వ్యవసాయభూమిని ప్రభుత్వం తరపున అభివృద్ధి చేయాలి.

- ఆర్. రవీందర్, జనగాం

ప్రశ్నించడం నేర్పిన భార్గవ

భా రత వైజ్ఞానిక రంగంలో ఆణిముత్యాల వంటి తొలితరం శాస్త్రవేత్తలు ఒకరొకరే కనుమరుగవుతున్నారు. మొన్నటికి మొన్న యు.ఆర్.రావు, నిన్న యశ్‌పాల్, ఇప్పుడు డాక్టర్ పి.యం. భార్గవ మృతి దేశ శాస్త్ర రంగానికి తీరని లోటు. విధానాల రూపకల్పనలో డాక్టర్ భార్గవ తనదైన ముద్ర వేశారు. సైన్సు ఫలాలు ప్రజలకు దక్కాలనీ, ప్రతి శాస్త్రవేత్త సామాజిక స్పృహను కలిగి ఉండాలనీ విశ్వసించిన వ్యక్తి డాక్టర్ భార్గవ. తాను నమ్మిన దారిలో పయనించటం, నమ్మిన దాన్ని ఆచరించటం ఆయన నైజం. ఆయన కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదు శాస్త్ర ప్రపంచంలో గొప్ప దార్శనికుడు. ఇందుకు తాను నెలకొల్పి, అభివృద్ధి చేసిన సీసీఎంబీనే (సెంటర్ ఫర్ మాలిక్యులర్ బయాలజీ) మంచి ఉదాహరణ. ఆయన హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనా కేంద్రం (ఇప్పటి ఐఐసీటీ – ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో చేరే నాటికి ఆధునిక జీవ శాస్త్రం ఇంకా పురుడు పోసుకోనే లేదు. డీఎన్ఏ (DNA) అంటే ఏమిటో కూడా తెలియని రోజుల్లోనే భార్గవ దీనిపై అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో పాల్గొన్న పలువురు ఆ తర్వాత నోబెల్ బహుమతిని గెల్చుకున్నారంటే ఆయన ఆలోచనలు, సమకాలికులతో స్నేహ బంధం ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు. తర్వాత అమెరికాలో ఛార్లెస్ హైడెల్ బర్గర్ సంస్థలో లాబొరేటరీలో చేసిన పరిశోధనలు, బ్రిటిష్ జాతీయ వైద్య పరిశోధనా సంస్థలో జరిపిన పరిశోధనలు భార్గవను రసాయన శాస్త్రం నుంచి జీవశాస్త్రం వైపు మళ్లించాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక జీవశాస్త్ర పరిశోధనల కోసం 1977లో ఒక సంస్థను స్థాపించారు. ఎన్ని అడ్డంకులెదురైనా ఎక్కడా రాజీపడలేదు. అప్పటికే విదేశాల్లో స్థిరపడి మేలైన పరిశోధనలు చేస్తున్న భారతీయులను ఎందరినో ఒప్పించి, వారికి కావలసిన సదుపాయాలను సమకూర్చి అంతర్జాతీయ స్థాయి పరిశోధనాశాలలను ఇక్కడే, మన హైదరాబాద్‌లోనే మనదేశం తలెత్తుకుని గర్వంగా చెప్పుకోదగిన సంస్థగా రూపుదిద్దారు. అంతేకాదు, అప్పుడప్పుడే పీహెచ్‌డీ పట్టాలు చేపట్టి పరిశోధనల కోసం విదేశాలకు ప్రయాణమవుతున్న ఎందరో యువకులను చేరదీసి వాళ్లు విదేశాల్లోనే దొరుకుతాయనుకునే వసతుల్ని ఇక్కడే కల్పించి ప్రోత్సహించిన సిసలైన దేశభక్తుడు డాక్టర్ భార్గవ. ఆయన మాటలు విని ఇక్కడే ఉండిపోయినందుకు తామెన్నడూ విచారించలేదని గర్వంగా చెబుతున్నారు. ఆయా రంగాల్లో వారందరూ అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికే గర్వకారణం కావటం ఆనందదాయకం. ఇప్పుడా సంస్థ గొప్ప ప్రమాణాలు నెలకొల్పి ఎందరో యువతీయువకుల్ని తీర్చిదిద్దుతున్నది. ఈ రోజు నేరస్థులను గుర్తించటానికి, వారసత్వాన్ని నిర్ధారించటానికి డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇందుకోసం ఒక సంస్థనే ఏర్పరిచారు. అలాగే అంతరించిపోతున్న వన్యప్రాణులను డీఎన్ఏ ద్వారా సంరక్షించే మరో సంస్థ లాకోన్స్ కూడా సీసీఎంబీ ప్రయోగాల ఫలితమే. భార్గవ దార్శనికతకు ఈ రెండు ఉదాహరణలు చాలు. సామాజిక బాధ్యత లేని సైన్సు నిష్ప్రయోజనమని నమ్మారు. అందుకే మూఢనమ్మకాలను వ్యతిరేకించారు. సైన్సును ప్రోత్సహించేందుకు, హేతుబద్ధమైన ఆలోచనలను పెంపొందించేందుకు 1946లోనే సైంటిస్టుల ట్రేడ్ యూనియన్‌గా అసోసియేషన్ ఆఫ్ సైంటిఫిక్ వర్కర్స్ ఇన్ ఇండియా (ASWI) స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. సైంటిఫిక్ టెంపర్ లేదా శాస్త్రీయ దృక్పథం కోసమే 1963లో ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త సతీష్ ధావన్, సైన్సు చరిత్రకారులు అబ్దుల్ రహమాన్‌లతో కలిసి శాస్త్రీయ దృక్పథ ప్రోత్సాహక సంఘాన్ని (Society for the promotion of Scientific Temper) ప్రారంభించి నిరంతరం ప్రచారం చేశారు. ఇందుకోసం పనిచేసే జనవిజ్ఞాన వేదిక వంటి సంస్థలకు దన్నుగా నిలిచారు. సమాజంలో శాస్త్రీయ అవగాహన లోపించటం పట్ల ఆందోళన చెందారు. హేతువాదిగా ఎందరో మతగురువులకు, బాబాలకు వ్యతిరేకంగా గళం విప్పారు. అన్నింటికీ మించి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించటం, మానవతను, పరిశీలనా తత్వాన్ని ప్రోత్సహించటం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా భావించి వీటిని రాజ్యాంగం 42వ సవరణలో పొందుపరచటంలో భార్గవ ముఖ్యమైన పాత్ర పోషించారు. 1981లో పలువురు ప్రగతిశీలురు, నిబద్ధత కలిగిన లబ్ధప్రతిష్టులైన వ్యక్తులతో కలిసి సైంటిఫిక్ టెంపర్ పైన ప్రకటన (statement on scientific temper)ను విడుదల చేశారు. అశాస్త్రీయ భావనలను ఎవరు ప్రోత్సహించినా, అది సాక్షాత్తూ ప్రభుత్వమే అయినా ఆయన నిలదీసేవారు. 2000లో అప్పటి ఎన్‌డీఏ ప్రభుత్వం జ్యోతిష్యాన్ని యూనివర్సిటీ కోర్సుల్లో ప్రవేశపెట్ట చూసినపుడు కోర్టులో నిలదీశారు. సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసి మానవవనరుల మంత్రిత్వ శాఖను ఛాలెంజ్ చేశారు.



శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించటం, మానవతను, పరిశీలనాతత్వాన్ని ప్రోత్సహించటం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా భావించి వీటిని రాజ్యాంగం 42వ సవరణలో పొందుపరచటంలో భార్గవ ముఖ్యమైన పాత్ర పోషించారు. 1981లో పలువురు లబ్ధప్రతిష్టులైన వ్యక్తులతో కలిసి సైంటిఫిక్ టెంపర్ పైన ప్రకటనను విడుదల చేశారు. అశాస్త్రీయ భావనలను ఎవరు ప్రోత్సహించినా, అది సాక్షాత ప్రభుత్వమే అయినా ఆయన నిలదీసేవారు.

ప్రజా జీవితాలను ప్రభావితం చేసిన అన్ని విషయాల్లో, భోపాల్ గ్యాస్ బాధితుల నుంచి, జన్యుమార్పిడి పంటల వరకు, చేప మందు నుంచి అలోపతి మందులపై నియంత్రణ వరకూ ప్రజల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటం చేశారు. జన్యుమార్పిడి వంకాయను ప్రభుత్వం విడుదల చేయదలచినపుడు సుప్రీం కోర్టు భార్గవ అధ్యక్షతన నిపుణుల కమిటీని వేసింది. సరైన పరీక్షలు నిర్వహించకుండా కార్పొరేట్ల వత్తిడికి లోనై జీఎం పంటలను విడుదల చేయరాదని చెప్పారు. ప్రభుత్వం బయోటెక్నాలజీ రెగ్యులేటరీ అథారిటీ బిల్లును పార్లమెంటు ముందుంచినపుడు దాని అనైతికతను, అశాస్త్రీయతను, పరస్పర విరుద్ధ స్వభావాన్ని విడమర్చి చెప్పారు. ఇది ప్రజావ్యతిరేకమైనది మాత్రమే కాదు రాజ్యాంగ వ్యతిరేకమైందని విశ్లేషించి ప్రజలను, సైన్సు ఉద్యమకారులను చైతన్యపరిచారు.

అవార్డులు, పదవులూ ఆయన్ను వెదుక్కుంటూ వచ్చాయి. జాతీయ నాలెడ్జ్ కమిషన్‌ను స్థాపించినపుడు దానికి ఉపాధ్యక్షులుగా ఉండి సేవలందించారు. ప్రజావ్యతిరేకంగా ఉన్నపుడు, దేన్ని కూడా భార్గవ ఉపేక్షించలేదు. పదవిని పట్టుకుని వేలాడలేదు. దేశంలో హేతువాదల మీద దాడులు, హత్యలు జరిగినపుడు అందుకు నిరసనగా పద్మభూషణ్‌ను సైతం తృణప్రాయంగా వదిలేశారు. సైన్సు అకాడమీలు అశాస్త్రీయంగా వ్యవహరించినపుడు వాటి సభ్యత్వం నుంచి తప్పుకున్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడిన డాక్టర్ పి.యం. భార్గవ ఎందరో యువ శాస్త్రజ్ఞులకు మార్గదర్శిగా నిలిచారు. భిన్నత్వంలో ఏకత్వానికి నిలయమైన మన దేశంలో మతశక్తులు ప్రజల ఆచారాల మీద, ఆహార అలవాట్ల మీద దాడిచేస్తూ నరహంతకులుగా మారిన నేటి తరుణంలో భార్గవ వంటి గొప్ప మానవతావాదిని, శాస్త్రజ్ఞున్ని కోల్పోవటం తీరని నష్టం. ఆయన చూపిన మార్గంలో పయనించటం, శాస్త్రీయ దృక్పథం కోసం కృషిచేయటం ప్రతి భారతీయుని కర్తవ్యం.

■ డాక్టర్ కట్టా సత్యప్రసాద్



స్నేహితుల ఆత్మీయ ఆలింగనాలు...
సోదరీసోదరుల ఆప్యాయతలు...
ఏది ఎక్కువ? ఏది తక్కువ?
సరితూచలేని స్పెషల్సే ఈ రెండూ.
ఈ వేడుకలు ఒకదాని తరువాత
ఒకటి పలకరించబోతున్నాయి.
రేపు ఫ్రెండ్‌షిప్ డే...
ఆ మరునాడే రాఖీ పండగ.
మరి ఈ ప్రత్యేక రోజులని స్వీట్ అండ్
హాట్ రుచులతో హార్ట్‌ఫుల్‌గా
పంచుకోకపోతే ఎలా?!

అనుబంధాల రుచులు

యాపిల్ కోకోనట్ బర్ఫీ

కావలసినవి:
యాపిల్ తరుగు- మూడు కప్పులు, తాజా కొబ్బరి తురుము - ఒక కప్పు, పంచదార - ఒకటిన్నర కప్పులు, వాల్‌నట్స్ పలుకులు - అరకప్పు, యాలకల పొడి- పావు టీస్పూన్ (నలిపి), పిస్తా పప్పులు - ఒక టేబుల్ స్పూన్ (నిలువుగా తరిగి)

తయారీ:
- నాన్ స్టిక్ పాన్‌లో కొబ్బరి, యాపిల్, పంచదార వేసి ఓ మాదిరి మంట మీద మిశ్రమం దగ్గరకు వచ్చి, యాపిల్ మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. ఇందుకు దాదాపు పది నిమిషాల సమయం పడుతుంది.
- తరువాత యాలకల పొడి, వాల్‌నట్ పలుకులు వేసి బాగా కలపాలి. మిశ్రమం మృదువైన పిండిముద్దగా అయ్యేవరకు కలుపుతూనే ఉండాలి. ఇందుకు మూడు నిమిషాలు పడుతుంది. తరువాత స్టవ్ ఆపేయాలి.
- మిశ్రమం వేడిగా ఉండగానే నెయ్యి పట్టించిన వెడల్పాటి పళ్లెంలో కాస్త మందంగా పోయాలి. మిశ్రమాన్ని గరిటెతో సమంగా అదమాలి. పైన పిస్తా పలుకులతో అలంకరించాలి. ఇవి వేశాక కూడా సున్నితంగా అదమాలి.
- బర్ఫీ కాస్త వేడిగా ఉండగానే స్క్వేర్ ఆకారంలో కోయాలి.
- రెండు గంటల పాటు అలానే ఉంచితే బాగా ఆరిపోతుంది.
- తరువాత బర్ఫీని గాలి చొరబడని డబ్బాలో ఉంచితే రెండు వారాల పాటు పాడు కాకుండా ఉంటుంది. తాజాగా తింటే ఆ మజానే వేరనుకోండి.



• ఫ్రూటీ క్రష్

కావలసినవి:
తాజా నిమ్మ రసం - 45 మిల్లీలీటర్లు, పైనాపిల్ గుజ్జు - కొద్దిగా, పంచదార పాకం - 20 మిల్లీలీటర్లు, క్రష్డ్ ఐస్ - 30 మిల్లీలీటర్లు, ఉప్పు - చిటికెడు.



తయారీ:
- నిమ్మరసం, పైనాపిల్ గుజ్జు, పంచదార పాకం, ఉప్పులను షేకర్‌లో వేసి బాగా కలపాలి.
- తయారైన ఫ్రూటీ క్రష్‌ను సర్వింగ్ గ్లాసులో పోసి తాగేయడమే. కావాలంటే చిన్న పైనాపిల్ ముక్కతో గ్లాస్‌ను అలంకరిస్తే చూసేందుకు కూడా బాగుంటుంది.

• బ్రెడ్ దహీవడ



కావలసినవి:
బ్రెడ్ స్లయిస్‌లు - ఎనిమిది, పెరుగు - నాలుగు కప్పులు, ఎండుద్రాక్ష(కిస్మిస్) - రెండు టేబుల్ స్పూన్లు, కారం, వేగించిన జీలకర్ర పొడి - ఒక్కోటి ఒక్కో టీస్పూన్ చొప్పున, చింతపండు గుజ్జు - అర కప్పు (కొంచెం పంచదార కలపాలి), ఉప్పు, పంచదార - రుచికి సరిపడా, నూనె - వేగించడానికి సరిపడా, కొత్తిమీర తరుగు - రెండు టేబుల్ స్పూన్లు.

తయారీ:
- బ్రెడ్ నలువైపులా ఉన్న గట్టి భాగాన్ని తీసేయాలి. తరువాత బ్రెడ్‌లో కొంచెం పెరుగు, ఉప్పు వేసి మెత్తటిముద్ద చేయాలి.
- చిన్న చిన్న ఉండలు చేసి మధ్యలో ఎండుద్రాక్షని ఉంచాలి. నూనె వేడిచేసి బ్రెడ్ వడల్ని కరకరలాడేట్టు వేగించి పక్కన పెట్టాలి.
- మిగిలిన పెరుగులో ఉప్పు, పంచదార వేసి కలపాలి. ఇందులో వేగించిన బ్రెడ్ వడలను వేయాలి.
- కారం, జీలకర్ర పొడి పైన చల్లాలి, చింతపండు గుజ్జు పోయాలి.
- కొత్తిమీర తరుగుతో అలంకరించి తింటే యమ్మీ యమ్మీగా ఉంటుంది.


• పోహా ఫింగర్స్



కావలసినవి:
అటుకులు - ఒక కప్పు, ఆలుగడ్డలు- మీడియం సైజువి రెండు (ఉడికించి, నలిపి), జీలకర్ర పొడి - అర టీస్పూన్, పచ్చిమిర్చి - ఒకటి (సన్నగా తరిగి), కారం - అర టీస్పూన్, పసుపు - పావు టీస్పూన్, ఆమ్‌చూర్ పొడి - ముప్పావు టీస్పూన్, కొత్తిమీర తరుగు - రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, బొంబాయి రవ్వ - అరకప్పు, నూనె - నాలుగు టేబుల్ స్పూన్లు (పోహా ఫింగర్స్‌ను వేగించడానికి).

తయారీ:
- పోహా(అటుకులు)ని శుభ్రంగా నీళ్లతో కడగాలి. కొన్ని నీళ్లు ఉంచి మిగతావన్నీ వంపేయాలి. పోహా రకాన్ని బట్టి నీళ్లను మిగల్చాలి. మందంగా ఉన్నవయితే పలుచటి కాస్త ఎక్కువ నీళ్లు ఉంచాలి.
- పెద్ద గిన్నెలో నానబెట్టిన అటుకులు, ఉడికించి పొడిగా నలిపిన ఆలుగడ్డల్ని వేసి ఉండలు లేకుండా కలపాలి.
- తరువాత జీలకర్ర పొడి, పచ్చిమిర్చి తరుగు, పసుపు, కారం, ఆమ్‌చూర్ పొడి, కొత్తిమీర తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి.
- ఈ పిండి ముద్దను ఎనిమిది లేదా పది భాగాలు చేయాలి. ఒక్కోదాన్ని సున్నితంగా నొక్కుతూ సిలిండర్ ఆకారంలో లేదా చేతి వేలి ఆకారంలో వత్తాలి.
- తయారుచేసుకున్న ఒక్కో ఫింగర్‌ను బొంబాయి రవ్వలో దొర్లించాలి. పాన్ వేడిచేసి కొంచెం నూనె వేసి వేగించాలి. అన్నివైపులా బంగారు రంగులో వేగాక స్టవ్ ఆపేయాలి.
- వేడివేడిగా టొమాటో సాస్‌తో తింటే టేస్టీగా ఉంటాయి.
- గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే పోహా మెత్తగా అయ్యేవరకు మాత్రమే నానబెట్టాలి. ఎక్కువ నీళ్లు పోస్తే పిండి ముద్ద జారుగా అవుతుంది. దాంతో పోహా ఫింగర్స్ షేప్ సరిగా రావు.

• స్పైసీ కార్న్ చాట్



కావలసినవి:
మొక్కజొన్న గింజలు - మూడున్నర కప్పులు, క్యాప్సికమ్ (ఆకుపచ్చ, పసుపురంగు) - ఒక కప్పు, టొమాటో - అరకప్పు (సన్నగా తరిగి), అల్లం రసం - ఒక టీస్పూన్, ఉప్పు - ఒక టీస్పూన్, వేగించిన జీలకర్ర పొడి - ఒక టీస్పూన్, నల్లమిరియాలు, కారం - ఒక్కోటి పావు టీస్పూన్ చొప్పున, పచ్చిమిర్చి (సన్నగా తరిగి) - ఒక టీస్పూన్, కొత్తిమీర తరుగు, నిమ్మరసం - ఒక్కో టేబుల్ స్పూన్ చొప్పున.

తయారీ:
- ఉప్పు, జీలకర్ర పొడి, నల్లమిరియాలు, కారాలను కలిపి పక్కన పెట్టాలి.
- నాన్‌స్టిక్ పాన్‌కు నూనె రాసి ఓ మాదిరి మంట మీద వేడిచేయాలి. తరువాత మొక్కజొన్న గింజల్ని వేసి నాలుగైదు నిమిషాలు వేగించాలి. ఇవి వేగించేటప్పుడు గరిటెతో కలుపుతూనే ఉండాలి. మొక్కజొన్న గింజలు చిటపటమంటుంటాయి. వాటిమీద బ్రౌన్ రంగు మచ్చలు వస్తాయి. అప్పుడు స్టవ్ ఆపేయాలి.
- వేగించిన మొక్కజొన్న గింజలు గది ఉష్ణోగ్రతకు చేరుకున్నాక క్యాప్సికమ్, టొమాటో, మసాలా మిశ్రమం, అల్లం రసం, కొత్తిమీర, నిమ్మరసం, పచ్చిమిర్చిలు వేసి కలపాలి. ఇంక దేనికి ఆలస్యం స్పైసీ కార్న్ చాట్ తినేయడమే.

గుడ్ మార్నింగ్



నీ పనిని నీవు గౌరవించినట్లయితే.. ఎవరినీ కాకాపట్టాల్సిన అవసరం ఉండదు. అదే పని విషయంలో నువ్వు నిర్లిప్తంగా ఉన్నట్లయితే.. అందరినీ కాకాపట్టాల్సి వస్తుంది.


- అబ్దుల్ కలామ్

కౌన్సెలింగ్

ఎక్కడికైనా పారిపోవాలనుంది!!

మాది ఉమ్మడి కుటుంబం. నేనో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నా. ఇటీవలి కాలంలో ఇంటి సమస్యలు, ఆఫీసు సమస్యలు కలగలసి నన్ను తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనుచేస్తున్నాయి. వీటివల్ల ఆఫీసులో నా కార్యదక్షతా, నిర్వహణా సామర్థ్యం తగ్గిపోతున్నాయి. యాజమాన్యం నన్ను విమర్శించడానికి దీన్నే అవకాశంగా తీసుకుంటోంది. ఇవన్నీ భరించలేక ఒక్కోసారి ఇంట్లో, ఆఫీసులో చెప్పకుండా ఎటైనా పారిపోవాలనిపిస్తుంటుంది. అంతా అయోమయంగా ఉంటోంది. నా మనసు కుదుటపడే మార్గం ఏదైనా చెప్పండి.

- జి. లలిత్‌కుమార్, గుంటూరు



కొందరు ఇంటికి సంబంధించిన ఒత్తిళ్లను ఆఫీసువనీ, ఆఫీసు ఒత్తిళ్లను ఇంటివిగానూ భ్రమిస్తుంటారు. కొందరికి ఈ రెండూ కాకుండా మరేవో బాహ్యమైన ఒత్తిళ్ళు ఉంటాయి. వాటిని కూడా కొందరు ఇంటివిగానో, ఆఫీసువిగానో పొరబడుతుంటారు. ఇలాంటి వాళ్లు ఎన్నేళ్లు గడిచినా ఆ ఒత్తిళ్లనుంచి బయటపడలేరు. ఏ సమస్యనైనా పరిష్కరించాలనుకుంటే, మౌలికంగా ఆ సమస్య ఎక్కడ మొదలైందో స్పష్టంగా తెలియాలి. కానీ, చాలా మందిలో ఆ శ్రద్ధ ఉండదు. ఈ అశ్రద్ధ సమస్యలు మరింత జటిలం కావడానికి కారణమవుతుంది. ఎక్కడికైనా పారిపోవాలనే మీ ఆలోచనలను చూస్తే సమస్యల్ని పరిష్కరించే విషయంలో మీకు ఆసక్తి లేదనే నిజం బయటపడుతోంది. అయితే, ఎక్కడికైనా వెళ్లిపోవాలనే మీ ఆలోచన పూర్తి వాస్తవమైనది కాకపోవచ్చు. ఇందుకు భిన్నంగా, వేరే సంస్థలో జాబ్ చూసుకోవాలనో, ఉమ్మడి కుటుంబం నుంచి విడి పోవాలనో మీ మనసులో ఉంటే ఉండవచ్చు. ఎవరైనా అక్కడే ఉండాలనుకున్నప్పుడు ఆ సమస్యల్ని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తారు. వెళ్లిపోవాలని ముందే ఒక అభిప్రాయం ఏర్పడ్డాక వాటిని పరిష్కరించే ప్రయత్నాలే ఉండవు. ఫలితంగా సమస్యలు దీర్ఘకాలికంగా అలా నానుతూ ఉండిపోయి మానసిక ఒత్తిళ్లను పెంచుతాయి. ఒకవేళ వెళ్లిపోవాలనుకున్నప్పుడు నిజంగానే వెళ్లిపోతే ఆ పరిణామాలు వేరు. వెళ్లిపోవాలని కూడా అక్కడే కొనసాగుతుంటే సమస్యలు మరింత జటిలమై మీ మానసిక ఒత్తిళ్లు పదింతలుగా పెరుగుతాయి. ఎక్కడ ఉండే సమస్యలు అక్కడ ఉంటాయి. ఎప్పటికప్పుడు పరిష్కరించడంలోనే సుఖం ఉంది. అందుకే ఎక్కడికో వెళ్లిపోయే ఆలోచనల్ని విరమించుకోండి. సమస్యల్ని ఎలా పరిష్కరించాలో ఆలోచించండి. ఆ ప్రయత్నంలో పరిష్కార మార్గం తప్పక లభిస్తుంది. మీ మానసిక ఒత్తిళ్లు కూడా మాయమమైపోతాయి.

- డాక్టర్ పి. డి. చక్రవర్తి
కన్సల్టెంట్ సైకాలజిస్ట్

డైలీ సుడోకు - 144

	2		6			3		
						1	9	
	6		1	5			2	
	5		9					7
2	3						6	4
7					2		5	
	9			8	1		4	
	1	5						
		8			3		1	

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

నిన్నటి సుడోకు- 143 సమాధానం



ఉద్యోగాలను భర్తీ చేయాలనుకుంటే ఏ కంపెనీ అయినా ఏమి చేస్తుంది. నోటిఫికేషన్ జారీ చేయడం, దరఖాస్తులు స్వీకరించడం, ఇంటర్వ్యూ/రాత పరీక్ష నిర్వహించడం వంటి విధానాలను అనుసరిస్తుంది. ఇది అందరూ అనుసరించే సంప్రదాయ పద్ధతి. కానీ ప్రస్తుతం ఈ ట్రెండ్ క్రమంగా తగ్గుతోంది. కారణలేమైనా నోటిఫికేషన్స్‌ను వెలువరించకుండా రిఫరెన్స్, జాబ్ లిస్టింగ్ వెబ్‌సైట్స్ వంటి ప్రత్యామ్నాయ మార్గాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఒక జాబ్ సీకర్ 'హిడెన్ జాబ్స్/అన్‌లిస్టెడ్ జాబ్స్'ను ఏ విధంగా సెర్చ్ చేయాలి. అందుకు ఏయే మార్గాలు అనుసరించాలో చూద్దాం..

హిడెన్ జాబ్స్‌ను సెర్చ్ చేయండిలా..

ఒక కంపెనీలో ఏదైనా వేకెన్సీ ఉంటే దాన్ని నోటిఫికేషన్‌ను జారీ చేసి నిర్దేశిత రూపంలో కాకుండా ప్రత్యామ్నాయ విధానాల్లో భర్తీ చేస్తారు. ఇటువంటి జాబ్స్‌ను హిడెన్ జాబ్స్ లేదా అన్‌లిస్టెడ్ జాబ్స్‌గా పేర్కొంటారు. ఒక అంచనా మేరకు దాదాపుగా 60 నుంచి 80 శాతం ప్రైవేటు ఉద్యోగాలు ఎటువంటి ప్రకటన లేకుండానే ఈ విధానంలో భర్తీ అవుతున్నాయి.

నెట్‌వర్కింగ్

ఇటువంటి హిడెన్ జాబ్స్‌ను తెలుసుకోవడానికి ఉపయోగపడే కీలకమైన సాధనం నెట్‌వర్కింగ్. అంటే పరిచయాలను పెంచుకోవాలి. వాటిని ప్రభావవంతంగా వినియోగించుకోవాలి. ముందుగా మన ప్రొఫైల్‌ను అనుసరించి సంబంధిత రంగంలోని ప్రొఫెషనల్స్‌తో పరిచయాలు పెంచుకోవాలి. ఈ క్రమంలో నిజాయితీగా వ్యవహరించాలి. ఈ పరిచయాలను నిరంతరం కొనసాగిస్తూనే ఉండాలి. కేవలం జాబ్ లేదా అవసరమైన సందర్భంలోనే కాకుండా ఎప్పుడూ వారితో టచ్‌లో ఉండటానికి ప్రయత్నించాలి. ఈ సందర్భంలో మీరు జాబ్ పట్ల ఎంత నిబద్ధతగా ఉన్నారనే విషయం వారికి తెలిసేలా నడుచుకోవాలి. తద్వారా ఒక రకమైన సానుకూల దృక్పథం ఏర్పడుతుంది. వారి దృష్టిలో ఏదైనా అవకాశం ఉంటే ముందు మీ పేరే స్ఫురణలోకి వస్తుంది.

రెజ్యూమె సబ్మిషన్

కొన్ని కంపెనీలు అభ్యర్థులు నేరుగా రెజ్యూమెను సబ్మిట్ చేయడాన్ని ప్రోత్సహిస్తాయి. కాబట్టి ముందుగా మీ ప్రొఫైల్‌కు సరిపడే కంపెనీలను లిస్టవుట్ చేసుకోవాలి. తరవాత ఆయా కంపెనీల రిక్రూట్‌మెంట్ మేనేజర్ల సమాచారాన్ని వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవాలి. ఇప్పుడు వారిని ఉద్దేశిస్తూ నేరుగా కవర్ లెటర్‌తో కూడిన రెజ్యూమెను ఫార్వర్డ్ చేయాలి. అయితే ఇటువంటి కంపెనీలు ఎటిఎస్ (అప్లికెంట్ ట్రాకింగ్ సిస్టమ్స్) ద్వారా రెజ్యూమెలను షార్ట్‌లిస్ట్ చేస్తుంటాయి. కాబట్టి రెజ్యూమెలోని పదాలు, ఎటిఎస్ విధానానికి అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

మేనేజర్‌తో నేరుగా

ఒక్కోసారి మేనేజర్లను నేరుగా కలవడం ద్వారా కూడా హిడెన్ జాబ్స్‌ను దక్కించుకోవచ్చు. ఇంటర్నెట్ ద్వారా మన ప్రొఫైల్‌కు సరిపడే కంపెనీల హెచ్‌ఆర్/రిక్రూట్‌మెంట్ మేనేజర్ల సమాచారాన్ని పొందొచ్చు. తరవాత ఈ-మెయిల్ లేదా ఇతర మార్గాల ద్వారా వారిని కలుసుకునేందుకు ముందస్తు అనుమతి తీసుకోవాలి. వారిని కలిసినప్పుడు మన సామర్థ్యాలు అంటే..అర్హత, అనుభవం, నైపుణ్యాలు వంటి వాటిని ప్రభావవంతంగా వివరించాలి. తద్వారా మనపై ఒక పాజిటివ్ ఇంప్రెషన్ ఏర్పడుతుంది. కంపెనీలో ఏదైనా అవకాశం ఉంటే ముందే మన పేరే స్ఫురణకు రావచ్చు. అంతేకాకుండా ఏదైనా అవకాశం ఉంటే రిఫర్ చేయమని కూడా రిక్వెస్ట్ చేయవచ్చు. కాబట్టి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్స్, సోషల్ మీడియా ద్వారా నిత్యం టచ్‌లో ఉండటానికి ప్రయత్నం చేయాలి. ఈ సందర్భంగా ఇచ్చే సలహాలు, సూచలనలకు మీరు ఎంత విలువ ఇస్తున్నారో వారికి తెలిసేలా వ్యవహరించాలి. తద్వారా అవకాశాలు మెరుగవుతాయి.

జాబ్ లిస్టింగ్ వెబ్‌సైట్స్

జాబ్ లిస్టింగ్ వెబ్‌సైట్స్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం మరో మార్గం. కొన్ని కంపెనీలు రిక్రూట్‌మెంట్ విషయంలో ఇటువంటి వెబ్‌సైట్స్ సహాయం తీసుకుంటూ ఉంటాయి. కాబట్టి ఏదైనా ఒక జాబ్ లిస్టింగ్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ప్రయోజనకరం. ఎందుకంటే ఏవైనా నియామకాలు చేపట్టాలనుకుంటే జాబ్ లిస్టింగ్ వెబ్‌సైట్‌లోని డేటా బేస్ ఆధారంగా జాబ్ సీకర్స్‌కు నేరుగా రిక్రూటర్లు కాల్ చేస్తుంటారు. కాబట్టి అర్హతలు, అనుభవం, నైపుణ్యాలు, వంటి అంశాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కొన్ని కంపెనీలు సోషల్ మీడియా ద్వారా అప్లికేషన్స్ పరిశీలించి అభ్యర్థులకు నేరుగా కాల్ చేస్తుంటాయి. కాబట్టి సోషల్ మీడియాలో కూడా పాజిటివ్ ప్రొఫైల్‌ను మెయింటైన్ చేయాలి.

రిఫరెన్స్

హిడెన్ జాబ్స్ విషయంలో ప్రభావవంతంగా పని చేసేవి రిఫరెన్స్. చాలా మంది హెచ్‌ఆర్ మేనేజర్లు మాజీ ఉద్యోగులు, గతంలో తమతో కలిసి పని చేసిన వారికి అవకాశం కల్పిస్తుంటారు. అంతేకాకుండా సంస్థలోని ఉద్యోగుల రిఫరెన్స్ ద్వారా కూడా కొత్త వారికి అవకాశం ఇస్తారు. ఇటువంటి అంతర్గత రిఫరెన్స్‌కు కూడా కంపెనీలు ప్రాధాన్యతనిస్తున్నాయి. సరైన ఉద్యోగిని రిఫర్ చేస్తే బోనస్‌ను కూడా ప్రకటిస్తున్నాయి. కాబట్టి ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌ను విస్తృతం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

జాబ్ ఫెయిర్స్, జాబ్ అలర్ట్స్

మరో మార్గం..జాబ్ ఫెయిర్స్, జాబ్ అలర్ట్స్. వివిధ కంపెనీలు నిర్దేశిత సమయాల్లో జాబ్ ఫెయిర్స్ నిర్వహిస్తుంటాయి. వాటి ద్వారా కూడా హిడెన్ జాబ్స్‌ను దక్కించుకోవచ్చు. ఆన్‌లైన్ జాబ్‌లిస్టింగ్ వెబ్‌సైట్స్ లేదా సంబంధిత సేవలను ఆఫర్ చేస్తున్న సర్వీస్ ప్రొవైడర్స్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకుంటే మన ప్రొఫైల్‌కు సరిపడ జాబ్ అలర్ట్స్ వస్తుంటాయి. వాటి ద్వారా కూడా అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చు.

ప్రైవేట్ జాబ్స్

గీతం యూనివర్సిటీ
పోస్టులు: ఫ్యాకల్టీ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్), లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ (ఇంగ్లీష్), ల్యాబ్ అసిస్టెంట్ (బిఫార్మసీ).
దరఖాస్తు: రెజ్యూమె మెయిల్ చేయాలి
ఈ-మెయిల్: establisment_hydcampus@gitam.in
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 8, 2017

సూతిసాఫ్ట్ సొల్యూషన్స్
పోస్టు: ఆటోమేషన్ టెస్ట్ ఇంజనీర్
అర్హత: 2017లో 65 శాతం మార్కులతో బిఈ/బిటెక్ (సిఎస్ఈ/ఐటి) పూర్తి చేసి ఉండాలి.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.task.telangana.gov.in

మిత్సుయి ఒఎస్‌కె లైన్స్
పోస్టు: ట్రైనీ (డాక్యుమెంటేషన్)
అర్హత: 2017లో 50 శాతం మార్కులతో బిఏ, బిఎస్సీ, బికామ్ (జనరల్) పూర్తి చేసి ఉండాలి.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.task.telangana.gov.in

అసెట్ ఇంటిగ్రేటెడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్
పోస్టు: అకౌంట్స్ ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్
అర్హత: 2017లో 65 శాతం మార్కులతో బికామ్, బిబిఏ, బిబిఎం, ఎంబిఏ(ఫైనాన్స్), ఎంకామ్ పూర్తి చేసి ఉండాలి.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.task.telangana.gov.in

అడ్వెంట్ గ్లోబల్
పోస్టు: కస్టమర్ సర్వీస్ రిప్రెజెంటేటివ్
అర్హత: 2017లో 50 శాతం మార్కులతో బిఈ/బిటెక్, బిఎస్సీ, బికామ్ పూర్తి చేసి ఉండాలి.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.task.telangana.gov.in

బ్రిటిష్ హై కమిషన్-హైదరాబాద్
పోస్టు: సీనియర్ ట్రేడ్ అడ్వైజర్ (లైఫ్ సైన్స్)
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్ట 7, 2017.
వెబ్‌సైట్: http://bit.ly/2ukZUd0.

జాబ్ కార్నర్ — గవర్నమెంట్ జాబ్స్

సింగరేణి కాలరీస్
పోస్టులు: బదిలీ వర్కర్ (ఎస్టీ, పురుషులకు మాత్రమే)
మొత్తం ఖాళీలు: 665
అర్హత: 10వ తరగతి/తత్సమానం
వయసు: 18- 45 ఏళ్లు.
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 2, 2017
దరఖాస్తు ప్రింట్ కాపీ, ఇతర ధ్రువపత్రాల స్వీకరణకు చివరి తేదీ: సెప్టెంబర్ 12, 2017
వెబ్‌సైట్: https://scclmines.com

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్
పోస్టులు: కమిషన్డ్ ఆఫీసర్స్ (ఎన్‌సిసి ఎంట్రీ)
విభాగాలు: మెటీరియాలజీ ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్)
వయసు: ఫ్లయింగ్ 20-24 ఏళ్లు, గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్) 20-26 ఏళ్లు.
ఎంపిక: ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూ ఆధారంగా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.careerairforce.nic.in

పవర్‌గ్రిడ్
పోస్టులు: ఫీల్డ్ ఇంజనీర్, ఫీల్డ్ సూపర్‌వైజర్, ఫీల్డ్ ఆఫీసర్
మొత్తం ఖాళీలు: 382
విభాగాల వారీగా ఖాళీలు: ఎలక్ట్రికల్ -80, సివిల్-42 (ఫీల్డ్ ఇంజనీర్), ఫీల్డ్ సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్-192, సివిల్ -63), ఫీల్డ్ ఆఫీసర్ ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్-5
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/బిటెక్/బిఎస్సీ/డిప్లొమా
వయసు: 29 ఏళ్లు, **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
వెబ్‌సైట్: www.powergridindia.com

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
పోస్టులు: సైంటిస్ట్ బి, సైంటిఫిక్ / టెక్నికల్ అసిస్టెంట్ ఏ
మొత్తం ఖాళీలు: 340
విభాగాల వారీగా ఖాళీలు: సైంటిస్ట్ బి-81, సైంటిఫిక్ / టెక్నికల్ అసిస్టెంట్ ఏ-259
అర్హత: బిఇ/ బిటెక్ (కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్) / ఎమ్మెస్సీ (ఫిజిక్స్/ఎలక్ట్రానిక్స్ / అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్ట 28, 2017
వెబ్‌సైట్: apply-delhi.nielit.gov.in/

ఇండియన్ నేవీ
పోస్టులు: షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, పర్మినెంట్ కమిషన్ ఆఫీసర్స్
విభాగాలు: ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ (జనరల్/హైడ్రో కేడర్), టెక్నికల్ బ్రాంచ్ (జనరల్/నావల్ ఆర్కిటెక్చర్), నావల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ
ఎంపిక: ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూ ఆధారంగా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్
పోస్టులు: కానిస్టేబుల్ (ట్రేడ్స్‌మెన్)
మొత్తం ఖాళీలు: 303
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 7, 2017
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

ఢిల్లీ యూనివర్సిటీ
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్
మొత్తం ఖాళీలు: 128
విభాగాల వారీగా ఖాళీలు: బోటనీ-10, కెమిస్ట్రీ-20, కామర్స్-13, ఎకనామిక్స్-5, ఇంగ్లీష్-8, మేథమెటిక్స్-11, ఫిలాసఫీ-1, ఫిజిక్స్-24, పొలిటికల్ సైన్స్-7, సంస్కృతం-3, స్టాటిస్టిక్స్-5, హిస్టరీ-7, హిందీ-3, జువాలజీ-11
అర్హత: 55 శాతం మార్కులతో పీజీ, యూజీసీ/సీఎస్ఐఆర్ నెట్ క్వాలిఫై
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 19, 2017
వెబ్‌సైట్: http://as1.du.ac.in/colrec2017/index.php

రాజ్యసభ సెక్రటేరియెట్
పోస్టులు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్, స్టెనోగ్రాఫర్, సెక్యూరిటీ అసిస్టెంట్, సెక్రటేరియట్ అసిస్టెంట్, ట్రాన్స్‌లేటర్, ప్రూఫ్ రీడర్, అసిస్టెంట్ లెజిస్లేటివ్/కమిటీ/ప్రోటోకాల్/ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
మొత్తం ఖాళీలు: 115
విభాగాల వారీగా ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (హిందీ/ఇంగ్లీష్)-1, పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఒరియా)-1, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్)-11, సెక్యూరిటీ అసిస్టెంట్ (గ్రేడ్-2)-21, సెక్రటేరియట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)-30, సెక్రటేరియట్ హిందీ (ఇంగ్లీష్)-7, సెక్రటేరియట్ అసిస్టెంట్ (ఉర్దూ)-2, ట్రాన్స్‌లేటర్-19, ప్రూఫ్ రీడర్-3, అసిస్టెంట్ లెజిస్లేటివ్/కమిటీ/ప్రోటోకాల్/ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్-20.
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్ట 18, 2017
వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

ఆన్‌లైన్ లెర్నర్స్@ 1.3 మిలియన్లు

మన దేశంలో ఆన్‌లైన్ లెర్నింగ్ చాలా పాపులర్‌గా మారుతోంది. ఓపెన్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రొవైడర్ కోర్సెస్‌రా ప్రకారం ఆన్‌లైన్ లెర్నర్స్ విషయంలో అమెరికా, చైనా తరవాతి స్థానం మన దేశానిదే. మన దేశంలో 1.3 మిలియన్ల మంది ఆన్‌లైన్ లెర్నర్లు ఉన్నారు. మన దేశంలో ఆన్‌లైన్ పరంగా డిమాండ్ ఉన్న సబ్జెక్ట్‌లను పరిశీలిస్తే (శాతాల్లో)..





దిలీప్‌కుమార్ ఆరోగ్య పరిస్థితి విషమం

బాలీవుడ్ నట దిగ్గజం దిలీప్‌కుమార్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని బాలీవుడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. 94 ఏళ్ల దిలీప్‌కుమార్ కిడ్నీలకు సంబంధించిన సమస్యలతో బుధవారం ముంబయిలోని లీలావతి హాస్పిటల్‌లో చేరారు. మొదట ఆయన్ని ఐసీయూలో ఉంచి చికిత్స చేశారు. గురువారం ఉదయానికి ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని భార్య సైరాబాను మీడియాకు తెలిపారు. అయితే దిలీప్‌కుమార్ రెండు కిడ్నీలూ చెడిపోవడంతో శుక్రవారం ఉదయం మళ్లీ ఆయన్ని ఐసీయూకు తరలించారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స కొనసాగిస్తున్నామనీ, దిలీప్ ఆరోగ్య పరిస్థితి విషయంగా ఉందనీ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. అయితే ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందనీ, వెంటిలేటర్‌తో చికిత్స జరుగుతున్న మాట వాస్తవం కాదనీ ఆయన మేనకోడలు షహీన్ చెప్పారు. త్వరలోనే దిలీప్ డిస్చార్జి అవుతారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి'లో సుదీప్!



చిరంజీవి టైటిల్ రోల్ పోషించనున్న 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' చిత్రంలో ఓ కీలక పాత్రను 'ఈగ' విలన్, కన్నడ స్టార్ యాక్టర్ సుదీప్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తనతో సంప్రదింపులు జరుగుతున్న విషయాన్ని సుదీప్ ధృవీకరించారు. "చర్చలు నడుస్తున్నాయి. కాబట్టి దాని గురించి నేనెక్కువ చెప్పకూడదు. తెలుగు, కన్నడ భాషలు రెండూ మాట్లాడే ఒక శక్తిమంతమైన పాత్రను నాకు ఆఫర్ చేశారు. ప్రత్యేకించి ఈ పాత్ర కోసం వాళ్లకు గుర్తుకొచ్చిన మొదటి వ్యక్తిని నేనేనని నాకు తెలుసు. దీన్ని గౌరవంగా భావిస్తున్నా" అని ఆయన చెప్పారు. 'ఈగ' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు సుదీప్ సుపరిచితమే. ఆ తర్వాత 'బాహుబలి'లో ఒక అరబ్ షేక్‌గా ప్రత్యేక పాత్రలో కనిపించారు. 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి'లో సుదీప్‌కు ఆఫర్ చేసింది ఏ పాత్రనేది వెల్లడి కాలేదు. తారల ఎంపిక విషయంలో దర్శకుడు సురేందర్‌రెడ్డి చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని జాతీయ స్థాయిలో విడుదల చేయాలని సంకల్పించినందున కీలక పాత్రలన్నింటికీ పేరుపొందిన తారల్ని తీసుకుంటే ప్రయోజనం చేకూరుతుందని చిరంజీవి భావిస్తున్నారు. ఇప్పటికే కథానాయికలుగా ఐశ్వర్యారాయ్, నయనతార పేర్లు వినిపిస్తోన్న విషయం తెలిసిందే. అలాగే మరో కీలక పాత్రకు బాలీవుడ్‌లో అగ్ర నటుడ్ని సంప్రదిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు.



ఎప్పటికైనా తప్పకుండా చేస్తా - కాజల్

కనీసం డిగ్రీ అయినా చేస్తే బావుంటుందనే ఆలోచనతో చదివేవారు కొంత మంది. చదువుమీద ప్యాషన్‌తో డిగ్రీలు చేసేవారు మరికొంత మంది. కాజల్ అగర్వాల్ రెండో కేటగిరీలోకి వస్తారు. ఆమె చదువు గురించి మాట్లాడుతూ "ఎంబీఏ చేయాలనుకున్నా. ఇప్పటి దాకా కుదరలేదు. అలాగని నా కోరికను నేను పక్కకునెట్టలేదు. కాసింత ఫ్రీ టైమ్ చూసుకుని తప్పకుండా చదువుతాను. నా ఎజెండాలో ఏంబీఏ కోర్సు ఇంకా ఉంది. ఒకవేళ సినిమాల్లోకి రాకపోయినట్టయితే ఈ పాటికే పూర్తి చేసేదాన్ని" అని చెప్పారు. టెక్నాలజీ గురించి చెబుతూ "నేను టెక్నాలజీకి అడిక్టడ్ పర్సన్‌ని కాదు. ఎక్కువ సేపు ల్యాప్‌టాప్ ముందు కూర్చునే అలవాటు లేదు. ఫోన్‌ని కూడా గంటలతరబడి చూడను. సాంకేతికంగా వెనకబడి ఉంటానని మా చెల్లెలు అంటూ ఉంటుంది. అలాగని నాకు మరీ తెలియదనుకోకండి.. ఎంత మేరకు అవసరమో, అంత వరకు తప్పకుండా తెలుసుకుంటుంటాను" అని అన్నారు.

అందరికంటే అతనే ఫిట్!

మిస్ యూనివర్స్ పోటీదారుగా శ్రీలంక తరపున ఎంపికైనప్పట్నించే ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టానని చెబుతోంది బాలీవుడ్ తార జాక్వలిన్ ఫెర్నాండెజ్. "స్కూలు రోజుల నుంచే నేను అథ్లెట్‌ను. బాస్కెట్‌బాల్ ఆడేదాన్ని. ట్రాక్‌పై పరుగులు పెట్టేదాన్ని. అయితే అప్పట్లో జిమ్‌కు వెళ్లేదాన్ని కాదు. అందాల పోటీకి ఎంపికైన తర్వాతే జిమ్‌కు వెళ్లడం మొదలుపెట్టా" అని ఆమె చెప్పింది. ఇప్పుడు బాలీవుడ్‌లో అగ్రతారగా ఎదిగిన ఆమె వరుణ్ ధావన్ తన ఫేవరేట్ వర్కవుట్ ఫ్రెండ్ అని తెలిపింది. "అతనితో కలిసి వర్కవుట్స్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే అతను కూడా నాలాంటి వాడే. చాలా త్వరగా బోర్ ఫీలవుతుంటాడు! ఒక వర్కవుట్ చేయగానే ఏదైనా తిందామంటాడు. ఇక వర్కవుట్స్ విషయంలో నిజంగా స్ఫూర్తినిచ్చేదెవరంటే సల్మాన్‌ఖాన్ పేరే చెప్పాలి. అంతలా ఫిట్‌నెస్ కోసం ఆయన శ్రమిస్తాడు. టైగర్ ష్రాఫ్, జాన్ అబ్రహాం కూడా అలా కష్టపడేవాళ్లే. నా సహనటులందరిలోనూ ఫిట్టెస్ట్ మ్యాన్ అంటే టైగర్ పేరే చెప్పాలి. అతను సూపర్ ఫిట్. ఫిట్‌నెస్‌పై బాగా దృష్టిపెడతాడు. చుట్టుపక్కలున్న వాళ్లందరికీ అతనే ప్రేరణ. జిమ్‌లో టైగర్ ఎక్కడుంటే అక్కడ ఉండేందుకు మేం ప్రయత్నిస్తుంటాం" అని వివరించింది జాక్వలిన్.




టైగర్ ష్రాఫ్



జాక్వలిన్ ఫెర్నాండెజ్


దైవ దర్శనమ్!

నివేదన



నయా హవా

కురులపై హరివిల్లు!



డైటిప్

యా 'పిల్'




తెలుసా!

మిస్టర్ టాయిలెట్


















నా గురించి రాయాలంటే చాలా ఉంది

- రానా



విదేశాల నుంచి వచ్చిన ఒక పార్సిల్‌ను తనిఖీ చేసేందుకు రామానాయుడు స్టూడియోస్‌కు ఎక్సైజ్ శాఖ అధికారులు వెళ్లారనే వార్త బయటకు పొక్కడంతో రకరకాల వ్యాఖ్యానాలు వినవచ్చాయి. సోషల్ మీడియాలో అయితే నెగటివ్‌గా ప్రచారం వచ్చింది కూడా. ఈ ఉదంతం సినిమా ఇండస్ట్రీని మరోసారి దిగ్భ్రాంతికి గురి చేసిందని రాసినవాళ్లూ ఉన్నారు. ఒక ఆంగ్ల పత్రిక ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ శుక్రవారం వార్త ప్రచురించడంతో రానా అసహనానికి గురయ్యారు. సిద్ధాంతాలకు కట్టుబడిన పత్రిక నుంచి ఇలాంటి వార్త ఊహించలేదని అన్నారు. తన ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించిన ఆయన "సిద్ధాంతాలున్న ప్రెస్ మీది. అలాగే పనిచేయండి. కేవలం మీలాగే మేం కూడా ఇండివిడ్యువల్స్‌మని అర్థం చేసుకోండి. నా గురించి రాయాలనుకుంటే నిజంగా చాలా ఉంది. నాకొచ్చిన పార్సిల్ నా రూమ్ కోసం వచ్చిన ఫర్నిచర్. దయ చేసి ఈ పార్సిల్‌ను ఒక స్కాండల్‌గా మార్చకండి. దాన్ని సంబంధంలేని విషయంలోకి లాక్కండి. నా సినిమా ఒకటి విడుదలకు సిద్ధంగా ఉంది. ఒక టాప్ రేటెడ్ టీవీ షోకు పనిచేస్తున్నా. కబడ్డీ, బాక్సింగ్ సీజన్‌లకు భాగంగా ఉన్నా" అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా తనకొచ్చిన పార్సిల్‌ను కూడా ఆయన పోస్ట్ చేశారు.





చైత్రగా ఆకట్టుకుంటా

- మేఘా ఆకాశ్

"కథానాయికలు పాటలకు, గ్లామర్ సన్నివేశాలకే పరిమితమవుతున్నారని అనుకుంటున్న సమయంలో నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్ర దక్కింది. ఇందులో చైత్రగా హుషారైన అమ్మాయిగా ఎనర్జిటిక్ పాత్రలో కనిపిస్తా" అని మేఘ ఆకాశ్ అన్నారు. తమిళంలో గౌతమ్‌మీనన్, బాలాజీ వంటి దర్శకులతో సినిమాలు చేస్తున్న ఆమె నితిన్ కథానాయకుడిగా తెరకెక్కుతోన్న 'లై' సినిమాతో తెలుగుతెరకు పరిచయమవుతోంది. హను రాఘవపూడి దర్శకుడు. 14 రీల్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా మేఘ ఆకాశ్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు.

"నేను చెన్నైలో పుట్టి పెరిగా. నాన్న ఆకాశ్‌రాజా తెలుగువారే. అమ్మ బిందురాజా మలయాళీ. విజువల్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ చేశా. తమిళంలో రెండు సినిమాలు చేస్తున్నా. తెలుగులో 'లై' నా మొదటి సినిమా. ఇందులో నా క్యారెక్టర్ పేరు చైత్ర. ఎప్పుడూ హుషారుగా మాట్లాడుతూ ఎనర్జీగా ఉండే పాత్ర అది. నటనకు మంచి స్కోప్ ఉంది. రియల్‌లైఫ్‌లో చాలా కామ్‌గా ఉంటా. ఈ పాత్ర నాకు కొత్తగా అనిపించింది. నితిన్‌తో పనిచేయడం కొత్త అనుభూతినిచ్చింది. తెలియని విషయాల్ని ఓపిగ్గా చెప్పేవారు. హనుతో పని చెయ్యడం వల్ల కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగింది. తమిళ సినిమాల కన్నా ముందు తెలుగు సినిమా రిలీజ్ కావడం ఆనందంగా ఉంది.

తెలుగులో నా ఫేవరెట్ హీరో పవన్‌కల్యాణ్. ఆయన బ్యానర్‌లో నితిన్ హీరోగా ఓ సినిమా చేస్తున్నా. ఆ స్క్రిప్ట్ బాగా నచ్చింది. గౌతమ్‌మీనన్ సినిమాతో డేట్స్ క్లాష్ అవ్వడం వల్ల రామ్ సినిమా వదులుకున్నా. తమిళంలో త్రిష, బాలీవుడ్‌లో అలియాభట్ అంటే చాలా ఇష్టం. చిన్న వయసులోనే భిన్నమైన పాత్రలు చేస్తుంది"

చరిత్ర భవిష్యత్తును వెంటాడుతుందా?



హిస్టారికల్ సినిమాలకు ఆదరణ బాగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో దర్శకనిర్మాతలు కూడా ఆ నేపథ్యంలో చిత్రాలు తీయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఎస్.టీమ్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న 'సువర్ణ సుందరి' చిత్రం కూడా ఆ కోవకు చెందిందే. కథ, కాన్సెప్ట్ ప్రధానంగా చరిత్రను ఆవిష్కరిస్తూ భారీ వ్యయంతో, విభిన్నంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు ఎమ్మెల్ లక్ష్మి. ఈ చిత్రానికి సూర్య దర్శకుడు. చరిత్ర ఎప్పుడూ భవిష్యత్తును వెంటాడుతున్నదన్నది ఈ సినిమాకి ట్యాగ్‌లైన్. షూటింగ్ పార్ట్ దాదాపుగా పూర్తయిన ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. సినిమా గురించి దర్శకుడు సూర్య మాట్లాడుతూ '1509 సంవత్సరంలో ప్రారంభమై నేటి(2017) వరకూ.. అంటే నాలుగు శతాబ్దాల్లో జరిగే కథ ఇది. సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందిస్తున్నాం. త్వరలో టీజర్ విడుదల చేస్తాం. బీదర్, కేరళ, కాలక్కల్, అనంతపురం, హైదరాబాద్, బెంగళూరుల్లో షూటింగ్ చేశాం. రోలర్ కాస్టర్ స్క్రీన్‌ప్లేలో ఈ కథ ఉంటుంది. చరిత్ర ఎప్పుడూ విజయాల గురించి చెబుతుంది. అయితే చరిత్రలో బయటికి తెలీని చీకటి కోణాలుంటాయి. అలాంటి ఓ చీకటి కోణం ఇప్పటివరకూ రకరకాల జనరేషన్స్ మీద ఎలాంటి ప్రభావం చూపించిందన్నదే ఈ చిత్రంలో ప్రధాన అంశం. విజవల్ ఎఫెక్ట్స్‌కు ఈ చిత్రంలో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి త్వరలోనే విడుదల చేస్తాం' అని తెలిపారు.



ఆంధ్రజ్యోతి బిజినెస్
నిజామాబాద్
శనివారం 5 ఆగస్టు 2017

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▲ 87.53	▲ 52.75	▲ 140	▲ 425	▲	▼
32325.41	10066.40	28,690	37,950	63.58	51.82
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారెల్ ధర (డాలర్లలో..)

ఐటి రిటర్న్‌ల ఫైలింగ్‌కు నేడు ఆఖరి రోజు

న్యూఢిల్లీ: గత (2016-17) ఆర్థిక సంవత్సరానికి ఐటి రిటర్న్‌ల ఫైలింగ్‌కు శనివారం ఆఖరి రోజు. రిటర్న్‌ల స్వీకరణ కోసం దేశవ్యాప్తంగా ఉన్న ఐటి ఆఫీసులు శనివారం అర్ధ రాత్రి వరకు పని చేస్తాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) ప్రకటించింది. వయో వృద్ధులు (80 సంవత్సరాలు, అంతకు పైబడిన వ్యక్తులు), వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉన్న వ్యక్తుల కోసం సిబిడిటి ఈ నిర్ణయం తీసుకుంది. వార్షిక ఆదాయం రూ.5 లక్షల కంటే తక్కువ ఉన్న వయో వృద్ధులు, అవిభాజ్య హిందూ కుటుంబాల (హెచ్‌యుఎఫ్) సభ్యులు, ఎలాంటి రీఫండ్స్ లేని వ్యక్తులు ఐటిఆర్-1 (సహజ్) లేదా ఐటిఆర్-4 (సుగం) ద్వారా ఈ రిటర్న్‌లు ఫైల్ చేయవచ్చు. మరోవైపు 'ఆధార్' లేకుండానూ ఐటి రిటర్న్ దాఖలు చేసేందుకు కేరళ హైకోర్టు ఒక లాయర్‌ను అనుమతించింది.

కార్వీకి కంప్యూటర్ షేర్ గుడ్‌బై

హైదరాబాద్: కార్వీ కంప్యూటర్‌షేర్ కంపెనీ నుంచి ఆస్ట్రేలియాకు చెందిన కంప్యూటర్‌షేర్ కంపెనీ తప్పుకుంది. ఈ కంపెనీ ఈక్విటీలో కంప్యూటర్‌షేర్‌కు 50 శాతం వాటా ఉంది. ఈ వాటాను అమెరికాకు చెందిన పిఇ సంస్థ జనరల్ అట్లాంటిక్ కొనుగోలు చేసినట్టు కార్వీ కంప్యూటర్‌షేర్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఎంత మొత్తానికి అమెరికా పిఇ సంస్థ ఈ వాటాను కొనుగోలు చేసింది వెల్లడించలేదు.

ఎన్‌టిపిసి రీజినల్ ఇడిగా పికె మహాపాత్ర

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఎన్‌టిపిసి లిమిటెడ్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా (సౌత్) పికె మహాపాత్ర బాధ్యతలు స్వీకరించారు.

డాలర్ మారకంలో రూపాయి తనసత్తా ప్రదర్శిస్తోంది. ఇతర అంతర్జాతీయ కరెన్సీలతో పోలిస్తే దుర్బలంగానే ఉన్నా డాలర్ విషయానికి వచ్చే సరికి మాత్రం బస్తీమే సవాల్ అంటోంది. డాలర్ మారకంలో చలించినట్టుగానే ఇతర కరెన్సీల మారకంలోనూ రూపాయి విలువ చలించడం రివాజు. ఇప్పుడు మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది..




డాలర్‌పై రూపాయి రుబాబు

రెండేళ్ల గరిష్ఠ స్థాయి చేరిన భారత్ కరెన్సీ.. ట్రంప్ చేష్టలతో డాలర్‌కు కష్టాలు

గత ఏప్రిల్‌లో యూరో మారకంలో రూపాయి విలువ 68. ఇప్పుడు 75.65 రూపాయిలు. పౌండ్ మారకంలోనూ ఏప్రిల్‌లో రూపాయి విలువ 79.52 రూపాయలుండి ఇప్పుడు రూ. 83.66కు పడిపోయింది. అయితే ఇదే కాలంలో డాలర్ మారకంలో మాత్రం రూపాయి విలువ రూ.65 నుంచి 63.66కు దూసుకుపోయింది.

రూపాయి రుబాబుకు కారణాలేంటీ ?

కరెన్సీ బలానికి సంబంధించిన క్రెడిట్ సాధారణంగా సర్కారు ఖాతాలోకి చేరుతుంది. అయితే ప్రభుత్వమే కారణమై ఉంటే ఇతర కరెన్సీల్లోనూ రూపాయి పుంజుకోవాలి. అలాంటి పరిస్థితి లేదు. రూపాయి బలానికి మోదీ సర్కారు ఘనత కంటే ట్రంప్ సర్కారు వైఫల్యాలే ప్రధాన కారణమని నిపుణులు నిగ్గు తేల్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతలు డాలర్ బలాన్ని దెబ్బతీస్తున్నాయనీ అదే రూపాయికి బలంగా పరిణమించిందని విశ్లేషకులు అభిప్రాయం. పలు చట్టాల విషయంలో అట్టహాసంగా ప్రకటనలు చేసిన ట్రంప్ తర్వాత ఘోరంగా విఫలమయ్యారు. దిగుమతుల బిల్లులను క్లియర్ చేయకుండా పదేపదే నాన్చడం డాలర్ విలువను దెబ్బతీసిందని వారంటున్నారు. ఉద్యోగాలకల్పన పెరిగినప్పటికీ ద్రవ్యోల్బణం కనీస స్థాయిల్లో ఉండటం, వడ్డీరేట్ల పెంపు విషయంలో అమెరికా నాన్పుడు వైఖరి కూడా డాలర్ బలహీనతకు దోహదం చేశాయి. యూరప్ మళ్లీ పుంజుకుంటున్న నేపథ్యంలో యూరో విలువ మళ్లీ బలపడుతోంది. ఈ కారణాలతో పాటు ఇతర అంశాలు కూడా రూపాయి బలానికి దోహదం చేశాయి. అవి ఏంటంటే...



ద్రవ్యోల్బణం: ప్రస్తుతం రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం రెండూ కూడా ఆర్‌బిఐ గీసిన పరిమితుల్లోనే ఉన్నాయి. ఇది ఫీల్ గుడ్ ఫ్యాక్టరే అయినప్పటికీ విధాననిర్ణేతల్లో విశ్వాసం పాదుకొనలేదు. ద్రవ్యోల్బణం ఏ క్షణాన్నైనా మళ్లీ విశ్వరూపం ప్రదర్శించే అవకాశం ఉందన్న భయాలున్నాయి. ఈ భయాల వల్లనే వడ్డీరేట్ల తగ్గింపు విషయంలో ఆర్‌బిఐ నిదానంగా అడుగులువేస్తోంది. ఆర్‌బిఐ లేదా ఆర్థికవేత్తలు భయపడుతున్నట్టుగా మళ్లీ ద్రవ్యోల్బణం జూలువిదిల్చితే కథ మొదటికొస్తుంది.

నిధుల ప్రవాహం: మార్కెట్లోకి కొంతకాలంగా భారీ ఎత్తున డాలర్ నిధులు వచ్చిపడుతున్నాయి. ప్రపంచంలో అత్యధికవేగంతో దూసుకుపోతున్న ఆర్థికవ్యవస్థ అన్న ఇమేజ్ సహజంగానే విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. 2017 లోనే ఈక్విటీ మార్కెట్లోకి సుమారు రూ.57000 కోట్ల విలువైన డాలర్లు, డెట్ మార్కెట్లోకి కనీసం లక్ష కోట్ల రూపాయల డాలర్ నిధులు వచ్చినట్టు అంచనా. ఎఫ్‌డిఐలు కూడా భారత్‌కు వెల్లువెత్తాయి.

చమురు ధరలు: అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు కొన్ని త్రైమాసికాలుగా కనీస స్థాయిలో ఉంటున్నాయి. బ్యారెల్ ముడి చమురు ధర 50 డాలర్లకు అటుఇటుగా ఉండటం భారత్‌కు బాగా కలిసివచ్చింది. 2013లో 4.8 శాతం ఉన్న కరెంట్ ఖాతాలోటు ప్రస్తుతం 0.6 శాతం మాత్రమే ఉండటానికి ప్రధాన కారణం చమురు ధరలే. కొద్ది నెలలుగా ఎగుమతులు పెరుగుతున్నాయి. బంగారం దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. ఇవన్నీ ఫారెక్స్ విలువను ప్రభావితం చేస్తున్నాయి.

బిఒబి సేవింగ్స్ ఖాతా వడ్డీ రేట్లలో కోత

న్యూఢిల్లీ: సేవింగ్స్ బ్యాంక్ (ఎస్‌బి) ఖాతా డిపాజిట్లపై చెల్లించే వడ్డీ రేటు అర శాతం తగ్గిస్తున్నట్టు బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) ప్రకటించింది. ఇప్పటి వరకు రూ.50 లక్షల లోపు ఉండే ఎస్‌బి డిపాజిట్లపై బ్యాంక్ నాలుగు శాతం వడ్డీ చెల్లిస్తోంది. శనివారం నుంచి దీన్ని 3.5 శాతానికి కుదించింది. రూ.50 లక్షలకు మించిన ఎస్‌బి ఖాతాలపై మాత్రం నాలుగు శాతం వడ్డీ కొనసాగుతుంది. ఎస్‌బిఐ తర్వాత బిఒబినే ఎస్‌బి ఖాతాలపై వడ్డీ రేటు తగ్గించింది. త్వరలో మరిన్ని బ్యాంకులు ఇదే బాట పడతాయని భావిస్తున్నారు.

ఆంధ్రా బ్యాంక్ లాభం రూ.40 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రభుత్వరంగంలోని ఆంధ్రాబ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి 40.42 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికర లాభం (రూ.31.09) కోట్ల రూపాయలతో పోల్చితే వృద్ధి 14 శాతంగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం 6.18 శాతం వృద్ధి చెంది 4,855.50 కోట్ల రూపాయల నుంచి 5,155.21 కోట్ల రూపాయలకు పెరిగింది. వడ్డీ ఆదాయం 4,372 కోట్ల రూపాయల నుంచి 4,402 కోట్ల రూపాయలకు పెరిగింది. నికరంగా వడ్డీ ఆదాయం 1,269 కోట్ల రూపాయల నుంచి 1,441 కోట్ల రూపాయలకు ఎగబాకింది. వడ్డీయేతర ఆదాయం 55.6 శాతం వృద్ధితో 484 కోట్ల రూపాయల నుంచి 753 కోట్ల రూపాయలకు దూసుకుపోయింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం వ్యాపారం 5.89 శాతం వృద్ధితో 3,15,496 కోట్ల రూపాయల నుంచి 3,34,073 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇందులో మొత్తం డిపాజిట్లు 1,88,272 కోట్ల రూపాయలుండగా.. రుణాలు 1,45,801 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. సమీక్షా త్రైమాసికంలో స్థూల మొండిపద్దులు (ఎన్‌పిఎ) 10.30 శాతం (14,137 కోట్ల రూపాయలు) నుంచి 13.33 శాతానికి (19,428 కోట్ల రూపాయలు) పెరిగాయి. నికర ఎన్‌పిఎలు 6.21 శాతం (8,147 కోట్ల రూపాయలు)నుంచి 8.09 శాతానికి (11,120 కోట్ల రూపాయలు) చేరాయి.

సమీక్షా త్రైమాసికంలో వడ్డీ వ్యయాలు 3,103 కోట్ల రూపాయల నుంచి 2,961 కోట్ల రూపాయలకు తగ్గాయి. అదే విధంగా మొత్తం వ్యయాలు 3,856 కోట్ల రూపాయల నుంచి 3,786 కోట్ల రూపాయలకు తగ్గిపోయినట్టు బ్యాంకు తెలిపింది. ప్రస్తుతం ఆంధ్రాబ్యాంక్ 2,908 శాఖల ద్వారా సర్వీసులు అందిస్తోంది.

విశాఖ పోర్టు నుంచి నేపాల్‌కు సరకు రవాణా

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు నుంచి నేపాల్‌కు తొలి కార్గో రైలు శుక్రవారం బయలుదేరింది. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవడానికి ఇది దోహదపడుతుందని విశాఖపట్నం పోర్టు చైర్మన్ కృష్ణబాబు పేర్కొన్నారు. తొలి రైలులో 90 కంటెయినర్లతో వివిధ రకాల సరకులను ఇక్కడి నుంచి ఎగుమతి చేశారు. ఇలా వారానికి కనీసం ఒక రైలునన్నా పంపిస్తామని, దశల వారీగా ఫ్రీక్వెన్సీ పెంచుతామని కృష్ణబాబు వివరించారు. ఇప్పటివరకు నేపాల్‌కు సరకు పంపాలన్నా, దిగుమతి చేసుకోవాలన్నా కోల్కతా పోర్టు ఒక్కటే దిక్కుగా ఉంది. నేపాల్‌లో తయారీ సంస్థలు లేకపోవడం వల్ల చైనా, కొరియాల నుంచి సరకు దిగుమతి చేసుకుని కోల్కతా పోర్టుకు చేర్చి అక్కడి నుంచి నేపాల్‌కు తీసుకుళతారు. నేపాల్‌కు అవసరమైన సరకులను తరలించడానికి భారత ప్రభుత్వం ఒక్క కోల్‌కతా పోర్టుకే అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో రెండో గేట్‌వేగా నిలిచేందుకు విశాఖపట్నం పోర్టు ముందుకు రావడంతో ప్రభుత్వం ఆ అవకాశం ఇచ్చిందని కృష్ణబాబు అన్నారు.

ఈ ఏడాది చివరికి 'రామగుండం' పూర్తి

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది చివరినాటికి రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ పూర్తవుతుందని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి అనంత కుమార్ రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దేశ వ్యాప్తంగా మరో 5 కర్మాగారాలను పునరుద్ధరిస్తున్నామని వివరించారు. ఇవి అందుబాటులోకి వస్తే 65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి అవుతుందని తెలిపారు. దేశీయ అవసరాలకు 310 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని, ఈ ఏడాది 55 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉందని, ఈ మేరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నామని చెప్పారు.

రూ.200 కోట్లతో మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లో రూ. 200 కోట్లతో మొక్కజొన్న ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు గుజరాత్‌కు చెందిన రిద్దిసిద్ది సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ యూనిట్ 800 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేయడానికి ఆ సంస్థ ముందుకు వచ్చినట్లు వ్యవసాయశాఖ మంత్రి కార్యాలయం తెలిపింది. సంస్థ ఇడి సిద్దార్థ చౌదరి శుక్రవారం మంత్రి పోచారంను కలిశారు.

మహేశ్వరంలో మరో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరో ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ క్లస్టర్ మంజూరు చేసింది. హైదరాబాద్ శివార్లలోని మహేశ్వరం మండలం రావిర్యాల ప్రాంతంలో రూ.437 కోట్ల పెట్టుబడితో 310 ఎకరాల్లో ఈ క్లస్టర్ ఏర్పాటు కానుంది. నాలుగు రోజుల క్రితమే 600 ఎకరాల్లో రూ.667 కోట్ల పెట్టుబడితో ఒక ఎలక్ట్రానిక్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రెండు క్లస్టర్లతో ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో తెలంగాణ దూసుకు పోతుందని భావిస్తున్నారు.

చిన్న పరిశ్రమలకు జిల్లా స్థాయిలోనే ప్రోత్సాహకాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి) : సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు రూ.10 లక్షల లోపు లభించే పెట్టుబడి ప్రోత్సాహకాలు ఇక జిల్లా స్థాయిలోనే మంజూరవుతాయి. శుక్రవారం జరిగిన ఒక సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ అహ్మద్ ఈ విషయం స్పష్టం చేశారు. అంతకు మించి ఉండే మధ్య, భారీ పరిశ్రమల ప్రోత్సాహకాలను మాత్రం ప్రధాన కార్యాలయం నుంచి మంజూరు చేస్తామన్నారు. అయితే ఈ ప్రోత్సాహకాల కోసం కంపెనీలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బందితో వాటిని పరిశీలించి నెల రోజుల్లో అవసరమైన అన్ని అనుమతులు, ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు.

పౌర సమస్యల పరిష్కారానికి 'ప్రోబ్లెం బోలో'

- యువ ఎంటర్‌ప్రెన్యూర్ల కొత్త యాప్



సాత్విక్ యడవల్లి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): యువ ఎంటర్‌ప్రెన్యూర్ల సారథ్యంలోని టెక్నోఫైల్ సంస్థ పౌర సమస్యల పరిష్కారం లక్ష్యంగా "ప్రోబ్లెం బోలో" పేరిట ఒక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఐఓఎస్, ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారంలు రెండింటిలోనూ అందుబాటులో ఉన్న ఈ యాప్ 2015 హైసియా సదస్సులో ప్రత్యేక జ్యూరీ అవార్డు కూడా పొందింది. దీన్ని సెప్టెంబర్ నెల చివరిలో అధికారికంగా విడుదల చేసి రెండేళ్ళ కాలవ్యవధిలో 500 స్మార్ట్ నగరాలకు విస్తరించాలన్నది తమ లక్ష్యమని యువ ఎంటర్‌ప్రెన్యూర్, కంపెనీ వ్యవస్థాపకుల్లో ఒకడైన సాత్విక్ యడవల్లి తెలిపారు. తనతో పాటుగా ఆరుగురు యువ ఎంటర్‌ప్రెన్యూర్ల బృందం ఈ సంస్థను నెలకొల్పినట్టు ఆయన చెప్పారు. నగరాల్లో పౌరులు వివిధ సమస్యలతో అల్లాడుతున్నారని, వారి సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తేవడానికి ఈ యాప్ దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఏ ప్రాంతంలో అయినా ఏదైనా పౌర సమస్య ఉన్నట్టయితే దాన్ని ఒక ఫొటో తీసి, ఫిర్యాదు ఏమిటో వివరించి సంబంధిత అధికారికి లేదా శాఖకు పంపడం ద్వారా పరిష్కారం సాధించవచ్చునని ఆయన అన్నారు. దీనిపై జిహెచ్‌ఎంసి అధికారులతో చర్చిస్తున్నామని, వారు కూడా దీనిపై ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు. యువ ఎంటర్‌ప్రెన్యూర్లలోని ఉత్సాహాన్ని గమనించిన తాము ఇప్పటికి 20 వేల డాలర్ల (రూ.12.8 లక్షలు) నిధులు సమకూర్చామని, రానున్న కాలంలో లక్ష డాలర్ల వరకు (రూ.64 లక్షలు) సమకూర్చాలన్నది తమ లక్ష్యమని మెంటార్ శ్రీ మల్లాది తెలిపారు.

సొంతింటికి రెరా పోటు

ధరల్లో 20 శాతం పెరుగుదల

హైదరాబాద్ (ఆంధ్ర్యజ్యోతి బిజినెస్): స్థిరాస్తి నియంత్రణ చట్టం(రెరా)తో రెండు తెలుగు రాష్ట్రాల్లో సొంతిల్లు మరింత ప్రియం కానుంది. ఏరియాను బట్టి ఈ పెరుగుదల ఎంత లేదన్నా 15 నుంచి 20 శాతం వరకు ఉంటుందని క్రెడాయ్ తెలంగాణ విభాగం ప్రెసిడెంట్ జి రామిరెడ్డి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తెలంగాణ స్థిరాస్తి నియంత్రణ, అభివృద్ధి నిబంధనల పేరుతో నిబంధనలు విడుదల చేసింది. శుక్రవారం నుంచే ఈ నిబంధనలు అమలులోకి వచ్చాయి. దీంతో జనవరి, 2017 తర్వాత 500 గజాలకు మించిన స్థలంలో ప్రారంభమైన ప్రాజెక్టులు, లేదా కనీసం ఎనిమిది యూని ట్లు ఉన్న అన్ని రియల్టీ ప్రాజెక్టులు ఈ చట్టం పరిధిలోకి రానున్నాయి.

అంతకు ముందే ప్రారంభమైనా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జనవరి, 2017 తర్వాత పొందితే మాత్రం ఆ ప్రాజెక్టులూ ఈ నిబంధనల పరిధిలోకి వస్తాయి.

పక్కాగా అనుమతులు ఉంటేనే...

పక్కాగా అన్ని అనుమతులు ఉండి, రెరా వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయితే తప్ప ఇక ఏ బిల్డర్ కొత్త ప్రాజెక్టులు చేపట్టే పరిస్థితి లేదు. ఇవేవీ లేకుండా ప్రాజెక్టులు చేపట్టి అమ్మకాలకు పెట్టినా, లేదా అనుమతించిన ప్రాజెక్టుకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా మొత్తం ప్రాజెక్టు వ్యయంలో పది శాతం పెనాల్టీగా చెల్లించాలి. దీనికి బోనస్‌గా మూడేళ్ల వరకు జైల్లో ఊచలు కూడా లెక్క పెట్టాల్సి ఉంటుంది. దీంతో అల్లాటప్పా బిల్డర్లకు రియల్టీ రంగంలో స్థానం లేకుండా పోతుందని క్రెడాయ్ జాతీయ మాజీ అధ్యక్షుడు సి శేఖర్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం కొంత మంది చిన్న



చిన్న బిల్డర్లు ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టులు పూర్తి చేసి అన్ని అనుమతులు ఉన్న ప్రాజెక్టుల కంటే తక్కువ ధరకు అమ్ముతూ సంఘటిత రంగంలోని బిల్డర్లను దెబ్బతీస్తున్నారు. రెరా చట్టం అమలుతో ఇక ఆ పప్పులు ఉడకవు. అన్ని అనుమతులు పొంది రెరా వెబ్‌సైట్‌లో రిజిస్టరైతే తప్ప ఏ ప్రాజెక్టులోని యూనిట్లను బిల్డర్లు అమ్మకానికి పెట్టడానికి వీలు లేదు. దీంతో బిల్డర్లందరికీ సమాన అవకాశాలు ఏర్పడతాయని జి రామి రెడ్డి చెప్పారు.

మోసాలకు కళ్లెం

ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగంలో జరిగే అక్రమాలకు అంతూ పొంతు లేదు. చిన్న చిన్న బిల్డర్లలో ఎక్కువ మంది ఎలాంటి అనుమతులు లేకుండానే కల్లబొల్లి కబుర్లతో వాటిని అమ్మి కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. కొన్ని ప్రాజెక్టుల్లో అయితే అనుమతులకు విరుద్ధంగా మరిన్ని ఫ్లాట్లు కట్టి కొనుగోలుదారులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. బిల్డర్ల మాటలు నమ్మి చౌకగా వస్తోందని ఆ ఫ్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతూ మరిన్ని డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది. రెరా చట్టంతో ఈ ఆగడాలకు పూర్తిగా తెరపడుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అన్ని అనుమతులు ఉన్న ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరిగినా, నిర్మాణం నాసిరకంగా ఉన్నా ఐదేళ్ల వరకు బిల్డర్‌దే బాధ్యత. దీంతో మోసాలకు అవకాశం లేకుండా వినియోగదారులకు పూర్తి రక్షణ లభిస్తుందని రామిరెడ్డి చెప్పారు.

వారం రోజుల్లో ఎపిలో

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రెరా చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఎపి ప్రభుత్వం కూడా వారం పది రోజుల్లో రెరా చట్టం నిబంధనలను నోటిఫై చేస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో అక్కడ కూడా కొత్తగా చేపట్టే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులపై ధరల ప్రభావం తప్పకుండా ఉంటుందని క్రెడాయ్ ఎపి చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ శివారెడ్డి చెప్పారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతితో పాటు ఎపిలో ప్రధాన నగరాలు, పట్టణాల్లో రియల్ ఎస్టేట్ పరిశ్రమ ఇంకా కష్టాల్లోనే ఉంది. ఈ నేపథ్యంలో ధరలు మరింత పెంచితే అమ్మకాలు మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని పరిశ్రమ వర్గాలు భయపడుతున్నాయి. పెంచకపోతే ఆ భారమూ తమపైనే పడుతుందని పేరు చెప్పేందుకు ఇష్టపడని ఒక బిల్డర్ చెప్పారు.

హైదరాబాద్‌లో సేఫెక్స్‌ప్రెస్ భారీ లాజిస్టిక్స్ పార్క్

- రూ.30 కోట్లతో ఏర్పాటు
- రూ.300 కోట్లతో మరో 6 లాజిస్టిక్స్ పార్క్‌లు
- కంపెనీ ఎండి రుబల్ జైన్ వెల్లడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): సప్లయ్ చెయిన్, లాజిస్టిక్స్ సర్వీసులు అందిస్తున్న సేఫెక్స్‌ప్రెస్.. హైదరాబాద్‌లో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన భారీ లాజిస్టిక్స్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. మేడ్చల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ పార్క్ కోసం 30 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, నాలుగు లక్షలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది ఉందని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రుబల్ జైన్ శుక్రవారంనాడిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు. కంపెనీ ఏర్పాటు చేసిన 32వ లాజిస్టిక్స్ పార్క్ ఇదని, దక్షిణాదిలోనే కంపెనీకి అతిపెద్ద పార్క్ కూడా ఇదేనని ఆయన చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న సేఫెక్స్‌ప్రెస్ ఎండి రుబల్ జైన్ (మధ్యలో)

ప్రస్తుత పార్క్ ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఉందని, రెండో విడత విస్తరణ కోసం మరో ఎనిమిది ఎకరాల స్థలం అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. కొత్తగా బెంగళూరు, జైపూర్, ముంబై, సిలిగురి, ఔరంగాబాద్, లుథియానాల్లో ఆరు లాజిస్టిక్స్ పార్క్‌లను అభివృద్ధి చేస్తున్నామని, వీటి కోసం 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని ఆయన తెలిపారు. 2019నాటికి ఇవి ప్రారంభం కావడానికి అవకాశం ఉందన్నారు. 32 లాజిస్టిక్స్ పార్క్‌ల ద్వారా 1.3 కోట్లకు పైగా వేర్‌హౌజింగ్ ప్రదేశం అందుబాటులోకి వచ్చిందని, కొత్తగా అభివృద్ధి చేసే పార్క్‌ల ద్వారా మరో పది లక్షల చదరపు అడుగుల ప్రదేశం జతవుతుందని ఆయన తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో 1,600 కోట్ల రూపాయల రాబడిని నమోదు చేయగలిగామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండంకెల వృద్ధికి అవకాశం ఉందని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) వినీత్ కనౌజియా తెలిపారు. మొత్తం రాబడిలో ఐదు శాతం హైదరాబాద్ పార్క్ నుంచి ఆశిస్తున్నామని చెప్పారు.

జిఎస్‌టితో ప్రయోజనమే..

జిఎస్‌టి ద్వారా తుది కస్టమర్‌కు ప్రయోజనమే కలుగుతుందని జైన్ తెలిపారు. వేర్‌హౌజింగ్, ఇన్వెంటరీ హోల్డింగ్ వ్యయాలు కలిసి లాజిస్టిక్స్ వ్యయాలు తగ్గుతాయని ఆయన చెప్పారు. డీజిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో తమ లాంటి కంపెనీలకు రవాణా వ్యయాలు మాత్రం పెరుగుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము తమ కస్టమర్లతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. తాము ఐదు వేలకు పైగా కార్పొరేట్ సంస్థలకు లాజిస్టిక్స్ సర్వీసులు అందిస్తున్నామని, వీటిలో ఫార్మా కంపెనీలు ముఖ్యమైనవని ఆయన తెలిపారు.

హ్యుండయ్ ఐదో తరం వెర్నా

22న మార్కెట్లోకి... హైబ్రిడ్ వాహనాలకు స్వస్తి




చెన్నై: కొరియాకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం హ్యుండయ్.. ఐదోతరం వెర్నా సెడాన్‌ను శుక్రవారం ఆవిష్కరించింది. కొత్తగా అభివృద్ధి చేసిన కె2 ప్లాట్ ఫాంపై తయారుచేసిన ఈ వెర్నా కారును ఈ నెల 22న మార్కెట్లోకి ప్రవేశపెట్టనుంది కంపెనీ భావిస్తోంది. 1,040 కోట్ల రూపాయల పెట్టుబడిపై ఈ కొత్త వాహనాన్ని అభివృద్ధి చేశారు. దీనికి ముందస్తు బుకింగ్‌లను కూడా కంపెనీ ప్రారంభించింది. 1.6 లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజన్లతో మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్లతో ఈ కారును తయారుచేశారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మారుతి సుజుకి సియాజ్, హోండా సిటీ సెడాన్‌కు ఇది గట్టి పోటీ ఇస్తుందని కంపెనీ భావిస్తోంది. ఈ కారు వివిధ వేరియంట్ల ఎక్స్ షోరూమ్ ధరలు ఢిల్లీలో 7.65 లక్షల నుంచి 13.43 లక్షల రూపాయల మధ్య ఉన్నాయి. కొత్త వెర్నా ధర కూడా అదే శ్రేణిలో ఉంటుందని చెబుతున్నారు. దీపావళి లోగా కనీసం 10 వేల కార్లను కస్టమర్లకు అందించాలన్నది తమ లక్ష్యమని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ వై కె కూ విలేకరులకు తెలిపారు. అత్యాధునిక ఫీచర్లు, దక్షిణ పనితీరుతో సెడాన్ విభాగంలో ఈ కారు ఒక సంచలనం సృష్టిస్తుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. 2006లో వెర్నాను ప్రవేశపెట్టిన నాటి నుంచి 3.17 లక్షల కార్లను విక్రయించినట్టు ఆయన తెలిపారు.

ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేని కారణంగా దేశీయ మార్కెట్లో హైబ్రిడ్ వాహనాలు ప్రవేశపెట్టాలన్న ప్రణాళికకు స్వస్తి చెప్పినట్టు కూ వెల్లడించారు. 2018 ఆటో ఎక్స్‌పోలో మిడ్ సెగ్మెంట్ హైబ్రిడ్ వాహనాలను హ్యుండయ్ ప్రదర్శించింది. జిఎస్‌టి విధానంలో హైబ్రిడ్ కార్లను కూడా పెట్రోల్, డీజిల్ కార్లతో పాటుగానే 28 శాతం పన్ను శ్లాబ్‌లో పెట్టారు. పాత పన్ను విధానంలో హైబ్రిడ్ వాహనాలపై 30.3 శాతం పన్ను ఉండగా జిఎస్‌టిలో వాస్తవ పన్ను 43 శాతానికి చేరిందని కార్ల తయారీదారులు ఆందోళన ప్రకటిస్తున్నారు. ఈ కారణంగా హైబ్రిడ్ వాహనాలు ప్రవేశపెట్టాలన్న ఆలోచన విరమించుకుని ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెట్టే విషయం పరిశీలిస్తున్నట్లు కూ తెలిపారు.

పిఎస్‌యు రెండో ఇటిఎఫ్ భారత్-22

- ఆరు రంగాలకు స్థానం



న్యూఢిల్లీ: భారత్-22 పేరుతో ప్రభుత్వం ఆరు కీలక రంగాలకు చెందిన 22 కంపెనీల స్టాక్‌లతో రెండో ఇటిఎఫ్‌ను మార్కెట్లోకి తెస్తోంది. ఈ ఇటిఎఫ్‌లో చేర్చిన దిగ్గజాల్లో ఒఎన్‌జిసి, ఐఒసి, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంక్ ఉన్నాయి. ఈ ఇటిఎఫ్‌లో భాగస్వామ్యమైన రంగాల్లో ఇంధన, ఎఫ్‌ఎంసిజి, ఫైనాన్స్, బేసిక్ మెటీరియల్స్, పారిశ్రామిక, యుటిలిటీ విభాగాలున్నాయి. 10 పిఎస్‌యులకు భాగస్వామ్యం గల మొదటి సిపిఎస్‌ఇ ఇటిఎఫ్ ద్వారా 8509 కోట్ల రూపాయలు సమీకరించిన అనంతరం విడుదల చేసిన రెండో ఇటిఎఫ్ ఇది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ ఇటిఎఫ్‌ను విడుదల చేశారు. ఈ రంగాలను ఎంపిక చేయడంలో తాము ఆయా రంగాల్లో చోటు చేసుకున్న సంస్కరణలను పరిగణనలోకి తీసుకున్నామని ఆయన చెప్పారు. ఇది మంచి విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. ఇటిఎఫ్‌లు కూడా మ్యూచువల్ ఫండ్స్ మాదిరిగానే పని చేస్తాయి. ఇన్వెస్టర్లు యూనిట్ల రూపంలో వాటాలు కొనుగోలు చేయవచ్చు. ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ విధానానికి లోబడే మూడు పిఎస్‌యు బ్యాంకులను కూడా ఇందులో చేర్చామని జైట్లీ చెప్పారు. మొదటి ఇటిఎఫ్ ప్రయోగం విజయవంతం అయిందని, ఇటిఎఫ్ పెట్టుబడులు తక్కువ రిస్క్‌తో పారదర్శకంగా ఉంటాయని ఆయన అన్నారు. భారత్-22 ఎప్పుడు మార్కెట్ తలుపు తడుతుందన్న ప్రశ్నకు దీపమ్ కార్యదర్శి నీరజ్ గుప్తా స్పందిస్తూ ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా భిన్న దశల్లో ఇటిఎఫ్ ద్వారా వాటాలు విక్రయిస్తామని చెప్పారు. ఈ ఇటిఎఫ్ ద్వారా నిధుల సమీకరణకు గరిష్ఠ పరిమితి ఏదీ నిర్ణయించుకోలేదన్నారు. తొలి విడత ఎప్పుడు మార్కెట్‌లోకి వస్తుందన్నది త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ భారత్-22 ఫండ్ మేనేజర్‌గా వ్యవహరిస్తుంది.

భారత్-22 లోని కంపెనీలివే..

ఒఎన్‌జిసి, ఐఒసి, బిపిసిఎల్, కోల్ ఇండియా, నాల్కో, భారత్ ఎలక్ట్రానిక్స్, ఇంజనీర్స్ ఇండియా, ఎన్‌ఎల్‌సిఐ, ఎన్‌టిపిసి, ఎన్‌హెచ్‌పిసి, ఎస్‌జెవిఎన్‌ఎల్, గెయిల్, పవర్‌గ్రిడ్, ఎస్‌బిఐ, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా. ఇవి కాకుండా సూటీలో భాగం అయిన యాక్సిస్ బ్యాంక్, ఐటిసి, ఎల్ అండ్ టి కంపెనీల వాటాలను కూడా ఇందులో చేర్చారు.

4 రక్షణ పిఎస్‌యుల్లో వాటాల విక్రయం

రిజిస్ట్రార్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



న్యూఢిల్లీ: రక్షణ రంగానికి చెందిన నాలుగు ప్రభుత్వరంగ సంస్థల్లో 25 శాతం వంతున వాటాలు విక్రయించడం లక్ష్యంగా పబ్లిక్ ఇష్యూలు జారీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వాటిలో భారత్ డైనమిక్స్, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్, మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్, మిధాని ఉన్నాయి. ఈ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణకు ఈ ఏడాది ఏప్రిల్‌లోనే కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ చేపట్టేందుకు ఆసక్తి ఉన్న వర్గాల నుంచి రిజిస్ట్రార్ల రూపంలో వ్యవహరించడానికి దరఖాస్తులు పంపాలని పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ మంత్రిత్వ శాఖ (దీపమ్) ఆహ్వానించింది. ఆసక్తి గల సంస్థలు ఈ నెల 18వ తేదీ లోగా దీపమ్‌కు దరఖాస్తులు పంపాల్సి ఉంటుంది. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రభుత్వం ఈ ఏడాది ఇప్పటికే 8,800 కోట్ల రూపాయలు సమీకరించింది. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ఈ ఏడాది 72,500 కోట్ల రూపాయలు సమీకరణ లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం 46,500 కోట్ల రూపాయలు మైనారిటీ వాటాల విక్రయం ద్వారాను, 15 వేల కోట్ల రూపాయలు వ్యూహాత్మక వాటాల విక్రయం ద్వారాను, బీమా రంగ పిఎస్‌యుల్లో వాటాల విక్రయం ద్వారా 11 వేల కోట్ల రూపాయలు సమీకరించేందుకు ప్రణాళికలు రూపొందించింది.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌ను (బిడిఎల్)

మినీరత్న హోదా గల ఈ కంపెనీ 1970లో ఏర్పాటు చేశారు. అధీకృత మూలధనం 125 కోట్ల రూపాయలు కాగా ఈ ఏడాది జనవరి 31 నాటికి పెయిడప్ మూలధనం 122.19 కోట్ల రూపాయలు. 1652.23 కోట్ల రూపాయల నికర విలువ గల ఈ కంపెనీ 2015-16 ఆర్థిక సంవత్సరంలో 563.24 కోట్ల రూపాయల నికరలాభం ఆర్జించింది.

గార్డెన్‌రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్: 1934లో ఏర్పాటైన ఈ కంపెనీని 1960లో ప్రభుత్వం జాతీయం చేశారు. నౌకాదళం, తీరరక్షక దళాలకు యుద్ధ నౌకలు, అనుబంధ వాహనాలు తయారుచేసే ఈ సంస్థ అధీకృత మూలధనం 125 కోట్ల రూపాయలు కాగా జనవరి 31 నాటికి పెయిడప్ మూలధనం 123.84 కోట్ల రూపాయలు. నికర విలువ 1064.41 కోట్ల రూపాయలు కాగా 2015-16లో ఆర్జించిన నికర లాభం 160.72 కోట్ల రూపాయలు.

మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ (ఎండిఎల్): జాతి వ్యూహాత్మక అవసరాల కోసం యుద్ధ నౌకలు, జలాంతర్గాములు తయారుచేసే మినీరత్న పిఎస్‌యు ఇది. 1934లో ఏర్పాటైన ఈ కంపెనీని 1960లో జాతీయం చేశారు. అధీకృత మూలధనం 323.72 కోట్ల రూపాయలు కాగా 2106 మార్చి 31 నాటికి పెయిడప్ మూలధనం 249 కోట్ల రూపాయలు. నికర విలువ రూ.2846.23 కోట్లు కాగా 2015-16లో ఆర్జించిన నికరలాభం రూ.2846.23 కోట్లు.

మిశ్రధాతునిగమ్ (మిధాని): దిగుమతి ప్రత్యామ్నాయ వ్యూహం కింద రక్షణ రంగానికి అవసరం అయిన ఖనిజాలు, లోహాలు తయారుచేయడం కోసం ఏర్పాటు చేసిన మిధాని అధీకృత మూలధనం 200 కోట్ల రూపాయలు. జనవరి 31 నాటికి పెయిడప్ మూలధనం 187.34 కోట్ల రూపాయలు. నికరవిలువ రూ.576.56 కోట్లు కాగా 2015-16లో ఆర్జించిన నికరలాభం రూ.118.03 కోట్లు.

దివీస్ విశాఖ యూనిట్ తనిఖీ పూర్తి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విశాఖలోని తమ తయారీ యూనిట్‌ను ఐర్లండ్, స్లోవేనియా ఆరోగ్య ఉత్పత్తుల రెగ్యులేటర్లు తనిఖీ చేయడం విజయవంతంగా పూర్తయిందని, వారు యూనిట్‌పై ఎలాంటి అభ్యంతరాలు ప్రకటించలేదని ఫార్మా సంస్థ దివీస్ లాబ్స్ ప్రకటించింది. గత సోమవారం నుంచి మొదలైన తనిఖీలు శుక్రవారంతో పూర్తయినట్టు పేర్కొంది. గతంలో స్లోవేనియా ఆరోగ్య ఉత్పత్తుల రెగ్యులేటర్ల తనిఖీ సందర్భంగా వ్యక్తం చేసిన అభ్యంతరాలపై ఎలాంటి దిద్దుబాటు చర్యలు/నిరోధక చర్యలు తీసుకున్నారో పరిశీలించేందుకు తాజా తనిఖీలు జరిగినట్టు తెలిపింది. దీనికి తోడు సాధారణ తయారీ విధానాలను కూడా తనిఖీ చేశారని కంపెనీ తెలిపింది. తనిఖీలు విజయవంతంగా పూర్తయ్యాయని, ఎలాంటి తీవ్రమైన అభ్యంతరాలు వెలువడలేదని పేర్కొంది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	29,500	29,540	29,550	28,690	--
క్రితం ముగింపు	29,390	29,400	29,420	28,550	--
22 క్యారెట్లు	28,910	27,400	27,370	28,540	27,300
క్రితం ముగింపు	28,800	27,300	27,320	28,400	27,110
వెండి (కిలో)	39,200	39,400	39,200	37,950	--
క్రితం ముగింపు	38,900	39,000	38,900	37,525	--

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	71.00	గోదావరి	73.00
కరీంనగర్	72.00	విజయవాడ	71.00
వరంగల్	71.00	గుంటూరు	74.00
మహబూబ్‌నగర్	71.00	ఒంగోలు	75.00
కర్నూలు	71.00	చిత్తూరు	79.00
విశాఖపట్నం	61.00	నెల్లూరు	79.00

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.75 నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	313.00	వరంగల్	315.00
విజయవాడ	311.00	చెన్నై	372.00
గోదావరి	311.00	నమక్కల్	360.00
బెంగళూరు	360.00	చిత్తూరు	365.00
విశాఖపట్నం	320.00	ముంబై	363.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)



కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.92	67.16
పౌండ్	76.09	88.24
యూరో	68.78	79.78
ఆస్ట్రేలియా డాలర్	46.12	53.38
బహ్రెయిన్ దినార్	156.93	179.74
కువైట్ దినార్	174.04	217.59
ఒమని రియాల్	153.56	175.73
సౌదీ రియాల్	15.40	18.26
సింగపూర్ డాలర్	42.64	50.52
యుఎఇ దిరమ్	15.76	18.43

చివరి గంట కొనుగోళ్లతో ఊపిరి

- లాభాలతో ముగిసిన సూచీలు



ముంబై: చివరి గంటలో జరిగిన కొనుగోళ్లతో స్టాక్ ఇండెక్స్‌లు శుక్రవారం లాభాలతో ముగిశాయి. ఫార్మా షేర్లలో వత్తిడి యథాతథంగా కొనసాగినా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్, గ్యాస్ రంగాలు ఇండెక్స్‌లకు ఊతం అందించాయి. ఇన్వెస్టర్లు షార్ట్ పొజిషన్లను లిక్విడేట్ చేసుకోవడం, యూరోపియన్ మార్కెట్ల పటిష్ఠత చివరి క్షణంలో రికవరీకి దోహదపడిన అంశాలు. దీంతో ఇండెక్స్‌లు ప్రారంభ నష్టాల నుంచి బయటపడ్డాయి. రిటైల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు మంచి రికవరీ సాధించడం, జిఎస్‌టి కౌన్సిల్ శనివారంనాటి సమావేశంలో వ్యవసాయ సర్వీసుల రేట్లను సవరించవచ్చనే సంకేతాలు ట్రేడర్ల ఆసక్తిని పెంచిందని, మార్కెట్లకు సహాయపడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ మార్కెట్ స్ట్రాటజిస్ట్ ఆనంద్ జేమ్స్ అన్నారు. దీనికి తోడు కొన్ని బ్లూచిప్ కంపెనీలు ప్రకటించిన ఆకర్షణీయ ఫలితాలు కూడా మార్కెట్‌ను ఆకట్టుకున్నాయని పరిశీలకులన్నారు. శుక్రవారం ఉదయం బేరిష్‌గానే ప్రారంభమైన సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 87.53 పాయింట్ల లాభంతో 32,325.41 పాయింట్ల వద్ద క్లోజయింది. నిఫ్టీ 52.75 పాయింట్ల లాభంతో 10066.25 పాయింట్ల వద్ద ముగిసింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 15.53 పాయింట్లు, నిఫ్టీ 51.90 పాయింట్ల లాభంతో ముగిశాయి.

- సెన్సెక్స్ షేర్లలో హీరో మోటోకార్ప్ 3.11 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలవగా కోల్ ఇండియా (3.04 శాతం), టాటా స్టీల్ (2.85 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. రంగాల వారీగా కన్స్యూమర్ డ్యూరబుల్స్ 4.21 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలవగా ఆయిల్, గ్యాస్, మెటల్ విభాగాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.
- ఆకర్షణీయ ఫలితాల కారణంగా పిఎన్‌బి హౌజింగ్ ఫైనాన్స్ 7 శాతం మేరకు లాభపడింది. బిఎస్ఇలో ఈ స్క్రిప్ 7.27 శాతం లాభపడి 1545 రూపాయల వద్ద ముగియగా ఎన్ఎస్ఇలో 6.99 శాతం లాభంతో 1559.90 రూపాయల వద్ద క్లోజయింది.

ఫార్మా షేర్లలో కొనసాగిన ఒత్తిడి

అమెరికన్ ఎఫ్‌డిఏ అభ్యంతరాలు, ధరల ఒత్తిడి ఫార్మా షేర్లపై యథాతథంగా ప్రభావం చూపుతూనే ఉన్నాయి. అగ్రగామి ఫార్మా షేర్లన్నీ నష్టాల్లోనే ముగిశాయి. ప్రధానంగా డాక్టర్ రెడ్డీస్, బయోకాన్‌లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా ఫార్మా స్క్రిప్‌లు ఐదు శాతం పైగా నష్టాలు మూటగట్టుకున్నాయి. బయోకాన్ 4.78 శాతం, డాక్టర్ రెడ్డీస్ 3.76 శాతం, సన్ ఫార్మా అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ కంపెనీ 3.48 శాతం నష్టాలతో అగ్రస్థానంలో నిలిచాయి.

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM 6.65(6.97)1225
ADITYA SPIN. 9(8.96)480
AGRO TECH FO 524.8(512.6)661
AISHWARYA TE 4.25(4.05)3970
ALPHAGEO (I) 878.8(871.45)4014
ALU FLUORIDE 58.5(57)2913
AMAR RAJA BA 805.65(820.1)37412
ANDHRA BANK 56.05(55)387068
ANDHRA CEMEN 9.84(9.58)33768
ANDHRA PETRO 26.95(25.25)43423
ANJANI PORTL 227.9(225.2)253
ASTRA MICRO 132.45(131.25)42147
AUROB.PHARMA 725.2(741.35)260497
AVANTEL LTD 224.1(220.05)9404
AVANTI FEEDS 1782(1786.15)16231
B.N.RATHI SE 36(35)3643
BALAJI AMINE 320.75(318.8)1318
BAMBINO AGRO 180(182.9)467
BARTRONICSIN 15.05(15.25)32511
BHAGIRA.CHEM 171.1(173.6)5938
BHAGYA INL 24(23.7)1898
BHARATFIN 839.75(821.65)150850
BNR UDYOG 37.75(38.5)1852
CAMBRIDGE 72.8(74.25)25
CAT TECHN. .66(.64)1000
CCHHL 14.96(14.53)54245
CCL PRODUCTS 279.05(284.75)4093
CELESTIAL 24.05(24.35)14033
CIL SECURITS 41.25(43.15)1561
COROM INTER 446.65(457.15)173052
CUBEX TUBING 18.45(18.05)1883
CYBERMATE 3.27(3.15)73699
CYIENT 525.75(525.8)1419
DANLAW TECH. 49(50.8)1172
DECAN CEMENT 1104.6(1125)1237
DHAN ROTO SP 22.8(22.7)1000
DIAMONPOWER 25.9(26.15)20383
DIVI'S LAB. 681.6(670.45)155819
DIVYA.GRANIT 99.75(101.8)679
DQ ENT 13.39(13.14)6458
DR.REDDY'S 2244.1(2331.85)105795
EMPEE SUGARS 5.8(5.9)1219
EVEREST ORG. 98(99.55)802
FACOR ALLOYS 4.04(4.05)50964
FIRSTOBJ 15.55(15.85)225
G.R.CABLES .33(.34)1500
GATI LTD. 120.2(116.1)198373
GAYATRI BIO 11.74(11.74)2127
GAYATRI PROJ 170.15(165.35)5566
GENNEX LAB 4.57(4.62)61573
GMR INFRASTR 17.65(17.95)4528829
GODAVARI DRU 39.85(38.3)2108
GOLDST INFRA 79.45(75.7)27615
GOLDSTONE EN 9.92(9.45)21059
GRANULES (I) 131.6(132.45)79056
GVK POWERINF 12.35(12.05)2267065
HBL P SYS 47(47.25)49641
HERITGFOOD 1260.2(1260.4)1242
HINDUSTN BIO .93(.97)2636
I.C.S.A. IND 2.91(2.9)3249
IKF TECHNO .61(.61)113282
INCAP LTD. 48.5(46.2)9489
IPAPPM 310.45(310.7)24338
IVRCL LTD 6.32(5.77)818459
KAKATIYA CEM 370.95(376.6)6405
KALLAM SPG. 27.1(26.85)10789
KARAN WOO-SN .99(1.04)600
KAVERI SEED 697.9(694.25)41618
KCP LTD 101.7(102.25)17790
KERNEX MICRO 35.7(36.65)1708
KNR CONST 208.15(209)600
KREBS BIOCHM 101(99.15)504
LANCO INFRA 1.2(1.26)1641526
LOKESH MACH 83.2(84.05)21517
MADHUCON PRJ 31.8(32.25)14397
MOLD-TEK TEC 50.55(50.1)519
MOSCHIP SEMI 50.6(43.85)393064
MSR INDIA 22.8(22.75)23260
N C L IND. 204.65(204.8)5173
NAGAR.AGRICH 37.05(37.05)15398
NATCO PHARM 949.2(965.2)18976
NCC 87.1(87.95)288698
NEHA INTER. 6.04(6.11)21119
NETTLINX LTD 110.35(111.95)23659
NEULAND LAB. 1425(1443.55)221
NILE LTD. 622.05(614.85)4946
NTL 4.6(4.52)2950
OIL COUNTRY 46.8(45.1)1531
PADMALAYA TE 9(9.47)18951
PALRED 103.7(107.95)2945
PANYAM CEMEN 63.05(62.9)17712
PENNAR STEEL 54.8(55)38618
PFL INFOTECH 5.77(5.77)5699
PHYTOCHEM I. 60.7(59.75)2516
PITTI LAMIN. 54.2(54.35)7131
POKARNA LTD 1285(1282.4)454
PRAJAY ENGS. 9.82(9.63)13487
PREMIER EXPL 454.7(460.3)8032
PRISM CEMENT 118.45(116.95)11364
RAIN 129(129.9)281535
RAJ PACKAGIN 57.25(55.25)17377
RESTILE CER. 5.42(5.51)11897
SAAMYA BIO 1.88(1.88)1000
SAGAR CEM. 824.1(836.45)393
SAMKRG PIST. 289(293.85)7094
SAMPRE NUTRI 44.7(46.85)5533
SANGHI IND. 93.9(91.35)182373
SATVAH.ISPAT 44(44)62598
SAVEN TECHNO 22.8(23)5200
SIBAR AUTO 11.94(11.38)691
SMPL 1.82(2.02)34658
SMS PHARMACE 76.8(76.25)615
SREE RAYALA 130.3(127.2)1833
STEEL EXCH 89.55(88.7)133578
SUJANA INDUS 1.16(1.18)12750
SURANATP 5.14(5.02)6702
SURYACHAKRA 1.63(1.65)52365
SURYAMBA SP 55.9(55.6)1691
SURYAVA SPIN 9.88(9.45)500
SURYLAK.COTT 105.65(105.95)1587
SUVEN LIFE S 168.5(170.05)34002
TAJ GVK HOTL 164.95(165)7515
TANLA 35.1(35.7)69697
TRANSCORP IN 19.8(19)18561
TRANSGENE BI 2.48(2.6)16079
TRANSPORT CO 298.35(301.6)20605
USHER AGRO 7.73(8.13)37099
VICEROY HOTE 18.7(18.6)23847
VIJAY TEXTIL 63.9(63.1)59900
VIMTA LABS 136.3(137.75)3249
VIRAT CRANE 37.15(36.85)1649
VIRINCHI 90.55(88.35)57764
VISAKA IND. 488.3(489.5)4657
VISTA PHARMA 31.15(30.6)28109
VIVIMED LABS 123.15(120.35)93770
VST INDUS. 2908.05(2950)100
WATERBASE 109.55(109.8)76167
XLENERGY 2.05(2.02)5000
YBRANTDIGI 6.8(6.96)59852
ZEN TECH 55.85(55.6)10940
ZENOTECH 51.35(51.7)17834

ఎన్ఎస్ఇ-500 (NSE) షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం

AARTIDRUGS 554(567.4)6636
AARTIIND 919.75(914.55)18534
ABAN 176.95(179.75)767789
ABB 1426.2(1409.85)59896
ABFRL 171.8(174)150364
ABGSHIP 12.7(12.65)21423
ACC 1813.35(1810.6)572886
ADANIENT 138(137.75)2306461
ADANIPORTS 406.65(407.35)2770532
ADANIPOWER 32.9(32.5)4498049
ADANITRANS 123.8(124.4)320231
AEGISCHEM 185.25(187.3)188355
AHLUCONT 280.15(278.35)255318
AIAENG 1437.65(1411.9)7608
AJANTPHARM 1340.55(1338.05)134048
AKZOINDIA 1796(1754.75)7283
ALBK 71.45(71.35)1651897
ALLCARGO 171.65(169.8)103893
ALOKTEXT 3.15(3.25)7720337
AMARAJABAT 805.8(817.65)487344
AMBUJACEM 277.45(272.1)4142004
AMTEKAUTO 26.7(27.1)924358
ANANTRAJ 59.95(59.5)709279
ANDHRABANK 56.1(54.95)4755562
APARINDS 767.25(763.1)9079
APLLTD 531.8(530.5)29472
APOLLOHOSP 1258.1(1267.55)94519
APOLLOTYRE 262.25(270.85)10772073
ARVIND 364.7(363.5)1182507
ASHIANA 185.85(187.25)45056
ASHOKA 179.35(179.65)22358
ASHOKLEY 109.2(108.9)8732032
ASIANPAINT 1157.3(1146.1)529318
ASTRAL 614.75(621.8)58907
ASTRAZEN 909.5(909.65)3469
ATUL 2101.5(2119.6)34974
AUROPHARMA 725.3(741.3)1828990
AVANTIFEED 1781.2(1782.35)90246
AXISBANK 508.1(506)4972811
BAJAJ-AUTO 2874.65(2834.25)257208
BAJAJCORP 408.2(419.2)49166
BAJAJELEC 325.9(328.25)77798
BAJAJFINSV 5308.15(5115.05)268186
BAJAJHIND 15.65(15.5)6765720
BAJAJHLDNG 2416.65(2403.1)19909
BALKRISIND 1590.4(1594.1)85156
BALLARPUR 15.75(16)1375224
BALMLAWRIE 246.55(248.9)111187
BALRAMCHIN 173.7(175.4)2138724
BANKBARODA 158.95(158.2)7121754
BANKINDIA 158.45(154.75)4949392
BASF 1432.85(1451.05)18298
BATAINDIA 631.35(621.5)2409790
BBTC 882(874.05)78308
BEML 1727.65(1687.8)553746
BERGEPAINT 241.35(247)794136
BFUTILITIE 368.15(363.15)216425
BGRENERGY 142.85(143.65)56350
BHARATFIN 840.45(822)1834609
BHARATFORG 1155.45(1162.45)519409
BHARTIARTL 420.9(424.2)2707432
BHEL 137.25(138.65)3390129
BHUSANSTL 68.1(67.35)591904
BIOCON 357(374.85)9593344
BIRLACORPN 957.45(949.85)90775
BLISSGVS 175.95(173.4)336154
BLUEDART 4190(4174.2)5738
BLUESTARCO 676.4(677.5)36975
BOMDYEING 81.5(79.4)1273363
BOSCHLTD 24560.2(24849.55)21218
BPCL 517.9(490)5406360
BRFL 148.15(147.75)51431
BRIGADE 269.1(266.25)47747
BRITANNIA 3917.4(3873.95)96920
CADILAHC 532.9(546.25)859002
CANBK 351.6(347.6)1822179
CANFINHOME 2979(2991.9)126778
CAPF 778.05(764.1)608044
CARERATING 1613.1(1629.55)8147
CASTEXTECH 6.7(6.8)385295
CASTROLIND 396.1(391.75)787623
CCL 280.15(286.25)49617
CCL 288(278.15)50000
CEATLTD 1740.35(1903.65)2772478
CENTRALBK 87.55(86.65)279996
CENTURYPLY 260.75(274.6)456201
CENTURYTEX 1222.45(1178.3)1031269
CERA 2821.9(2875.7)3559
CESC 967.55(962.2)738054
CHAMBLFERT 140.55(138.4)1795170
CHENNPETRO 403.4(410.2)1533228
CHOLAFIN 1180.4(1161.55)171395
CIPLA 568.7(557.15)1004233
CLNINDIA 622.6(635.15)16372
COALINDIA 249.2(241.75)6573068
COLPAL 1073.5(1083.3)569676
CONCOR 1179.6(1179.75)607373
COROMANDEL 447.9(457.4)87943
CORPBANK 48.9(48.9)135543
COX&KINGS 274.25(279.3)165905
CRISIL 1853.9(1843.35)24414
CUB 168.05(170.95)419776
CUMMINSIND 936.6(949.3)466862
CYIENT 527.55(528.35)17463
DABUR 307.3(305.1)3312729
DALMIABHA 2569.55(2615.55)68618
DBCORP 379.9(377.7)39263
DBREALTY 40.35(40.25)758634
DCBBANK 195.1(195.2)1373077
DCMSHRIRAM 395.8(388.5)422828
DEEPAKFERT 358.2(357.4)377476
DELTACORP 165.45(167.3)1892437
DEN 83.3(83.05)50562
DENABANK 33.4(33.3)463701
DHANUKA 734.6(759.55)35588
DHFL 456.7(450.85)1246601
DISHTV 79.3(79.15)3238515
DIVISLAB 682.15(670.05)1211462
DLF 189.8(190.25)5101036
DREDGECORP 626.55(605.55)245956
DRREDDY 2239.55(2323.95)1226639
DYNAMATECH 2364.8(2369.35)3719
ECLERX 1263.85(1271.1)3683
EDELWEISS 225.15(226.2)2870933
EICHERMOT 31637.25(30726.05)47523
EIDPARRY 320(330)489252
EIHOTEL 132.3(132.9)63743
ELECTCAST 29.95(29.35)934842
ELGIEQUIP 227.4(222.75)26871
EMAMILTD 1151.25(1140.9)226478
ENGINERSIN 159.55(159.7)2663389
EROSMEDIA 210(206.9)794991
ESCORTS 671.1(677.4)1002305
ESSDEE 36.55(37.05)17536
ESSELPACK 247.6(246.85)68261
EVEREADY 303.1(305.65)570872
EXIDEIND 215.8(222.15)2462482
FCONSUMER 41.25(39.8)3598756
FDC 176.2(178.8)26362
FEDERALBNK 114.25(113.4)7665047
FINCABLES 482.9(475.65)32824
FINPIPE 585.85(591.5)44831
FLFL 314.05(314.85)219247
FORTIS 166.35(163.3)10217390
FSL 34.15(33.9)3405859
GAIL 377.75(370.55)3198095
GATI 120.1(116.05)1021438
GDL 270.1(270.05)75093
GEPIL 711.25(706.25)15688
GESHIP 386.4(387.95)23434
GET&D 371.65(381.75)208967
GILLETTE 5325.25(5261.55)3394
GLAXO 2425.1(2361.5)15387
GLENMARK 689.3(702.3)786603
GLOBOFFS 36.65(37.4)29084
GMDCLTD 137.5(139.3)435905
GMRINFRA 17.65(17.9)24423845
GODFRYPHLP 1057.75(1056.3)166576
GODREJCP 960.85(970.15)1013646
GODREJIND 649.95(654.45)198620
GODREJPROP 494.4(499.9)114573
GPPL 139.9(140.95)2228130
GRANULES 131.65(132.25)727914
GREAVESCOT 156.15(159.3)134782
GREENPLY 269.8(265.2)246614
GRINDWELL 407.6(417.1)15430
GRUH 503.8(502.15)102957
GSFC 136.25(136.85)2014563
GSKCONS 5479.85(5417.5)4516
GSPL 183.9(187.7)1811517
GUJFLUORO 786.55(779.2)47244
GUJGASLTD 755(748)8070
GULFOILLUB 807(805.35)332229
GULFOILLUB 808.15(446.75)500000
GVKPIL 12.35(12.1)12620351
HATHWAY 32.45(31.95)226637
HAVELLS 492.55(486.15)1640640
HCC 39.5(40.85)8004650
HCL-INSYS 47.2(46.9)939076
HCLTECH 890.65(875.75)570710
HDFC 1731.35(1736.75)5369383
HDFCBANK 1790.25(1779.95)886267
HDFCBANK 1810(1821)130757
HDIL 75.75(83.5)29990157
HEIDELBERG 123.7(127)159213
HEROMOTOCO 3956.55(3838.35)789172
HEXAWARE 252.1(246.5)845354
HFCL 16.9(16.75)3158725
HIMATSEIDE 330.65(333.65)132251
HINDALCO 225.25(220.95)5760887
HINDCOPPER 62.25(62.35)2729465
HINDPETRO 432.6(396.8)14606267
HINDUNILVR 1192.1(1169.9)1116836
HINDZINC 285.9(282.7)1645509
HMT 37.05(36.5)3356
HMVL 269.95(274.4)20735
HONAUT 12542.3(12374.05)488
HOTELEELA 23.3(23.3)598252
HSIL 366.95(357.4)41443
HTMEDIA 86.45(86.8)200512
IBREALEST 247.6(241.4)16858066
IBULHSGFIN 1213.2(1199.75)889549
ICICIBANK 296.25(295.7)10099985
ICRA 3925.7(3817.3)8178
IDBI 57(56.65)1966652
IDEA 92.7(93.25)9274211
IDFC 57.55(56.95)7583139
IFBIND 676.7(692.15)40938
IFCI 26.15(25.9)3481232
IGARASHI 959.35(970.2)5720
IGL 1180.25(1184.45)166937
IIFL 593.8(589.15)70779
IL&FSTRANS 88.7(89.65)331604
INDHOTEL 128(126.9)115369
INDIACEM 198.5(192.45)4482842
INDIANB 304.2(298.6)918545
INDOCO 200.15(200.05)12545
INDUSINDBK 1664.7(1645.2)557065
INEOSSTYRO 1022.15(1026.2)9375
INFRATEL 406.55(403.95)2078958
INFY 983.75(984)2674509
INGERRAND 844.8(833.7)20977
INOXLEISUR 249.4(251.65)50390
INOXWIND 136.85(135.5)383460
INTELLECT 107.6(110.55)279175
IOB 24.55(24.6)551813
IOC 418.95(387.05)15608306
IPAPPM 310.6(310.65)18750
IPCALAB 461.9(467.95)39762
IRB 221.2(220)1318286
ITC 280.75(281.4)11283020
J&KBANK 80.8(80.85)168256
JAGRAN 178.1(178.3)27750
JAICORPLTD 81.5(81.1)475026
JBCHEPHARM 305.15(313.6)55985
JBFIND 195.5(192.3)185745
JCHAC 2033.95(2019.75)2397
JETAIRWAYS 609.4(588.15)1421406
JINDALPOLY 400.7(401.2)49267
JINDALSTEL 138.35(142.1)19765790
JISLJALEQS 102.1(101.6)2899353
JKCEMENT 1012.2(1007.2)11744
JKIL 285.1(289.95)55808
JKLAKSHMI 449.55(454.15)505027
JKTYRE 160.2(163.4)2027925
JMFINANCIL 123.1(123.4)974530
JPASSOCIAT 25.35(25)109200230
JPINFRATEC 20.85(19.9)3919652
JPPOWER 7.2(6.6)23755220
JSWENERGY 68.25(67.05)11525596
JSWHL 1878.25(1903.8)14744
JUBILANT 698.1(715.3)237359
JUBLFOOD 1279.3(1254.8)789359
JUSTDIAL 352.5(356.9)1972940
JYOTHYLAB 384.4(391.55)112455
KALPATPOWR 357.95(351.9)66646
KANSAINER 446.45(451.15)91874
KEC 298.8(303.95)1125482
KESORAMIND 136.75(137.95)208083
KIRLOSENG 400.3(400)59596
KITEX 246.4(257.55)144637
KOLTEPATIL 159.4(159.8)40588
KOTAKBANK 996.2(996.4)1187275
KPIT 124.1(126.1)2087799
KRBL 455.6(448.45)121081
KSCL 697.65(694)570427
KSK 7.85(7.9)470772
KTKBANK 148.7(149.2)2075710
KWALITY 134.15(133.35)2413165
L&TFH 174(170.9)3474367
LAKSHVILAS 177.2(176.95)766367
LAOPALA 505.45(508.4)3015
LAXMIMACH 5834.1(5793.85)3201
LICHSGFIN 684.65(681)1112424
LITL 1.25(1.3)2940881
LT 1175.85(1174.75)1082867
LUPIN 992.8(993.4)4195398
M&M 1418.05(1416.5)2237324
M&MFIN 423.55(395.1)6851961
MAGMA 174.55(172.25)108117
MAHINDCIE 245.05(241.95)63193
MAHLIFE 421.3(422.2)66986
MANAPPURAM 102.8(102.7)3102251
MANPASAND 778.25(788.3)37157
MARICO 324.85(327.8)2128283
MARKSANS 40.35(41.45)1881934
MARUTI 7770.3(7737.4)325021
MAYURUNIQ 355.1(359.55)19316
MCDOWELL-N 2596.1(2611.7)308833
MCLEODRUSS 177.95(177)294675
MERCK 1256.2(1255.85)15188
MHRIL 369.7(379.25)63840
MINDACORP 108.55(103.7)290618
MINDTREE 471.05(465.9)439102
MMTC 58.65(57.8)758147
MOIL 335.5(333.2)111365
MONSANTO 2691.3(2687.05)6636
MOTHERSUMI 336.8(331.05)1122069
MOTILALOFS 1086.15(1085.65)60954
MPHASIS 597.7(601.35)68060
MRF 66361.15(69150.4)47845
MRPL 129.85(128)1870292
MTNL 19.5(19.85)698616
MUTHOOTFIN 461.75(453.9)363852
NATCOPHARM 949.5(968.65)212805
NATIONALUM 69.1(66.5)1887307
NAUKRI 1034.6(998.6)37101
NAVKARCORP 193.4(197.2)25713
NCC 86.95(88.6)2579934
NETWORK18 54.1(53.9)457352
NHPC 30.15(29.85)6282560
NIITTECH 502.8(502.05)270064
NITINFIRE 6(6)592423
NLCINDIA 98.4(99.05)190118
NMDC 125.2(121.3)2776818
NTPC 177.35(172.55)7709552
OBEROIRLTY 397.35(386.6)203985
OFSS 3603.25(3615.75)20869
OIL 284.25(285.25)384852
OMAXE 203.95(203.25)471742
ONGC 166.4(165.7)6316753
ORIENTBANK 138.95(138.1)4287533
ORIENTCEM 155.05(154.2)170989
ORISSAMINE 1822.25(1871.9)9822
PAGEIND 16375.2(16380.7)8289
PARSVNATH 23(21.75)848596
PCJEWELLER 259.4(253.95)2775353
PEL 2940.05(2902.1)176106
PERSISTENT 637.9(634.9)50863
PETRONET 207.55(208.4)2204311
PFC 128.45(126.3)7080822
PFIZER 1800.75(1780.85)4690
PFS 40.15(40.4)587200
PGHH 8195.25(8015.15)1514
PHOENIXLTD 481.35(484.05)27143
PIDILITIND 808.25(806.85)314970
PIIND 735.5(729.15)201174
PNB 151.05(149.3)12895805
POLARIS 233.5(230.05)38269
POWERGRID 224.6(222.95)4486466
PRAJIND 74.8(74.35)202459
PRESTIGE 272.9(273.1)454956
PRISMCEM 118.15(117.45)59460
PTC 117.7(116.95)1062273
PUNJLLOYD 21.35(20.75)4651921
PURVA 77.75(74.65)360795
PVR 1400.2(1374.05)285632
RADICO 145.6(145.3)374684
RAIN 129.25(129.7)859447
RAJESHEXPO 740.15(729.55)372819
RALLIS 244.75(244.3)140768
RAMCOCEM 688.55(688.25)109252
RAMCOSYS 382.1(401.85)238217
RATNAMANI 833.55(836)3867
RAYMOND 769.15(763.6)422385
RCF 104.3(97.5)21596563
RCOM 23.3(23.1)20596221
RDEL 58.2(58.25)1067339
RECLTD 174.15(173.5)3696556
REDINGTON 144.8(145.55)185492
RELAXO 456.95(459.2)16375
RELCAPITAL 744.1(722.7)5219661
RELIANCE 1622.15(1650.1)4247045
RELINFRA 530.45(526.25)1308293
RENUKA 18.85(18.6)6486196
REPCOHOME 767.35(734.4)198528
RIIL 446.4(450.8)147647
RKFORGE 560.45(559.35)17925
ROLTA 56.4(57.1)324287
RPOWER 42.45(42.55)2081079
RTNPOWER 6.25(6.25)2192650
RUCHISOYA 23.15(23.25)342965
SADBHAV 288(288.75)8964
SADBHIN 102.85(103.05)2571
SAIL 61.7(60.75)2915456
SANOFI 4285.15(4219.5)2959
SBIN 305.25(300.55)9615344
SCHAEFFLER 4294.85(4297.8)633
SCHNEIDER 128.5(128.9)76000
SCI 89.1(86.05)2285287
SHARDACROP 450.05(455.9)21959
SHILPAMED 646.45(650.2)22051
SHK 264.9(265.95)53981
SHOPERSTOP 349.15(359.45)68319
SHREECEM 18059.75(18134.65)8786
SHRIRAMCIT 2181.45(2241.85)7994
SIEMENS 1364.5(1379.2)75869
SIMPLEXINF 454.8(462.7)15165
SINTEX 33.6(34.05)16151470
SITINET 25.5(25.5)686710
SJVN 33(32.95)362091
SKFINDIA 1551.55(1579.45)12055
SMLISUZU 982.15(1024.8)75142
SNOWMAN 54.85(53.55)895883
SOBHA 386.35(385.2)1338390
SOMANYCERA 757.3(773.65)6235
SONATSOFTW 160.05(161.9)135972
SOUTHBANK 29.25(28.95)9726742
SPARC 356.45(369.6)373625
SREINFRA 119.65(119.25)1044319
SRF 1516.05(1507.8)92171
SRTRANSFIN 992.15(995.9)570838
STAR 1011.25(1016.05)148645
STCINDIA 167.1(166.55)229368
SUNDARMFIN 1687.85(1658.9)34871
SUNDRMFAST 400.5(398.5)92075
SUNPHARMA 506.4(515.85)7344699
SUNTV 786.3(796.5)508339
SUPREMEIND 1106.1(1100.9)21120
SUVEN 169.1(170.45)85134
SUZLON 17.65(17.75)66624224
SWANENERGY 127.75(130.35)136981
SYMPHONY 1392.65(1372.25)48620
SYNDIBANK 69.55(69.6)2100327
SYNGENE 463.85(469.35)128576
TAKE 150.15(149.6)56906
TATACHEM 606.35(600.15)1222797
TATACOFFEE 127.15(127.7)197975
TATACOMM 641.35(637.65)486257
TATAELXSI 1699.2(1691.5)196777
TATAGLOBAL 166.45(166.65)2298689
TATAMOTORS 435.6(431.45)4166729
TATAMTRDVR 255(253.6)673851
TATAPOWER 80.25(82.65)5298112
TATASPONGE 828.8(813.55)255228
TATASTEEL 575.85(559.3)3363291
TBZ 112.3(106.45)1836203
TCS 2522.8(2489.45)693945
TECHM 409(407.15)1957230
TECHNO 366.3(373.7)15774
TEXRAIL 93(92.25)241177
THERMAX 904.95(908.75)71194
THOMASCOOK 222.4(220.55)220293
TIDEWATER 5781.25(5825.9)1217
TIMKEN 698.65(712.65)8671
TITAN 611.2(558.05)14943128
TNPL 363.9(369.3)174023
TORNTPHARM 1276.25(1254.05)181104
TORNTPOWER 187.25(183.7)3249090
TREEHOUSE 15.9(15.95)44895
TRIDENT 85.9(84.15)663957
TRITURBINE 136.95(139.4)34273
TTKPRESTIG 6389.1(6138.3)12342
TTML 7.45(7.1)3102771
TUBEINVEST 751.3(758.45)33785
TV18BRDCST 38.2(38.65)3093815
TVSMOTOR 599.3(586.7)1478231
TVSSRICHAK 3602.2(3644.9)10146
TVTODAY 239.55(240.85)26149
UBL 815.7(801.8)123891
UCOBANK 32.45(32.75)343142
UFLEX 430.5(428.15)175368
ULTRACEMCO 4081.35(4084.4)171562
UNICHEMLAB 262.9(268.55)24741
UNIONBANK 145.1(143.6)3614231
UNITECH 8.25(7.5)72438645
UPL 887.05(880.75)783711
VAIBHAVGBL 526.2(519.7)3212
VAKRANGEE 448.7(451)689944
VEDL 288.85(279.95)10101816
VIDEOIND 23.05(23.65)1118223
VIJAYABANK 67.7(68.45)848769
VINATIORGA 1051.8(1027.05)63191
VIPIND 194.3(185.95)757462
VOLTAS 541.7(538.3)961460
VRLLOG 343.45(327.4)511628
VSTIND 2901.4(2939.1)1876
VTL 1202.1(1209.8)16355
WABAG 623.15(622.65)72400
WABCOINDIA 5690(5537.05)7696
WELCORP 129.9(126.6)4848550
WELSPUNIND 82.05(83.9)443878
WHIRLPOOL 1158.7(1166.05)35522
WIPRO 289.4(289.1)2548522
WOCKPHARMA 599.75(594.15)624445
WONDERLA 345.55(347.9)15194
YESBANK 1807.95(1785.45)2860985
ZEEL 541.85(539.95)3433629
ZEELEARN 43.85(43.7)275897
ZENSARTECH 784.95(787.9)17414
ZYDUSWELL 885.2(886.1)2450

సన్నాసులు అరుస్తుంటారు



కేశవరం గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు చేస్తోందన్నారు. రైతులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. "వచ్చే ఏడాది గోదావరి జలాలతో లక్ష్మాపూర్ చెరువును నింపుతాం. 365 రోజులూ దీని నిండుగా నీళ్ల ఉంటాయి. లక్ష్మాపూర్ గ్రామంలో లక్ష్మీదేవి తాండవించాలి. గ్రామ రూపురేఖలు మారిపోవాలి" అని ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలంలోని కేశవరం, లక్ష్మాపూర్‌ల్లో శుక్రవారం ఆయన గ్రామసభలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా వీటిని నిర్వహించడం విశేషం. వీటికి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ అధికారులు హాజరయ్యారు. లక్ష్మాపూర్ అభివృద్ధికి రూ.15 కోట్లు; కేశవరం అభివృద్ధికి రూ.12 కోట్లను కేసీఆర్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే జూన్‌నాటికి సాగునీరు అందిస్తాం. కాల్వల పనులు వంటివి పెండింగ్‌లో ఉన్నప్పటికీ, గోదావరి నీటితో 374 చెరువులను నింపుతాం. శివన్నగూడ వద్ద రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నాం. రైతులు వర్షం కోసం ఎదురు చూడకుండా ప్రాజెక్టుల నీటితో పంటలను సకాలంలో సాగు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. మేడ్చల్ నియోజకవర్గంలో 75 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నాం. ఈ ప్రాజెక్టుతో 'నా పొలంలో నీరు పారినట్టుగానే ఇక్కడ కూడా పారాలి. వచ్చే ఏడాది దావత్ చేద్దాం" అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రాప్ కాలనీలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. రైతు సమాఖ్యల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు శ్రీకారం చుడుతున్నామని, మద్దతు ధర కంటే అధికంగానే ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులను సంఘటితం చేస్తున్నామని, వారి బాగోగులను ఈ సమాఖ్యలే చూసుకుంటాయని తెలిపారు. వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు పెట్టుబడి కోసం రూ.8 వేలు ఇస్తామన్నారు. మూడు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన 24 గంటల విద్యుత్తు కార్యక్రమం విజయవంతమైందని, దీనిని త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నామని వెల్లడించారు. రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను బంద్ చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు.



హరితహారాన్ని ప్రజల కార్యక్రమంగా భావించి, విరివిగా మొక్కలు నాటి, సంరక్షించాలని సీఎం కేసీఆర్ కోరారు. లక్ష్మాపూర్‌లో ప్రతి ఇంటికి ఆరు మొక్కలను నాటి సంరక్షిస్తే.. ప్రతి ఇంటికి రెండు పాడి పశువులను ఉచితంగా ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "నేను రెండేళ్ల తర్వాత వచ్చి మొక్కలను చూస్తాను. అన్నిటినీ సంరక్షించినట్లయితే, మీకు ఇష్టమైన పశువులను కొనుగోలు చేసుకోవచ్చు" అని స్పష్టం చేశారు.

మీలో ఒకడిని!

'స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు మీలో ఒకడిగా మీ ముందుకు వచ్చాను' అని సీఎం కేసీఆర్ కేశవరం, లక్ష్మాపూర్ ప్రజలతో అన్నారు. ఇరు గ్రామాల్లో సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పల్లెల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, వైకుంఠ ధామం, స్మృతి వనాలు, డంపింగ్ యార్డులు, విద్యుత్ స్తంభాలు, మార్కెట్ యార్డులు, దోబీ ఘాట్‌లు, హరితహారం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరువంటి అంశాలపై ఆరా తీశారు. రెండు గ్రామాల్లోనూ 27 కోట్ల పనులకు ఒక్క రోజులోనే మంజూరు జీవోలు ఇస్తామని, ఆరు నెలల్లోగా పూర్తి చేయాలన్నారు. కేశవరంలో 100, లక్ష్మాపూర్‌లో మరో 100 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించనున్నట్టు హామీ ఇచ్చారు.



కనుమరుగవుతామనే భయంతోనే దీక్షలు

కరీంనగర్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ రాజకీయంగా కనుమరుగవుతుందనే భయంతోనే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిరశన దీక్షకు సిద్ధమయ్యారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత ప్రతి పాత జిల్లా కేంద్రంలో ఒక వైద్య కళాశాల, ఆస్పత్రి ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, మొదటి దశలో మహబూబ్‌నగర్, రెండో దశలో సిద్దిపేటలో వైద్యకళాశాలలు మంజూరు చేశారని తెలిపారు. 2013లో కరీంనగర్‌లో వైద్యకళాశాల కావాలని కోరగా ఎంసీఐ బృందం పరిశీలించి ఇక్కడ వయొబిలిటీ లేదని నివేదిక ఇచ్చిందని చెప్పారు. అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వైద్యకళాశాల ప్రతిపాదనను తిరస్కరించారని తెలిపారు. అప్పుడే ఆందోళన చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దీక్షలకు దిగడం సమంజసం కాదన్నారు. కరీంనగర్ పాత ఆస్పత్రి స్థలంలోనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని చెప్పారు.

ఆ లారీ కాంగ్రెస్ నేతదే: కర్నె

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నేతల వ్యవహారశైలి అజ్ఞానానికి పరాకాష్ఠగా ఉందని, అనుకోకుండా జరిగిన ప్రమాదాలను కూడా దళితులతో ముడిపెడుతున్నారని టీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆరోపించారు.పోతుగల్లులో ఇసుక లారీ ఢీకొట్టి దళితుడి ప్రమాదానికి కారణమైన లారీ యజమాని, డ్రైవర్ కాంగ్రెస్ నేతలేనని చెప్పారు. శుక్రవారం విప్ బోడకుంటి వెంకటేశ్వర్లుతో కలిసి టీఆర్‌ఎస్‌ఎల్పీలో విలేకరులతో మాట్లాడారు. ప్రాణంలేని లారీ, దానిని నడిపే డ్రైవర్ ప్రమాదానికి గురవుతోంది దళితుడా.. కాదా అని నిర్ధారించుకుని యాక్సిడెంట్ చేస్తారా? అని ప్రశ్నించారు.

ఈ పౌరుషం ఆనాడేది?

వాస్తవ పరిస్థితులను ముఖ్యమంత్రి బయటపెట్టారు.. అర్థం చేసుకోకుండా అవాకులు, చవాకులు పేలుతారా?

ప్రాణాన్ని సైతం లెక్క చేయని కేసీఆర్‌పై విమర్శలా!.. తెలంగాణ బాగుపడకుండా కాంగ్రెస్ నేతల అడ్డంకులు

ప్రాజెక్టులను అడ్డుకుంటే ఆత్మహత్యలు పెరుగుతాయి.. చేతులెత్తి మొక్కుతున్నా.. కేసులు ఉపసంహరించుకోండి

- కాంగ్రెస్ కుట్రలను ఆధారాలతో గాంధీభవన్‌కు పంపిస్తా
- మీకు మీరే ఆత్మవిమర్శ చేసుకోండి
- కాంగ్రెస్ నేతలు వేసిన కేసులపై పుస్తకం రాస్తా
- ఎవరేమిటో వచ్చే ఎన్నికల్లో తేలుతుంది: హరీశ్



సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం పిట్టలవాడలో నిర్మించిన 20డబుల్ బెడ్‌రూం ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వివేక్

సిద్దిపేట, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను, సీఎం కేసీఆర్ బాధను, ఆవేదనను ప్రతిపక్షాలు అర్థం చేసుకోలేకపోవడం దురదృష్టకరమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ బయటపెట్టిన విషయాలపై ఆత్మవిమర్శ చేసుకోకుండా అవాకులు, చెవాకులు పేలడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ పౌరుషం ఏమైందని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.. సీఎం వాస్తవాలు మాట్లాడితే జీర్ణించుకోలేక ఒకరి తర్వాత ఒకరు స్పందించారని, కాంగ్రెస్ నాయకులకు బాగా రోషం వచ్చిందని దుయ్యబట్టారు. ఇదే రోషం ఆ పార్టీ అధికారంలో ఉన్నపుడు వచ్చి ఉంటే తెలంగాణకు మేలు జరిగేదని చెప్పారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనని ఆనాడు కిరణ్‌కుమార్ రెడ్డి అన్నపుడు ఈ రోషం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులను పక్కనబెట్టి మూడో పంట కోసం ఆంధ్రా ప్రాజెక్టులను కడుతుంటే ఈ స్పందన ఏమైందన్నారు.

ప్రజల కన్నీళ్లకు కాంగ్రెస్సే కారణం..

'తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నపుడు కాంగ్రెస్ వాళ్ల నోళ్లు ఎందుకు మూగబోయాయి? నిండు సభలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలంగాణను అవమానించినపుడు ఎక్కడికి పోయారు? వచ్చిన తెలంగాణను తిరిగి వాపసు తీసుకుంటే రాజీనామాకు కలిసి రావాలని కోరినా పారిపోయిన కాంగ్రెస్ వాళ్లకు ఈనాడు మాట్లాడే హక్కు లేదు. ఇవాళ తెలంగాణ ప్రజలు, రైతుల కష్టాలకు, కన్నీళ్లకు కాంగ్రెస్ పార్టీయే కారణం' అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఐదుగురు కాంగ్రెస్ నాయకులు వారి పేర్లతోనే కోర్టులు కేసులు వేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో కళాభారతి కట్టవద్దని, అంబేద్కర్ విగ్రహం వద్దని, అమరుల స్తూపం నిర్మించకుండా, రోడ్లు వెడల్పు చేయకుండా, హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన జరగకుండా కేసులు వేసిందెవరో ఆధారాలతో సహా గాంధీభవన్‌కు పంపిస్తానని అన్నారు.

కాంగ్రెస్ వైఖరి వల్లే రైతుల ఆత్మహత్యలు..

పది రోజులు వర్షం పడకుంటే రాష్ట్రమంతటా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు రావద్దనే శరవేగంగా ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. అయితే ప్రాజెక్టులు కడితే తెలంగాణ సస్యశామలమై కేసీఆర్‌కు, ప్రభుత్వానికి ఎక్కడ పేరు వస్తుందోనని భయపడి కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కోర్టుల్లో కేసులు వేయించి నీళ్ల రాకుండా పరోక్షంగా రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారని ఆరోపించారు. ఈ రెండు నెలల్లోనే 210 టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలో కలిసిందని చెప్పారు. నాడు తెలంగాణ ప్రజల కష్టాలను చూసి ఉద్యమాన్ని భుజానికెత్తుకున్న కేసీఆర్‌పై, టీఆర్‌ఎస్ నేతలపై వేధింపులకు పాల్పడ్డవాళ్లు కాంగ్రెస్ నాయకులు కాదా? అని ప్రశ్నించారు. నాడు పులిచింతల ప్రాజెక్టును జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గరుండి కట్టించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. చేతులెత్తి ప్రార్థిస్తున్నా.. పెద్దమనుసుతో ఆలోచించి కేసులు ఉపసంహరించుకోవాలి.' అని హరీశ్‌రావు అన్నారు. కేసులు పెండింగ్‌లో ఉంటే అనుకున్న పనులు సకాలంలో కావని చెప్పారు. 'తెలంగాణ ప్రజలపై కక్షగట్టవద్దు. మాపై ఉన్న కోపాన్ని ప్రజల మీద చూపించే ప్రయత్నం చేయవద్దు. ప్రజలు అసహ్యించుకునే రాజకీయాలను కాంగ్రెస్ నాయకులు ఇకనైనా మానుకోవాలి.' అని అన్నారు. కోర్టుల్లో కాంగ్రెస్ వేసిన కేసులపై పుస్తకం రాస్తానన్నారు.



తెలంగాణ వస్తే ఏమొస్తుందన్నరు

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వడం లేదని, వాళ్ల మాటలకు కాలం చెల్లిందని రాష్ట్ర గృహనిర్మాణ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం మందపల్లిలోని పిట్టలవాడలోని గుడిసెల్లో ఉన్నవాళ్లకు 20 డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించారు. వీటిని భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో కలిసి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. కాగా గుడిసెలు, గుడారాల్లో జీవిస్తున్న వాళ్లకు, అద్దెకుంటున్న నిరుపేదల ఆత్మగౌరవం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్‌రూం పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఎవరైనా డబుల్ ఇళ్లను అమ్ముకున్నా, కొనుగోలు చేసినా, అద్దెకిచ్చినా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

రాహుల్‌పై దాడి అమానుషం



బీజేపీ దుండగులే ఈ పని చేశారు

- పెట్రేగుతున్న విచ్ఛిన్నకర శక్తులు
- నాడు మహాత్ముడిని చంపింది వీరే
- ఇందిర, రాజీవ్‌నూ పొట్టనబెట్టుకున్నారు
- దాడులకు కాంగ్రెస్ భయపడే ప్రసక్తే లేదు
- బీజేపీని ఎదుర్కొంటాం: జానా, భట్టి
- మోదీ పాలనకు పరాకాష్ఠ: ఉత్తమ్

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): దేశంలో మతతత్వ, ఛాందసవాద, విచ్ఛిన్నకర శక్తులు పెట్రేగిపోతున్నాయనీ, దేశం కోసం, బడుగు, దళిత, బలహీన వర్గాల కోసం పనిచేసే నేతల ప్రాణాలను పొట్టనబెట్టుకుంటున్నాయని సీఎల్పీ నేత జానారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై గుజరాత్‌లో శుక్రవారం దాడి జరిగిన విషయాన్ని తెలుసుకొని వారు హుటాహుటిన గాంధీభవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ దుండగులు తమ నేతపై దాడి చేశారంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో కూడా ఇలాంటి దాడులే జరిగాయని పేర్కొన్నారు. ప్రతిపక్షానికి స్థానం లేకుండా చేసే నియంతృత్వ పాలనలో భాగంగానే ఇది జరిగిందని అన్నారు. తనపై దాడి జరిగినా రాహుల్ గాంధీ వెనుకాడకుండా బాధితుల్ని పరామర్శించారని, ఆయనకు టీపీసీసీ అండగా ఉండడమే కాకుండా, ఆయన స్ఫూర్తితో బీజేపీ ఆగడాలను ఎదుర్కొంటామని తెలిపారు. ఇందుకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మాగాంధీని సామ్రాజ్యవాద శక్తులు కూడా ఏమనలేదని, కానీ స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే మతతత్వ విచ్ఛిన్నకర శక్తులు పొట్టనబెట్టుకున్నాయని అన్నారు. ఇందిరాగాంధీని, రాజీవ్‌గాంధీని ఇవే శక్తులు పొట్టనబెట్టుకున్నాయని, నేడు రాహుల్ గాంధీపై కూడా ఇలాంటి శక్తులే దాడి చేశాయని పేర్కొన్నారు. కాగా రాహుల్‌పై దాడి మోదీ అప్రజాస్వామిక పాలనకు పరాకాష్ఠ అని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను పరామర్శించేందుకు వెళ్తున్న రాహుల్‌పై దాడికి దిగడం అమానుషమని అన్నారు. ఈ ఘటనకు ప్రధాని బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా రాహుల్‌పై దాడి మోడీ మార్క్ ప్రజాస్వామ్యానికి చిహ్నమని పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈ దాడి రాహుల్‌పై కాదని, ఇది భారత ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారం లేని చేపపిల్లల తిరస్కరణ

- 8 రిజర్వాయర్లలో రొయ్యల పెంపకం: కేబినెట్ సబ్‌కమిటీ

హైదరాబాద్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): చేప పిల్లల పంపిణీ సందర్భంగా నిబంధనల ప్రకారం లేని చేప పిల్లలను కచ్చితంగా తిరస్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించామని పశు సంవర్ధక, మత్స్యశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. రొయ్యల సాగును 8 రిజర్వాయర్లలో ప్రయోగాత్మకంగా చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించిందన్నారు. రాష్ట్రంలో గొర్రెలు, చేపల అభివృద్ధిపై తలసాని అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం నాడిక్కడ సమావేశమైంది. ఉపసంఘం సభ్యులైన మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, జోగురామన్న, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేశ్‌చందా, మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ, పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్రంలోని 77 రిజర్వాయర్లు, 19,465 గ్రామ పంచాయతీ చెరువులు, 4,467 ప్రభుత్వ చెరువుల్లో 70 కోట్ల చేప పిల్లలను ఉదయం 8 నుంచి 11 గంటల మధ్యలో విడుదల చేస్తామన్నారు. రిజర్వాయర్ల వద్ద అవగాహనా సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. చేప పిల్లల విడుదల సమయంలో మత్స్య సొసైటీల సభ్యులు ఉండేలా చూడాలని, కార్యక్రమాన్ని వీడియో తీయాలని ఆదేశించామన్నారు. చేప పిల్లల విడుదల పర్యవేక్షణకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించామని, జిల్లాకు ఓ డాటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించామన్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో చేపల మార్కెట్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందన్నారు. గొర్రెల పెంపకం దార్లకు మాదిరిగానే మత్స్యకార సొసైటీల్లోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. వారం రోజుల్లో వంద సంచార పశువైద్య వాహనాలను సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సంచార పశువైద్య వాహనాల సేవలను 1962 టోల్‌ఫ్రీ ద్వారా అందుబాటులోకి తెస్తామన్నారు. శుక్రవారం నాటికి 41,139 యూనిట్ల గొర్రెల సరఫరా జరిగిందన్నారు.



సచివాలయంలో కేబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రులు తలసాని, పోచారం, ఈటల, జోగు, జగదీశ్ తదితరులు

విపక్షవాణి

కేటీఆర్ నేతృత్వంలో మాఫియా: మావోయిస్టులు

సిరిసిల్ల, హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామీణుల జీవ ధాతువులైన గుట్టలు, ఇసుకను తరలించే అతిపెద్ద మాఫియాను సీఎం కేసీఆర్ కొడుకు, మంత్రి కేటీఆర్ నడుపుతున్నాడని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ విమర్శించారు. ప్రధానంగా కరీంనగర్, వరంగల్‌లో ఉన్న గుట్టలను.. గోదావరిలో ఉన్న ఇసుకను తవ్వి తరలించి వేల కోట్ల వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు కేటీఆర్ ఆధ్వర్యంలోనే కొందరు ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులు ఈ దందాను నడుపుతున్నారన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇసుక మాఫియాను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న ప్రజలను బెదిరింపులకు గురి చేయడం.. యాక్సిడెంట్ చేసి హత్యలకు పాల్పడటం.. కేసులు పెట్టి జైళ్లలో బంధించడం లాంటి చర్యలన్నీ మంత్రి కేటీఆర్ ఆదేశాలతోనే జరుగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్‌లకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

కేసీఆర్ ఓ పిచ్చి తుగ్లక్: పొన్నం ప్రభాకర్



మల్యాల/కరీంనగర్/హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'కేసీఆర్ ఓ పిచ్చి తుగ్లక్. ఆయనకు పిచ్చి పట్టింది' అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. పాత కేసీఆర్‌ను అవుతానని పదే పదే చెబుతున్నారని, అంటే.. గల్ఫ్ ఏజెంట్‌గా మారి దొంగ పాస్‌పోర్టులతో ప్రజలను మోసం చేస్తారా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు కోసం శనివారం నుంచి తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కొండగట్టులోని ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. సీఎం దగ్గర మాట్లాడే దమ్ములేని ఈటల రాజేందర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా నిరశన దీక్షకు పొన్నం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నా పోలీసులు ఇప్పటికీ దీక్షకు అనుమతి ఇవ్వలేదు. దీంతో కరీంనగర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. సిరిసిల్లలో దళితులపై దాడిని కాంగ్రెస్ ప్రశ్నిస్తే సీఎం కేసీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని పీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్ అన్నారు.

ప్రజలు నవ్వుకుంటున్నారు: మర్రి శశిధర్‌రెడ్డి

రాష్ట్రమంతా పర్యటించి ప్రతిపక్షాల బండారం బయటపెడతానన్న సీఎం కేసీఆర్ ప్రకటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కోర్టులను ఆశ్రయించైనా అడ్డుకుంటామని తేల్చిచెప్పారు.

తప్పిదాలు కొనసాగిస్తున్న కేసీఆర్: లక్ష్మణ్



హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించకుండా ఉమ్మడి రాష్ట్ర పాలకులు చేసిన తప్పిదాలను సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలన్న డిమాండ్‌తో బీజేపీ ఆధ్వర్యంలో పల్లెల నుంచి పెద్దఎత్తున ఉద్యమాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. శుక్రవారం పార్టీ నేతలు జి.ప్రేమేందర్‌రెడ్డి, సుభాష్, సుధాకరశర్మలతో కలిసి లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటకలోని తెలంగాణ భూభాగాల్లో అక్కడి ప్రభుత్వాలు విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయని గుర్తుచేశారు. సెప్టెంబను 17న హైదరాబాద్‌లో భారీ బహిరంగసభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

సిరిసిల్ల ఎస్పీపై డీఎస్పీకి ఫిర్యాదు



కోల దేవయ్య

వేములవాడ ఆగస్టు 4: తన కుమారుడిని, మరికొందరిని చిత్రహింసలు పెట్టి, కులం పేరిట దూషించారని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి, సీసీఎస్ ఎస్సై రవీందర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తంగళ్లపల్లి మండలం నేరెళ్లకు చెందిన కోల దేవయ్య వేములవాడ డీఎస్పీ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్పీ, సీసీఎస్ ఎస్ఐతోపాటు తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యాధికారిపై చర్య తీసుకోవాలని కోరారు. కాగా ఫిర్యాదులోని అంశాలపై దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. అయితే దీనిపై పోలీసు అధికారులు న్యాయ సలహా కోసం నిపుణులను సంప్రదించినట్లు సమాచారం.

మాఫియాల ఏజెంట్‌గా సర్కారు: టీ మాస్

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం అన్నిరకాల మాఫియాలకు ఏజెంట్‌గా పని చేస్తోందని తెలంగాణ సామాజిక సంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) నేతలు ఆరోపించారు. దళితులు, మహిళలు, ప్రజా సంఘాలతోపాటు వామపక్షాల నేతలను అవమానపరిచేలా ప్రెస్‌మీట్‌లో సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారని నిరసన వ్యక్తం చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం టీమాస్ నేతలు వరవరరావు, విమలక్క, ప్రొఫెసర్ లక్ష్మణ్, తమ్మినేని వీరభద్రం తదితరులు విలేకరులతో మాట్లాడారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి పోలీసుల పనితీరుపై నియంత్రణ లేదన్నారు. సిద్దిపేట జిల్లా తాళ్లపల్లిలో పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్న ప్రజా ఉద్యమ కార్యకర్తల ఆచూకీ తెలపాలని డిమాండ్ చేశారు. కాగా, హిమాన్షు మోటార్స్ విషయంలో కేటీఆర్.. తప్పును ఒప్పుకొని మంత్రి పదవికి రాజీనామా చేయాలని తమ్మినేని అన్నారు.



నేరెళ్లలో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న టీడీపీ నేతలు

ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులే

- నిజం కాకపోతే 48 గంటల్లో నాపై కేసులు పెట్టండి: రేవంత్

సిరిసిల్ల/సుభాష్‌నగర్ (కరీంనగర్), ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల ఇసుక మాఫియా బినామీలంతా సీఎం కేసీఆర్ బంధువులేనని టీడీపీ-టీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ బంధువులు రాజేందర్‌రావు, ప్రవీణ్‌రావు, రంగారావు, సంతోష్‌రావులకే ఇసుక కాంట్రాక్టులు ఇచ్చారని అన్నారు. తన ఆరోపణలు తప్పయితే తనపై కేసు పెట్టి జైల్లో పెట్టాలని అన్నారు. శుక్రవారం నేరెళ్ల వద్ద ఇసుక లారీలు ఢీకొని మృతి చెందినవారి కుటుంబాలను, జైలు నుంచి బెయిల్‌పై విడుదలై వేములవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను టీడీపీ-టీఎస్ నేతలు పరామర్శించారు. ఈ బృందంలో రేవంత్‌రెడ్డితోపాటు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, మోత్కుపల్లి నర్సింహులు, పెద్దిరెడ్డి, విజయరమణారావు, నరేందర్‌రెడ్డి, తెలుగు మహిళ అధ్యక్షురాలు శోభారాణి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణంలేని ఇసుక లారీలకు ఉన్న విలువ ఆడబిడ్డల భర్తలకు లేదా? అని ప్రశ్నించారు. ఆగస్టు 15లోగా పేదలను కేటీఆర్ పరామర్శించి అక్రమ కేసులు ఎత్తివేయకుంటే నేరెళ్లను ముట్టడిస్తామన్నారు. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం కరీంనగర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని టీడీపీ నేతలు సందర్శించి సంఘీభావం తెలిపారు.

నీళ్లు లేవు..కన్నీళ్లే!



నిజామాబాద్ జిల్లా బడా భీమ్‌గల్‌లో ఎండుతున్న పంట పొలాలు

(మొదటి పేజీ తరువాయి)

మంది వరి, పత్తి, కంది, మొక్కజొన్న, సోయా తదితర పంటలు సాగు చేస్తే.. మరికొంతమంది నార్లు పోసి ఉంచారు. కానీ, ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా చినుకు జాడ లేదు. ముందుగా మురిపించిన వరుణుడు ఇప్పుడు ముఖం చాటేశాడు. చెరువులు, కుంటల్లోకి చుక్క నీరు రాలేదు. వర్షాలతో పచ్చబడాల్సిన పొలాలు పండుబారుతున్నాయి. క్షణం తీరిక లేకుండా ఉండాల్సిన అన్నదాత దీనంగా మేఘం కేసి చూస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే 'ఆంధ్రజ్యోతి బృందం' రాష్ట్రవ్యాప్తంగా పంటల పరిస్థితిని పరిశీలించింది. వరి భూములు బీటలు వారితే.. మొక్కజొన్న వాడిపోతోంది. పత్తి పంట ఎండిపోతోంది. సోయాబీన్, ఆముదం, కూరగాయలు తదితర ఇతర పంటలదీ ఇదే పరిస్థితి. అత్యధిక మండలాల్లో వేసిన నారు వేసినట్లే ఎండిపోయింది. మిగిలిన పంటలను కాపాడుకోవడానికి రైతన్నలు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లా బడా భీమ్‌గల్ గ్రామంలో 400 మంది రైతులు ఏటా వర్షాకాలంలో 800 ఎకరాల పైగా సాగు చేస్తారు. మొత్తం బోర్ల కిందనే పంట వేయడం వల్ల ఈసారి వర్షాలు పడక ప్రస్తుతం ఎండిపోయే దశలో ఉన్నాయి. కొంతమంది పొలాలు పూర్తిగా ఎండిపోయాయి కూడా. వరి కోసం ఎకరాకు ఆరు నుంచి పది వేల వరకూ ఖర్చు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.

ఆశ్లేష ఆశీర్వదించేనా..!?

శ్రావణ మాసం వచ్చిందంటే వర్షాకాలం వచ్చేసినట్లే. ఆకాశం ముసురు పట్టి, వర్షాలు కురుస్తూ వాతావరణం చల్ల చల్లగా ఉంటుంది. కానీ, ఇప్పుడు వేసవి మాదిరిగా ఎండలు ఈడ్చికొడుతుండడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. భూములు బీటలు వారుతున్నాయి. నిజానికి, ఆరుద్ర కురిస్తే ఆరు కార్తెలు కురుస్తాయని, ఆరుద్రలో అడ్డెడు చల్లితే, పుటెడు పండుతాయని సామెత. ఆ ఆశతోనే జూన్‌లో కురిసిన వర్షాలకు చాలామంది రైతన్నలు సాగు చేశారు. ప్రారంభంలో కురిసిన వర్షాలకు మెట్ట పొలాల్లో జొన్న, మొక్కజొన్న, కంది, ఆముదం, పెసర, మినుములు విత్తారు. కానీ, పునర్వసు, పుష్యమి కార్తెలు వర్షిస్తే, పూరేడు పిట్ట అడుగైనా తడవదు అన్నట్లే, చుక్క నీరు లేదు. మొక్కలు ఎదిగే సమయంలో వర్షాలు ముఖం చాటేశాయి. ఎండ తీవ్రతకు పంటలు తలలు నేలకు వాలేశాయి. ఇక అన్నదాతల ఆశ అంతా ఆశ్లేష కార్తెపైనే. గురువారం నుంచి ప్రారంభమైన ఆశ్లేష కార్తెలో ఊడ్పు ఆరింతలు అవుతుందని, ముసలెద్దు కూడా రంకె వేస్తుందని అంటారు. అందుకే, రైతన్నలు ఆశ్లేష ఆశీర్వదించాలని కోరుతున్నారు. వరుణుడు కరుణిస్తే తప్ప పంటలు దక్కవని రైతన్నలు ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు.

పెట్టుబడులు వస్తాయో లేదో!

వర్షాభావ పరిస్థితితో పెట్టుబడులు ఎలా వస్తాయో అర్థం కావడం లేదు. మూడెకరాల్లో పత్తి, నాలుగెకరాల్లో వరి వేశాను. పత్తి పెట్టుబడులకు 45 వేలు, వరికి రూ.75 వేల వరకూ అయింది. వర్షాలు లేక పత్తి వడలిపోతోంది. బావుల్లో రోజురోజుకు నీరు తగ్గిపోతోంది. ఏం చేయాలో అర్థం కావడం లేదు. పక్క రైతుల మొక్కజొన్నకు నీరు లేక నష్టం వాటిల్లుతోంది. వర్షాలు కురిస్తేనే పంటలు పండి రైతులు బాగుపడతారు.

బోడ లక్ష్మారెడ్డి, ముస్కానిపేట, సిరిసిల్ల జిల్లా

సగానికి సగమే!

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల్లో 4.15 లక్షల హెక్టార్లను సాగు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 50 శాతం మాత్రమే పంటలను సాగు చేశారు. 63,463 హెక్టార్లలోనే నాట్లు పూర్తయ్యాయి. ఇక, వనపర్తి జిల్లాలోని జూరాల రిజర్వాయర్ కింద ఖరీఫ్‌లో సాధారణంగా 61,435 ఎకరాల్లో వరి సాగవ్వాల్సి ఉంది. కానీ, ఈసారి కేవలం 10,681 ఎకరాల్లోనే సాగు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో కేవలం 40 శాతమే ఖరీఫ్ సాగు అయిందని వ్యవసాయాధికారులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో 24,890 ఎకరాలకుగాను ఇప్పటి వరకూ 6,390 ఎకరాల్లోనే వివిధ పంటలు సాగయ్యాయి. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి. పంటల సాగు విస్తీర్ణమే సగానికి సగం పడిపోతే, ఇక వర్షపాతం సాధారణంలో సగం కూడా నమోదు కాలేదు. జూన్‌లో మురిపించిన వాన జూలైలో ముఖం చాటేసింది. నిజామాబాద్ జిల్లాలో గత ఏడాది 1272 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకూ పడిన వర్షం 461 మి.మీ. మాత్రమే. వర్షాలు లేక తొలిగా వేసిన పంటలు తల వాల్చేస్తున్నాయి. నారాయణఖేడ్ ప్రాంతంలోని ఆరు మండలాల్లో 20 శాతం పంటలు ఎండు ముఖం పట్టాయి. కుమ్రం భీం జిల్లా కెరమెరి మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 20 రోజుల నుంచి సాధారణ వర్షపాతం కూడా లేకపోవడంతో పత్తి మొక్కలన్నీ ఎండిపోతున్నాయి. పంటలను రక్షించుకునేందుకు ఇక్కడి రైతులు బిందెలు, బకెట్లతో మొక్కలకు నీరు పోస్తున్నారు. మండలంలోని గోయగాంకు చెందిన రైతు ఆదె బాపూజీకి ఉన్న పది ఎకరాల పత్తి పంట అంతా ఎండిపోయే దశకు చేరుకుంది. మొక్కజొన్న వేసిన పంటలు సగం పోయినట్లేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 4000 ఎకరాల్లో పెసర పంట ఎండిపోతే, 400 ఎకరాల్లో మొక్కజొన్న ఎండిపోయింది. వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లికి చెందిన పెండ్లి తిరుపతి 3 ఎకరాల పత్తి, ఎకరం పసుపు వేశాడు. వారం కిందటి వరకు బావిలో సమృద్ధిగా నీరు లభించేది. ఇప్పుడు 3 గంటలు మించడం లేదు. రోజూ మూడు గంటల నీటిని పత్తి చేనుకు అందిస్తుండగా, ఇప్పటి వరకు ఎకరం పారింది. ఇంకా 2 ఎకరాల పత్తి, ఎకరం పసుపునకు నీరు అవసరం. పొడిగా మారిన దుక్కిలో నీరు ఇంకి ముందుకు కదలడం లేదని తిరుపతి వాపోయాడు. చాలామంది రైతులది ఇప్పుడు ఇదే పరిస్థితి. ఒక్క భారీ వర్షం పడితే పత్తికి మళ్లీ జీవం వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఒకవేళ, వారం రోజుల్లో మేఘం ఒక్కసారి కురవకపోతే, కరువు కరాళ నృత్యం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మహబూబాబాద్ జిల్లా ఈదులపూసపల్లి శివారు గుర్రాలగుట్ట వద్ద వడలిపోయిన పత్తి



జొన్న, మొక్కజొన్న పోయినట్లే!

నాకున్న మూడున్నర ఎకరాల్లో మొక్కజొన్న, జొన్న, వరి, అల్లం పంటలను వేసుకున్నా. బోరులో నీళ్లు లేవు. భూగర్భ జలాలు అడుగంటి బొట్టు బొట్టుగా వస్తున్నాయి. వర్షాలు లేక మొక్కజొన్న పూర్తిగా ఎండిపోయింది. వరి, జొన్నల మీద కూడా ఆశ లేదు. బోరు నుంచి బొట్టు బొట్టుగా వస్తున్న నీటితో అల్లం పంటనైనా కాపాడుకోవాలని కష్టపడుతున్నా. మరో రెండు రోజులు ఇలాగే ఎండలు కొడితే వచ్చే నీరు కూడా రాదు. ఇప్పటి వరకూ రూ.60 వేల వరకు పెట్టుబడి పెట్టాను. బ్యాంకులో తీసుకున్న అప్పు అలాగే ఉండిపోయేలా ఉంది.

మహిపాల్, రైతు, మదన్‌పల్లి, వికారాబాద్ జిల్లా





ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలో ఎండిపోయిన వరినారు

వర్షాభావం ప్రభావం ఉందా?

- పంటలు కాపాడేందుకు మార్గాలేమిటి?
- ప్రత్యామ్నాయ ప్రణాళిక అవసరమా?
- ఎల్లుండి డీఏవోలతో వ్యవసాయ శాఖ భేటీ

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొనసాగుతున్న వర్షాభావ పరిస్థితులు పంటల దిగుబడిపై ఎంత మేరకు ప్రభావం చూపనున్నాయి? ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అవసరం ఉందా ? అన్న అంశాలపై చర్చించడానికి అన్ని జిల్లాల వ్యవసాయ అధికారుల(డీఏవోలు)తో వ్యవసాయశాఖ ఈ నెల 7న సమావేశం నిర్వహించనుంది. ఇందులో వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారధి, కమిషనర్ జగన్మోహన్, ఇతర అధికారులు, మెట్టపంటల పరిశోధనా కేంద్రం(క్రిడా), జయశంకర్ వ్యవసాయ వర్సిటీ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొననున్నారు. ఈ ఖరీఫ్ ఆరంభంలో మంచి వర్షాలు కురవడంతో రైతులు జోరుగా పంటలు వేసుకున్నారు. జూన్‌లో సాధారణం కంటే 47% ఎక్కువగా వర్షాలు పడడంతో భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల కింద వరి సాగు జోరందుకుంది. అయితే జూలైలో పెరగాల్సిన వర్షాలు తగ్గిపోయాయి. ఈ నెలలో సాధారణం కంటే 40% తక్కువగా వర్షపాతం నమోదైం.. వర్షాభావ పరిస్థితి కొనసాగింది. ఆగస్టులోనూ వర్షాభావం కొనసాగుతుండంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల తేలికపాటి నేలల్లో పంటల పరిస్థితి దారుణంగా ఉంది. మరో 10 రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పంటల దిగుబడిపైన తీవ్రంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. మరో వైపు చెరువులు, జలాశయాల్లోకి తగినంత నీరు చేరకపోవడంతో వాటి ఆయకట్టు పరిధిలో వరి సాగుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో డీఏఓలతో వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారధి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.



టెట్ ఫలితాలను విడుదల చేస్తున్న విద్యాశాఖ అధికారులు

టెట్ ఫలితాలు విడుదల

- పేపర్-1లో 57.37శాతం, పేపర్-2లో 19.51శాతం మంది అర్హత
- డీఎస్సీపై స్పష్టత లేదు: పాఠశాల విద్యా కమిషనర్ జి.కిషన్

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. పాఠశాల విద్యా డైరెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పాఠశాల విద్యా కమిషనర్ జి. కిషన్ వీటిని విడుదల చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్పష్టత లేదని, ప్రభుత్వం నుంచి ఇంకా నిర్ణయం వెలువడాల్సి ఉందని ఆయనీ సందర్భంగా వెల్లడించారు. డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అంశం తన పరిధిలో లేదన్నారు. టెట్ పేపర్-1 రాత పరీక్షకు 98,848 మంది హాజరు కాగా 56,708 మంది(57.37శాతం) అర్హత సాధించారు. పేపర్-2 రాత పరీక్షకు 2,30,932 మంది హాజరుకాగా 45,055(19.51శాతం) మంది అర్హత సాధించారు. పేపర్-2 మ్యాథ్స్ అండ్ సైన్స్ సబ్జెక్టుల్లో 1,11,018 మంది హాజరు కాగా 20,323 మంది (18.62శాతం)విద్యార్థులు అర్హత సాధించారు. సోషల్ స్టడీస్‌లో 1,19,914 మంది హాజరు కాగా 24,732 మంది (20.62శాతం) అర్హత సాధించారు. గతంతో పోలిస్తే.. పేపర్-1లో 54.45 శాతం అర్హులు కాగా, ఈ సారి 57.37 శాతం అర్హత పొందారు. పేపర్-2 గత టెట్‌లో 25.04 శాతం అర్హత సాధిస్తే.. ఈ సారి 19.51 శాతానికి తగ్గింది. ఇందుకు కారణం ఇంటర్మీడియట్ సిలబస్‌ను కూడా చేర్చడమే. జిల్లాల వారీగా ఫలితాలు పరిశీలిస్తే పేపర్-1 రాత పరీక్షలో రాజన్న జిల్లా 74.27 శాతం ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, రంగారెడ్డి జిల్లా 48.40 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. పేపర్-2 రాత పరీక్షలో 24.02 శాతం అర్హత సాధించిన మంచిర్యాల ప్రథమస్థానంలో నిలవగా, 16.80 శాతంతో సిద్దిపేట చివరిస్థానంలో నిలిచింది. ఈ సారి 1632 మంది ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. విత్‌హెల్డ్‌లో పెట్టిన వారి ఫలితాల్లో అనుమానం ఉన్నా, వాటిపై సమీక్ష కోరుకునే విద్యార్థులు టెట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సమీక్షిస్తామని వెల్లడించారు. కాగా, ప్రైవేటు స్కూళ్లలో బ్యాగుల బరువు తగ్గించే అంశంపై ఇప్పటికే నిబంధనలతో కూడిన ఉత్తర్వులు ఇచ్చామని పాఠశాల విద్యా కమిషనర్ జి.కిషన్ తెలిపారు. అయితే వీటిని పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. స్కూళ్లలో డ్రగ్స్ వాడుతున్నారా? లేదా? అనే అంశాన్ని ఎక్సైజ్ శాఖ గుర్తిస్తుందని, పాఠశాల విద్యాశాఖ మాత్రం స్కూల్ యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు డ్రగ్స్ వాడుతున్న విద్యార్థుల్లో కనిపించే లక్షణాలు, స్కూల్ పరిసర ప్రాంతాల్లో నిఘా పెట్టే అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. డ్రగ్స్ ప్రభావం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే ఉందని, ఆయా జిల్లాల్లోనే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

అదనపు పోస్టులకు ఆర్థిక శాఖ బ్రేక్!

- ఆర్ అండ్ బీ ప్రతిపాదనల ఫైలు వెనక్కి..

హైదరాబాద్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): రోడ్లు, భవనాల శాఖలో అదనపు పోస్టుల మంజూరు ప్రక్రియకు బ్రేక్‌పడింది. పలు కీలక ప్రాజెక్టులను ప్రభుత్వం కేటాయించిన నేపథ్యంలో శాఖాపరంగా టెక్నికల్, నాన్‌టెక్నికల్ విభాగాల్లో అదనంగా 497 పోస్టులు మంజూరు చేయాలని సర్కారును ఆర్ అండ్ బీ మూడునెలల కిందట కోరింది. 213 నాన్‌టెక్నికల్ పోస్టులు కాగా, మిగిలినవి టెక్నికల్ పోస్టులు. అయితే, ఈ ఫైలును ఆర్థికశాఖ రెండు రోజుల కిందట వెనక్కి పంపినట్లు ఆర్‌అండ్‌బీ వర్గాలు వెల్లడించాయి. దీంతో, కొత్తగా ఏర్పాటు చేసిన సర్కిళ్లు, డివిజన్లతో పాటు రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ)లో పోస్టుల భర్తీ మరికొంత సమయం పట్టనుంది. కాగా, ఆర్థికశాఖ నిర్ణయంతో ఇన్‌చార్జి ఈఈల పదోన్నతులు సైతం పెండింగ్‌లో పడ్డాయని ఆర్‌అండ్‌బీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో 12మంది ఇన్‌చార్జి ఈఈలకు పదోన్నతులు సిఫారసు చేస్తూ, జాబితాను కిందటే నివేదించారు. ఈ అంశం పెండింగ్ పడటంతో, కిందిస్థాయి అధికారుల పదోన్నతులూ సందిగ్ధంలో పడ్డాయి.

ఆర్‌అండ్‌బీ ప్రతిపాదించిన అదనపు పోస్టుల వివరాలు...

కేడర్	సంఖ్య
ఈఎన్‌సీ	1
చీఫ్ ఇంజినీర్	1
ఈఈ	11
ఈఈ(ఎలక్ట్రికల్)	2
డిప్యూటీ ఈఈ	53
డిప్యూటీ స్టేట్ ఆర్కిటెక్ట్	1
అసిస్టెంట్ స్టేట్ ఆర్కిటెక్ట్	1
డిప్యూటీ ఈఈ(ఎలక్ట్రికల్)	6
ఏఈఈ	175
ఏఈఈ(ఎలక్ట్రికల్)	30
సీనియర్ ఆర్కిటెక్చరల్ అసిస్టెంట్	1
నాన్ టెక్నికల్	213

జీఎస్టీతో రాష్ట్ర పథకాలపై ప్రభావం

- వాటిని 5శాతం పన్ను శ్లాబులో కొనసాగించండి.. జైట్లీకి కేటీఆర్ వినతి
- గడ్కరీతో కవిత భేటీ.. అభివృద్ధి పనులపై వినతి



న్యూఢిల్లీ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ నేతలు శుక్రవారం కేంద్ర మంత్రులను కలిశారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర పథకాలపై తీవ్ర ప్రభావం పడుతోందని, వీటికి మినహాయింపు ఇవ్వాలంటూ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీని రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఛాంబర్‌లో ఎంపీలు జితేందర్‌రెడ్డి, వినోద్‌లతో కలిసి వెళ్లి వివరించారు. రాష్ట్ర పథకాలపై 18శాతం పన్నుఉండటంతో రూ.19200 కోట్లు అదనపు భారం పడుతోందన్నారు. వాటిని 5 శాతం పన్ను శ్లాబులో కొనసాగించాలని కోరారు. కాగా, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల నుంచి వెళ్లే జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని కేంద్ర రవాణ మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ కవిత కోరారు. నిజామాబాద్-ధర్మపురి ఎన్‌హెచ్-63 రహదారిలో చల్‌గల్ నుంచి పోలాస మధ్య బైపాస్ అవసరాన్ని వివరించారు. జగిత్యాలను అనుసంధానం చేసేలా ఎన్‌హెచ్563, ఎన్‌హెచ్63 కలుపుతూ దాదూర్, నర్సింగాపూర్, పోలాస గ్రామాల మీదుగా మూడో బైపాస్ రోడ్ వేయాలని కోరారు. హైదరాబాద్-రామగుండం రాజీవ్ రహదారిని అభివృద్ధి చేయాలని టీఆర్ఎస్ ఎంపీలు కోరారు. కోరుట్ల, జగిత్యాలలో ఈఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి దత్తాత్రేయను ఎంపీ కవిత కోరారు. దత్తన్నను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేల బృందం నిజామాబాద్‌లో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రిలో సౌకర్యాల కల్పన చేపట్టాలని కోరారు. రక్షణ శాఖ పరిశ్రమలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఆ శాఖ కార్యదర్శి సంజయ్‌మిత్రాని కోరామని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి రామచంద్ర తెజావత్ తెలిపారు. ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌ను ఈ నెల 11న జరిగే తన కుమారుడి పెళ్లికి రావాలని స్పీకర్ మధుసూదనాచారి ఆహ్వానించారు.

గొర్రెలు అమ్ముకుంటే చర్యలే

- మంత్రి తలసాని హెచ్చరిక... రీసైక్లింగ్ కథనానికి స్పందన

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

హైదరాబాద్, నల్లగొండ, నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సరఫరా చేసిన గొర్రెల యూనిట్లను అమ్ముకున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టర్ దృష్టికి వచ్చిన అవకతవకలపై చర్యలు తీసుకున్నారని మంత్రి వెల్లడించారు. నిర్ధారణ జరిగాక రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలనూ చేపట్టామన్నారు. ప్రతీ జిల్లాలోనూ ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి, ఇప్పటివరకు సరఫరా చేసిన అన్ని గొర్రెల యూనిట్లను తనిఖీ చేయాలని ఆదేశించామన్నారు. ఆంధ్రజ్యోతిలో 'గొర్రెల రీసైక్లింగ్' కథనంపై మంత్రి కార్యాలయం శుక్రవారం వివరణ ఇచ్చింది. రాష్ట్రంలోని గొర్రెలను ఇతర రాష్ట్రాలకు తరలించి రీ-సైకిల్ చేయకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపింది. చెక్‌పోస్టుల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన గొర్రెలకు సంబంధించి యజమానుల ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తున్నామన్నారు. గొర్రెల కొనుగోళ్లపై నిఘాను మరింత పటిష్ఠం చేశామని నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. 'గొర్రెల రీసైక్లింగ్' కథనంపై స్పందించారు. బ్రోకర్లు ఉన్న విషయాన్ని గుర్తించి మండలంలో తహసీల్దార్, ఎంపీడీవోలతో విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేశామని, ఎలాంటి ఫిర్యాదు వచ్చినా విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతమైన మాచర్ల నుంచి కొనుగోళ్ళు నిలిపివేశామని తెలిపారు. గొర్రెల కొనుగోలు, పంపిణీలో ఎవరైనా అవకతవకలకు పాల్పడ్డా అధికారులు డబ్బులు డిమాండ్ చేసినా నేరుగా ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800425144 ఏర్పాటు చేశామని చెప్పారు.

సెప్టెంబరు 1న మూకుమ్మడి సెలవు

కాంట్రిబ్యూటరీ పింఛను పథకాన్ని(సీపీఎస్) రద్దు చేయాలని, పాత పింఛను విధానాన్నే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 1.50 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సెప్టెంబరు 1న సామూహిక సెలవుల పెట్టనున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం(టీఎస్‌సీపీఎస్‌ఈఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగారపు స్థితప్రజ్ఞ, కల్వల్ శ్రీకాంత్ శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి సమాచారమందించారు.

వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమం: సంఘం

ఖైరతాబాద్/హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులపై వివక్ష చూపడాన్ని నిరసిస్తూ ఉద్యమం చేపట్టనున్నట్టు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రకటించింది. శుక్రవారం సైఫాబాద్ సామ్రాట్ కాంప్లెక్స్‌లోని అంబేడ్కర్ హాలులో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు బానోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. ఈనెల 21న రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుని కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.

మీడియా అకాడమీకి రూ.15 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మీడియా అకాడమీ బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు విడుదల చేసింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదేశాలతో అధికారులు ప్రెస్ అకాడమీ కార్యక్రమాల కోసం బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి ప్రతిపాదనలను పంపారు. రోడ్లు, భవనాల శాఖ నుంచి రూ.15 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

'బీ' కేటగిరీ సీట్లపై హైకోర్టులో 'పిల్'

హైదరాబాద్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ప్రతిభ, పారదర్శక విధానం ద్వారానే ఇంజనీరింగ్ కళాశాలల్లో 'బీ' కేటగిరీ (మేనేజ్‌మెంట్) సీట్లను భర్తీ చేయాలంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఓ ఎన్జీవో అధ్యక్షుడు బి.లక్ష్మారెడ్డి ఈ పిల్ దాఖలు చేశారు. 'బీ' కేటగిరీ సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఆర్థిక పరిస్థితి తెలుసుకునేందుకు కళాశాలల యాజమాన్యాలు ఇంటర్వ్యూ చేసేందుకు అనుమతిస్తూ తెలంగాణ ప్రభుత్వం 2014లో జీవో 13 జారీ చేసిందని పిటిషనర్ తెలిపారు. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు విరుద్ధమని పేర్కొన్నారు.

ఏఈఈ, ఇతర పరీక్షల తేదీల మార్పు

హైదరాబాద్, ఆగస్టు4 (ఆంధ్రజ్యోతి): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాత పరీక్ష తేదీల్లో మార్పులు చేస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ పోస్టుల రాత పరీక్షల తేదీలు కూడా మార్చినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 12, 13 తేదీల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ నెల 27, 28వ తేదీల్లో నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ వాణిప్రసాద్ పేర్కొన్నారు.

ఆధార్ కలిపింది!

- తప్పిపోయిన దివ్యాంగులు.. కన్నవాళ్ల చెంతకు

బెంగళూరు, ఆగస్టు 4 : పేరు చెప్పలేరు. ఏ ఊరో తెలియదు. పాపం.. మేం ఫలానా అని చెప్పే తెలివి ఆ చిన్నారులకు లేదు. శారీరక, మానసిక ఎదుగుదల సరిగా లేని దివ్యాంగులు వారు. కొన్నేళ్ల కిందట తప్పిపోయిన వారు.. 'ఆధార్' పుణ్యమాని మళ్లీ కన్నవాళ్ల చెంతకు చేరుతున్నారు. బెంగళూరు ఆధార్ ప్రాంతీయ కార్యాలయం ప్రయత్నాలు ఆ కుటుంబాల్లో సంతోషం నింపాయి. అధికారులు అనాథాశ్రమాల్లో నమోదు ప్రక్రియ చేపట్టారు. అందులో భాగంగా ముగ్గురు దివ్యాంగుల వివరాలను నమోదు చేస్తుంటే తిరస్కరణకు గురవుతుండడాన్ని గుర్తించారు. తనిఖీ చేయగా ఆ పిల్లల ఆధార్ డేటా అప్పటికే ఉన్నట్లు కనుగొన్నారు. దాని ఆధారంగా తల్లిదండ్రులను గుర్తించి, సమాచారం అందజేశారు.



'సిస్టర్ ఫర్ ఛేంజ్' వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న లోక్‌సభ స్పీకర్

కవిత ఆలోచన భేష్: సుమిత్రా మహాజన్

- 'సిస్టర్ ఫర్ ఛేంజ్' వెబ్‌సైట్‌ను ప్రారంభించిన స్పీకర్

న్యూఢిల్లీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): రక్షాబంధన్ రోజు సోదరుడికి రాఖీ కట్టడంతో పాటు హెల్మెట్ కూడా బహుమతిగా ఇవ్వాలంటూ ఎంపీ కవిత ప్రారంభించిన 'సిస్టర్ ఫర్ ఛేంజ్' కార్యక్రమాన్ని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ అభినందించారు. శుక్రవారం స్పీకర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన వెబ్‌సైట్‌ను కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోదరుల భద్రత కోసం కవిత.. ఓ సోదరిలా ముందుకొచ్చి ఈ ఆలోచన చేయడం బావుందన్నారు. సాధారణంగా సోదరుడు తన సోదరికి అండగా ఉండాలనేది పండుగ సారాంశమైనా.. ఈ కాన్సెప్ట్‌తో సోదరే సోదరుడికి అండగా ఉండేలా చేయడం ఆకట్టుకుందన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా సోదరీమణులు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. రోజూ దాదాపు 400 మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, వారు హెల్మెట్ ధరిస్తే వాటిని నివారించొచ్చని కవిత పేర్కొన్నారు. సోదరీమణులు బాధ్యత తీసుకుని, సోదరులు హెల్మెట్ ధరించేలా చూడాలని విన్నవించారు.

1 అతి తక్కువ టెస్టుల్లో 2000 పైచిలుకు పరుగులు, 250 ప్లస్ వికెట్లు తీసిన తొలి ప్లేయర్‌గా అశ్విన్.. న్యూజిలాండ్ దిగ్గజం రిచర్డ్ హాడ్లీని అధిగమించాడు. ఈ ఘనతకు హాడ్లీ 54 టెస్టులు తీసుకోగా.. అశ్విన్‌కు 51 మ్యాచ్‌లే అవసరం అయ్యాయి.

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

STAR SPORTS 2	యు ముంబా X ఢిల్లీ రాత్రి 8.గం
maa movies	బెంగళూరు X యూపీ రాత్రి 9.గం



అశ్విన్ (54; 2/38)

అదే జోరు.. అదే హోరు..! ఒకరినిమించి మరొకరు.. టాపార్డర్ నుంచి టెయిలెండర్ల వరకూ.. బ్యాట్స్‌మెన్ పోటీ పడి మరీ పరుగులు బాదేస్తుంటే.. శ్రీలంక పర్యటనలో భారత్‌కు ఎదురేలేకుండా పోయింది..! సెంచరీ హీరోలు.. పుజారా, రహానె ఆరంభంలోనే అవుటైనా.. జడేజా, అశ్విన్, సాహా చెలరేగి ఆడడంతో మరోసారి.. మరింత సునాయాసంగా 600 స్కోరు దాటేసిన కోహ్లీసేన.. రెండో రోజే కొలంబో టెస్టును గుప్పిట్లోకి తెచ్చుకుంది..! బంతితోనూ దాడి మొదలు పెట్టిన అశ్విన్ ఇప్పటికే లంక ఓపెనర్లను బుట్టలో వేసుకున్నాడు..! బంతిని గిర్రున తిప్పుతూ ప్రత్యర్థిని ఆత్మరక్షణలోకి నెట్టాడు..! మూడో రోజు నుంచి మరింత స్పిన్ లభించడం ఖాయం..! అశ్విన్, జడేజాలను ఎదుర్కొని నిలవడం లంకకు 'పిచ్'మీద సామే..! గెలిచే అవకాశాలెటూ లేవు.. డ్రా చేసుకోవాలన్నా ఆ జట్టు అసాధారణంగా పోరాడిల్సిందే..!

ఎదురే లేదు..!

- రెండో టెస్టులో పట్టు బిగించిన భారత్ ● తొలి ఇన్నింగ్స్ 622/9 డిక్లేర్డ్
- మెరిసిన జడేజా, అశ్విన్, సాహా ● 50/2తో కష్టాల్లో శ్రీలంక

కొలంబో: టీమిండియా సిరీస్ చేజిక్కించుకునేందుకు బాటలు వేసింది. అటు బ్యాటింగ్‌లో దంచేసి.. బౌలింగ్‌లోనూ మెరిసిన కోహ్లీసేన కొలంబో టెస్టులో రెండో రోజే మ్యాచ్‌ను శాసించే స్థితిలో నిలిచింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇక్కడి ఎస్ఎస్‌సీ మైదానంలో జరుగుతున్న రెండో టెస్టులో ఓవర్‌నైట్ స్కోరు 344/3తో రెండోరోజు ఆట కొనసాగించిన భారత్ 622/9 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. రవీంద్ర జడేజా (85 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 70 నాటౌట్), వృద్ధిమాన్ సాహా (134 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌తో 67), అశ్విన్ (92 బంతుల్లో 5 ఫోర్లు, సిక్సర్‌తో 54) అర్థ శతకాలతో సత్తా చాటారు. పుజారా (133), రహానె (132) ఎక్కువసేపు నిలువలేకపోయారు. లంక బౌలర్లలో హెరాత్ 4, పుష్పకుమార 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌కు దిగిన లంక.. శుక్రవారం చివరకు 50/2తో పోరాడుతోంది. ఓపెనర్లు ఉపుల్ తరంగ (0), కరుణరత్నె (25)లను అవుట్ చేసిన అశ్విన్ ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. కుశాల్ మెండిస్ (16 బ్యాటింగ్), కెప్టెన్ దినేశ్ చాందిమల్ (8 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. భారత స్కోరుకు లంక 572 రన్స్ వెనకబడే ఉంది. ఫాలోఆన్ తప్పించుకోవా లన్నా లంక మరో 373 రన్స్ చేయాలి.

2 విదేశీ గడ్డపై టెస్టులో భారత బ్యాట్స్‌మెన్ ఆరుగురు 50 ప్లస్ స్కోరు చేయడం ఇది రెండోసారి. 2007లో ఇంగ్లండ్‌పై తొలిసారి ఈ ఘనత సాధించారు

మిడిల్ సూపర్..: శుక్రవారం భారత్ ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా ఆటే కీలకం. జట్టు అంత భారీ స్కోరు చేసిందంటే అతని మెరుపుల ఫలితమే. అశ్విన్, సాహా పోరాటం కూడా వెలకట్టలేనిది. రెండో ఓవర్లోనే పుజారాను ఎల్బీగా అవుట్ చేసిన కరుణరత్నె ఆతిథ్య జట్టులో ఉత్సాహం నింపాడు. అయితే, అశ్విన్‌తో ఐదో వికెట్‌కు 50 పరుగులు జోడించిన రహానె స్కోరు 400 దాటించాడు. భారీస్కోరు చేసేలా కనిపించిన రహానె.. కొద్దిసేపటికే పుష్పకుమార బౌలింగ్‌లో స్టంపౌటయ్యాడు. ఈ దశలో అశ్విన్, సాహా జాగ్రత్తగా ఆడడంతో భారత్ 442/5 స్కోరుతో లంచ్‌కు వెళ్లింది. విరామం తర్వాత కూడా అశ్విన్, సాహా జోరు కొనసాగించారు. ఈ క్రమంలో లాంగాఫ్ మీదుగా సిక్సర్ కొట్టిన అశ్విన్ 91 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ, తర్వాతి బంతికే అతను బౌల్డ్ అయ్యాడు. అనంతరం క్రీజులోకొచ్చిన హార్దిక్ పాండ్యా (20) వెంటవెంటనే మూడు బౌండ్రీలతో ధాటిగా బ్యాటింగ్ చేసి సాహాతో ఏడో వికెట్‌కు 45 రన్స్ జోడించాడు. వేగంగా ఆడే క్రమంలో పుష్పకుమార బౌలింగ్‌లో వెనుదిరిగాడు. అప్పటికి భారత్ స్కోరు 496/7. ఈ దశలో జడేజాతో కలిసి పోరాటం కొనసాగించిన సాహా అర్థ శతకం పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో జడేజా భారీ షాట్లతో రెచ్చిపోయాడు. సాహా కూడా జోరు పెంచాడు. కానీ, వేగంగా ఆడే ప్రయత్నంలో హెరాత్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. సాహా అవుటైనా వెనక్కుతగ్గని జడ్డూ.. వెంటవెంటనే మరో రెండు ఫోర్లు బాది 70 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్కు దాటాడు. షమి (19) కూడా జోరు చూపాడు.

అశ్విన్ మాయ షురూ...: లంక.. బ్యాటింగ్‌లోనూ తేలిపోయింది. టీ తర్వాత 20 ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఆ జట్టు ఇద్దరు ఓపెనర్లను కోల్పోయింది. స్పిన్ లభిస్తున్న పిచ్‌పై ఓపెనర్లు తరంగ, కరుణరత్నెలను అవుట్‌చేసి శుభారంభం అందించాడు.



జడేజా (70 నాటౌట్)

భారత్ తొలి ఇన్నింగ్స్: ధవన్ (ఎల్బీ) దిల్‌రువాన్ పెరీర 35, రాహుల్ (రనౌట్) 57, పుజారా (ఎల్బీ) కరుణరత్నె 133, కోహ్లీ (సి) మాథ్యూస్ (బి) హెరాత్ 13, రహానె (స్టంప్డ్) డిక్‌వెలా (బి) పుష్పకుమార 132, అశ్విన్ (బి) హెరాత్ 54, సాహా (స్టంప్డ్) డిక్‌వెలా (బి) హెరాత్ 67, హార్దిక్ (సి) మాథ్యూస్ (బి) పుష్పకుమార 20, జడేజా (నాటౌట్) 70, షమి (సి) తరంగ (బి) హెరాత్ 19, ఉమేష్ (నాటౌట్) 8; **ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం: 158 ఓవర్లలో 622/9 డిక్లేర్డ్; వికెట్లపతనం:** 1-56, 2-109, 3-133, 4-350, 5-413, 6-451, 7-496, 8-568, 9-598; **బౌలింగ్:** ప్రదీప్ 17.4-2-63-0, హెరాత్ 42-7-154-4, కరుణరత్నె 8-0-31-1, దిల్‌రువాన్ పెరీర 40-3-147-1, పుష్పకుమార 38.2-2-156-2, డిసిల్వ 12-0-59-0.

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: కరుణరత్నె (సి) రహానె (బి) అశ్విన్ 25, తరంగ (సి) రాహుల్ (బి) అశ్విన్ 0, మెండిస్ (నాటౌట్) 16, చాందిమల్ (నాటౌట్) 8; **ఎక్స్‌ట్రాలు: 1; మొత్తం: 20 ఓవర్లలో 50/2; వికెట్ల పతనం:** 1-0, 2-33; **బౌలింగ్:** షమి 3-1-7-0, అశ్విన్ 10-2-38-2, జడేజా 7-4-4-0.

3 లంక గడ్డపై పర్యాటక జట్టు చేసిన మూడో అత్యుత్తమ స్కోరు ఇది. 2010లో ఇదే వేదికపై భారత్ 707 రన్స్ చేయగా.. 2013లో గాలెలో బంగ్లా 638 పరుగులు చేసింది.



ఢిల్లీలో కేంద్ర మాజీ మంత్రి వెంకయ్యానాయుడిని శుక్రవారం కలిసిన ఆర్చర్ జ్యోతి సురేఖ

రెండో టైటిల్‌పై విజేందర్ గురి!

- నేడు చైనా బాక్సర్‌తో 'డబుల్ టైటిల్' ఫైట్

SONY TEN 3 సాయంత్రం 6.30 నుంచి



జుల్ఫికర్ విజేందర్

ముంబై: ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో జైత్రయాత్ర కొనసాగిస్తున్న భారత స్టార్ విజేందర్ సింగ్ మరో టైటిల్‌పై గురిపెట్టాడు. సొంత గడ్డపై జరగనున్న 'డబుల్ టైటిల్' ఫైట్‌లో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలితో డబ్ల్యూబీవో ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ విజేత విజేందర్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. ముంబైలోని ఒర్లీలో గల నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌సీఐ) ఇండోర్ స్టేడియంలో శనివారం ఈ ఫైట్ జరగనుంది. ఈ బౌట్‌లో ఇద్దరు బాక్సర్లు తమ ప్రొ బాక్సింగ్ టైటిళ్లను పణంగా పెట్టనున్నారు. డబ్ల్యూబీఓ ఓరియెంటల్ సూపర్ మిడిల్‌వెయిట్ విజేత జుల్ఫికర్‌ను ఓడిస్తే అతని టైటిల్ విజేందర్‌కు దక్కనుంది. ఒకవేళ విజేందర్ ఓడితే తన టైటిల్‌ను ప్రత్యర్థికి కోల్పోవాల్సి ఉంటుంది. భారత్-చైనా దేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ బౌట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. 'చైనా ప్రొడక్ట్' జుల్ఫికర్‌ను మట్టికరిపిస్తానన్న విజేందర్ కామెంట్‌తో ఈ బౌట్‌పై మరింత ఉత్కంఠ పెరిగింది.

బుల్స్ ఒక్క పాయింట్‌తో..

- తలైవాస్‌పై ఉత్కంఠ గెలుపు ● చెలరేగిన రోహిత్ కుమార్ ● ఢిల్లీపై పుణెరి విజయం



అజయ్ ఠాకూర్‌ను టాకిల్ చేస్తున్న బుల్స్ ఆటగాళ్లు

నాగ్‌పూర్: ప్రొ కబడ్డీ లీగ్‌లో సచిన్ జట్టు తమిళ్ తలైవాస్ బోణీ కొట్టలేకపోయింది. మెగాలీగ్‌లో వరుసగా రెండో మ్యాచ్ లోనూ ఓడిపోయింది. నాగ్‌పూర్ అంచె పోటీల్లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ 32-31తో తలైవాస్‌పై ఒక్క పాయింట్ తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ఏకపక్షంగా మొదలై.. నరాలు తెగే ఉత్కంఠ మధ్య ముగిసిన ఈ మ్యాచ్‌లో ఓడినా.. తమిళ్ జట్టు తన పోరాట స్ఫూర్తితో ఆకట్టుకున్నది. ఫస్టాఫ్‌లోనే రెండుసార్లు ఆలౌటై 8-23తో వెనుకబడ్డ సచిన్ టీమ్ అసాధారణ రీతిలో పుంజుకొన్నది. ద్వితీయార్థంతో ప్రత్యర్థిని రెండుసార్లు ఆలౌట్ చేసి చివరి నిమిషంలో 30-31తో నిలిచింది. కానీ, ఆఖర్లో ఒత్తిడిని అధిగమించిన బుల్స్‌దే పైచేయి అయింది. కెప్టెన్ రోహిత్ కుమార్ 11 పాయింట్లతో బుల్స్‌ను ముందుండి నడిపించగా.. ఆశీష్ కుమార్ (6), మహేందర్ సింగ్ (5) రాణించారు. తమిళ్ సారథి అజయ్ ఠాకూర్ (6), ప్రపంజన్ (6) పోరాడినా ఫలితం లేకపోయింది. కాగా, మరో మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 26-21తో దబాంగ్ ఢిల్లీని ఓడించింది. పల్టన్ ఆటగాళ్లు రాజేష్ మండల్ (8), దీపక్ హుడా (7) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఆనంద్ పాటిల్ (8) రాణించినా.. ఢిల్లీని గట్టెక్కించలేకపోయాడు.

6-21 నుంచి 30-31...: బెంగళూరు-తలైవాస్ మ్యాచ్ ఆరంభంలో పూర్తి ఏకపక్షంగా సాగింది. రోహిత్ కుమార్ వరుసగా రైడ్ పాయింట్లు పట్టుకెళ్లగా.. డిఫెండర్లు ప్రత్యర్థి ప్లేయర్లను ఉడుం పట్టు పట్టేయడంతో ఆరో నిమిషంలోనే తలైవాస్‌ను ఆలౌట్ చేసిన బుల్స్ 9-3తో ముందంజ వేసింది. బుల్స్ సారథి రోహిత్ ఫస్టాఫ్‌లో పదింటిలో ఎనిమిది సక్సెస్‌ఫుల్ రైడ్స్ చేశాడు. అతని ధాటికి.. 14వ నిమిషంలో ప్రత్యర్థిని రెండోసారి ఆలౌట్ చేసిన బుల్స్ 21-6తో తిరుగులేని ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సెకండాఫ్‌లో తలైవాస్ ఒక్కసారిగా విజృంభించింది. 31వ, 38వ నిమిషాల్లో ప్రత్యర్థిని రెండుసార్లు ఆలౌట్ చేసింది. ఇక, ఆఖరి నిమిషంలో ప్రపంజన్ సక్సెస్‌ఫుల్ రైడ్‌తో పాటు టెక్నికల్ పాయింట్ దక్కించుకున్న తలైవాస్ 30-31తో నిలవడంతో ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ సమయంలో రోహిత్, ప్రపంజన్ చెరో పాయింట్ నెగ్గడంతో టెన్షన్ పెరిగింది. ఆఖరి రైడ్‌లో రోహిత్‌ను అవుట్‌చేస్తే మ్యాచ్ టై అయ్యేదే! కానీ, అతను ఎమ్టీ రైడ్ చేయడంతో బెంగళూరు గట్టెక్కింది.

ఇంగ్లండ్ 260/6

- దక్షిణాఫ్రికాతో నాలుగో టెస్ట్



రూట్ (52)

మాంచెస్టర్: ఇంగ్లండ్-దక్షిణాఫ్రికా మధ్య శుక్రవారం మొదలైన నాలుగో, చివరి టెస్టులో తొలిరోజు ఇరు జట్లూ సమ ప్రదర్శన చేశాయి. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ మొదటి రోజు ఆట చివరకు 90 ఓవర్లలో ఆరు వికెట్లకు 260 పరుగులు చేసింది. బెన్ స్టోక్స్ (58), కెప్టెన్ జో రూట్ (52) అర్థ శతకాలతో సత్తా చాటగా.. అలిస్టర్ కుక్ (46) రాణించాడు. జానీ బెయిర్‌స్టో (33 బ్యాటింగ్), రోలండ్ జోన్స్ (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. సఫారీ బౌలర్లలో కాగిసో రబాడ, ఒలీవర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. మోర్నె మోర్కెల్, కేశవ్ మహరాజ్ ఒక్కో వికెట్ తీశారు. ఈ సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.



హాకీ క్రీడాకారిణి ఆత్మహత్య !

చండీగఢ్: జాతీయ స్థాయి హాకీ క్రీడాకారిణి హరియాణాలోని రేవారి రైల్వేస్టేషన్ వద్ద పట్టాలపై శవమై కనిపించింది. జ్యోతి గుప్త అనే ఈ 20 ఏళ్ల ప్లేయర్‌ది సోనెపట్‌లోని విజయ్‌నగర్‌గా రైల్వే పోలీసులు గుర్తించారు. ఓ యువతి హఠాత్తుగా రైలుకు ఎదురుగా వచ్చినట్టు చండీగఢ్-జైపూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ తెలిపినట్టు వారు వెల్లడించారు. కాగా సర్టిఫికెట్‌లో తప్పుగా పడిన తన పేరును సవరించుకునేందుకు రోహ్‌తక్ లోని యూనివర్సిటీకీ వెళుతున్నట్టు తమ కుమార్తె చెప్పిందని జ్యోతి తల్లిదండ్రులు వెల్లడించారు. ఆమె ఇలా ఆత్మహత్య చేసుకుంటుందని ఊహించలేదని వారు బోరున విలపించారు.

నెమార్ @1680 కోట్లు



పారిస్: నెమార్.. ఈ బ్రెజిల్ సూపర్‌స్టార్ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆటగాడు. ఈ మేటి ఫార్వర్డ్‌ను దాదాపు రూ.1680 కోట్ల రికార్డు స్థాయి ధరకు పారిస్ సెయింట్ జెర్మెయిన్ క్లబ్ సొంతం చేసుకుంది. అతడి బదిలీకి ఆ మొత్తాన్ని స్పెయిన్ క్లబ్ బార్సిలోనాకు చెల్లించింది. సెయింట్ జెర్మెయిన్ అయిదేళ్లకు నెమార్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. అందుకుగాను 25 ఏళ్ల ఈ స్టార్‌కు పారిస్ క్లబ్ ఏడాదికి రూ. 225 కోట్లకుపైగా అందజేయనుంది. నెమార్ కు ఫుట్‌బాల్ లెజెండ్ పీలె శుభాకాంక్షలు తెలిపాడు. 'కొత్త సవాలు ఎదుర్కోనున్న నీకు గుడ్‌లక్' అని ట్వీట్ చేశాడు.

ఆనంద్‌కు మరో డ్రా

సెయింట్ లూయిస్: సింక్‌ఫీల్డ్ కప్‌లో భారత గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్‌కు మరో డ్రా ఎదురైంది. గురువారం రాత్రి జరిగిన రెండో రౌండ్‌లో నల్లపావుల తో ఆడిన ఆనంద్ 31 ఎత్తుల తర్వాత పీటర్ స్విడ్లెర్ (రష్యా)తో పాయింట్ పంచుకున్నాడు. ప్రస్తుతం ఆనంద్ ఒక పాయింట్‌తో ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. మూడో రౌండ్‌లో కార్ల్‌సన్ (నార్వే)తో ఆనంద్ పోటీపడనున్నాడు.

ప్రణయ్, సౌరభ్ అవుట్

న్యూజిలాండ్ ఓపెన్

ఆక్లాండ్: న్యూజిలాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రీ గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో భారత్ కథ ముగిసింది. టైటిల్ ఫేవరెట్ హెచ్ఎస్ ప్రణయ్‌తో పాటు సౌరభ్ వర్మ క్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టాడు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో నాలుగో సీడ్ ప్రణయ్ 10-21, 22-20, 21-23తో పదకొండో సీడ్ లిన్ యు సెన్ (చైనీస్ తైపీ) చేతిలో పోరాడి ఓడాడు. గంటా ఆరు నిమిషాల పోరులో ప్రణయ్ ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చాడు. ఇక ఏడో సీడ్ సౌరభ్ వర్మ 19-21, 16-21తో వరుస గేముల్లో లీ చెయుక్ యి (హాంకాంగ్) చేతిలో ఓడాడు.

కుంతల దేశం కాదిది.. సిమ్లా



ఇది బాహుబలి సినిమాలో పచ్చని ప్రకృతిలో ఒదిగినట్లు చూపించిన కుంతల సామ్రాజ్యంలా కనిపిస్తోంది కదా? కానేకాదు.. హిమాలయ పర్వత ప్రాంతంలోని సిమ్లాలోని ప్రకృతి అందాలివి. రుతుపవన ప్రభావంతో పాలనురుగులాంటి మేఘాలు పట్టణాన్ని ఇలా కప్పేశాయి.

చివరి అంచులో మా సహనం!

మంచితనానికీ అవధి ఉంది

సిక్కిం తమ చేజారిపోతుందనే చర్చకు ముందుకురాని భారత్: చైనా

బీజింగ్, న్యూఢిల్లీ, ఆగస్టు 4: డోక్లమ్ వివాదం శాంతియుత చర్చల ద్వారానే పరిష్కారమవుతుందని విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే చైనా తీవ్రస్థాయిలో కాలుదువ్వింది. "సహనానికి ఓ హద్దు ఉంటుంది. మేమిప్పుడు ఆ హద్దు చివరి అంచున ఉన్నాం' అంటూ చైనా రక్షణ శాఖ ప్రతినిధి రెన్ గ్యోక్వియాంగ్ హెచ్చరించారు. 'సిక్కిం సెక్టార్‌లో భారత్‌తో సుదీర్ఘంగా నలుగుతున్న వివాదంపై వీలైనంత మంచిగానే నడుచుకొంటున్నామన్నారు. భారత్, చైనా, భూటాన్ ట్రైజంక్షన్ వద్ద చైనా నిర్మిస్తున్న రహదారిని గతనెల 16న భారత్ అడ్డుకోవడం.. అప్పటి నుంచి ఈ నిర్మాణం జరుగుతున్న సిక్కిం సెక్టార్‌లోని డోక్లమ్ వద్ద ఇరుదేశాల సేనలు మోహరించడం తెలిసిందే. "రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నప్పటి నుంచి భారత్ పట్ల మంచితనాన్నే ప్రదర్శిస్తున్నాం. సరిహద్దుల్లో మా సేనలు




కూడా శాంతంగానే ఉంటున్నాయి. ద్వైపాక్షిక మార్గాల్లో సంప్రదింపులకు ఎంత ప్రయత్నించినా భారత్ ముందుకురావడం లేదు. రోడ్డు నిర్మాణం పూర్తయితే సిక్కింతో బంధంతెగిపోతుందన్న భారత్ భయమే దీనికి కారణం" అని రెన్ అన్నారు. దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడుకొనే సత్తా చైనా సేనలకు ఉందని రెన్ పునరుద్ఘాటించారు. కాగా, చైనాతో శాంతియుత చర్చలకు ద్వైపాక్షిక ప్రయత్నాలు సాగిస్తూనే డోక్లమ్ వివాదాన్ని పరిష్కరించుకోవడంలో భూటాన్‌తో కలిసి పనిచేస్తామని భారత్ ప్రకటించింది. సరిహద్దులో భారత్ సైనికులు 400 నుంచి 40 మందికి తగ్గిపోయారన్న చైనా వ్యాఖ్యపై స్పందించడానికి విదేశాంగ శాఖ ప్రతినిధి గోపాల్ బాగ్లే నిరాకరించారు.

రైలు కోచ్‌లో ఇక మూడు మరుగుదొడ్లే

ఒక్కో టాయిలెట్ తొలగింపు

- నాణ్యమైన కేటరింగ్ సర్వీసు కోసమే: కేంద్రం
- టికెట్ బుకింగ్‌లో 'నో ఆప్షన్' ఎంచుకునే వీలు



న్యూఢిల్లీ, ఆగస్టు 4: రైలు ప్రయాణం ఇబ్బందులకు ఇక చెల్లు. రైళ్లలో పరిశుభ్రమైన ఆహారాన్ని ప్రయాణికులకు అందించేందుకు రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైలు కోచ్‌లలోని ఒక్కో మరుగుదొడ్డిని తొలగించాలని నిర్ణయించింది. ఆ స్థానంలో ప్రయాణికుల కోసం వివిధ తినుబండారాలు పెడతారు. ఉపయోగించిన ఫుడ్ ట్రేలు పెట్టేందుకు కేటరింగ్ స్టాఫ్ నిల్చునేందుకూ వెసులుబాటు లభించనుంది. 40వేల కోచ్‌లలో త్వరలోనే ఒక్కో మరుగుదొడ్డిని తొలగిస్తారు. దీంతో టాయ్‌లెట్ల సంఖ్య మూడుకు తగ్గనుంది. రైళ్లలో కేటరింగ్ సర్వీసుల్లో తీవ్రలొసుగులు ఉన్నాయని ఇటీవల కాగ్ నివేదిక తూర్పారబట్టింది. ఈ నేపథ్యంలోనే రైల్వేశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. రైల్వేశాఖ మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. 30 రాజధాని, శబరి, దురంతో రైళ్లలో ప్రయాణికులకు కేటరింగ్ సర్వీసు తప్పనిసరేమీ కాదు. ఆప్షనల్ మాత్రమే. కేటరింగ్ సౌకర్యం వద్దనుకుంటే "నోఫుడ్" ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. దీంతో టికెట్ల ధరలు రూ.250 వరకు తగ్గనున్నాయి. కేటరింగ్ సర్వీసు వద్దనుకునే ప్రయాణికులకు టికెట్ ధరలో రూ.175-340 మిగలనుంది.

రైలు టికెట్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరికాదు

- వృద్ధుల రాయితీ టికెట్లకే.. కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4: రైలు టికెట్ల బుకింగ్‌కు ఆధార్ నంబరు తప్పనిసరేమీ కాదని రైల్వేశాఖ సహాయమంత్రి రాజెన్ గోహైన్ రాజ్యసభలో శుక్రవారం లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు. వృద్ధుల కోసం ఇచ్చే రాయితీ టికెట్లకు ఆధార్ నంబరును తప్పనిసరిగా సమర్పించాలనే నిబంధనను ఈ ఏడాది ఆరంభం నుంచి తెచ్చామని, టికెట్ బుకింగ్‌లో ఈ నిబంధనను ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనేదీ లేదన్నారు. మరణ నమోదుకు మాత్రం ఆధార్ నంబరును తప్పనిసరి చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. జమ్మూకశ్మీర్, అసోం, మేఘాలయా రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాల్లో అక్టోబరు 1వ నుంచి ఈ నిబంధన అమల్లోకి రానున్నట్లు కేంద్ర హోంశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.


కన్నీళ్లు రాని ఉల్లి!

వాషింగ్టన్, ఆగస్టు 4: ఉల్లిపాయ కోస్తే కన్నీరు రావడానికి కారణమేమిటి? దానికి చెక్ చెప్పలేమా? ఏదైనా ముప్పు ముంచుకొచ్చినప్పుడు సహజ సిద్ధంగా మేల్కొనే రక్షణ వ్యవస్థ తరహాలో జరిగే చర్యల ఫలితమే కన్నీళ్లు అని అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీ పరిశోధక బృందం కనుగొంది. భారత సంతతికి చెందిన సుర్జీత్ బెనర్జీ కూడా బృంద సభ్యుల్లో ఒకరు. మనం ఉల్లిపాయ కోయగానే దానిలోని లాక్రిమేటరీ ఫ్యాక్టర్ సింతేజ్ (ఎల్ఎఫ్ఎస్) అనే ఎంజైమ్ స్పందించి, లాక్రిమేటరీ ఫ్యాక్టర్ (ఎల్ఎఫ్) అనే దానిని విడుదల చేస్తుంది. వేగంగా గాలిలో కలిసిపోయే లక్షణమున్న ఈ ఎల్ఎఫ్ మూలంగానే మనకు కన్నీరు వస్తుంది. కాగా, ఎల్ఎఫ్ఎస్‌ను తొలగించిన ఉల్లిపాయలను భారీ ధరకు జపాన్‌లో విక్రయిస్తున్నారు. ఎల్ఎఫ్ఎస్ తొలగించడంతో ఎల్ఎఫ్ విడుదల కాదు. దాంతో కన్నీళ్లు రావు. మనకు ఆ ఉల్లిపాయలు ఎప్పుడొస్తాయో చూడాలి!

వెంకయ్య 'ఎన్నిక' నేడే!

- వెంకయ్య గెలుపు నల్లేరుపై నడకే
- రావాల్సిన ఓట్లు 394
- విపక్షాల బలం 276కే పరిమితం

న్యూఢిల్లీ, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. పార్లమెంటు ఆవరణలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. ఎన్డీయే అభ్యర్థి వెంకయ్య నాయుడు, యూపీఏ అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీ బరిలో ఉన్నారు. విజయం కోసం ఇరు పక్షాలు తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రపతి ఎన్నికలతో పోలిస్తే ఉపరాష్ట్రపతి ఎన్నికల విధానం భిన్నంగా ఉండటంతో దీనికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమవుతాయి. ఇక్కడ శాసనసభ్యుల ఓట్లతో పనిలేదు. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొంటారు. లోక్‌సభలో 545, రాజ్యసభలో 245 మంది కలిపితే మొత్తం 790 మంది ఎలక్టోరల్ కాలేజీలో సభ్యులుగా ఉంటారు. నామినేటెడ్ సభ్యులూ ఓటేయడానికి అర్హులే. ఒక్కో సభ్యుడికి ఒక్కో ఓటు మాత్రమే ఉంటుంది. 396 ఓట్లు సాధించిన వారు గెలుస్తారు. రాజ్యసభ్యలో మూడు, లోక్‌సభలో రెండు ఖాళీలు ఉండటంతో మ్యాజిక్ ఫిగర్ 394కే పరిమితమైంది. ఓటమి ఖాయమని తెలిసినా కాంగ్రెస్ గోపాలకృష్ణ గాంధీని బరిలోకి దింపింది. రాష్ట్రపతి ఎన్నికలతో పోలిస్తే కాస్త గట్టిగానే ప్రయత్నాలు చేస్తోంది. తృణమూల్, ఎస్పీ, బీఎస్పీ, ఆర్జేడీ, వాపపక్షాలతో చర్చించి ఎన్డీయే కంటే ముందుగానే యుద్ధానికి సిద్ధమని ప్రకటించింది. జేడీయూ మద్దతు సైతం కూడగట్టింది. 20 పార్టీలకు రెండు సభల్లో కలిపి 276 ఓట్ల బలం ఉంది. ఒక్క రాజ్యసభలోనే విపక్షాలకు ఆధిక్యం ఉంది. లోక్‌సభలో యూపీఏ పూర్తిగా వెనుకబడింది. ఎన్డీయే తమ కూటమి పార్టీల ఓట్లతోనే మ్యాజిక్ ఫిగర్ సులభంగా సాధిస్తుంది. వైసీపీ, టీఆర్ఎస్, అన్నాడీఎంకే, నామినేటెడ్, స్వతంత్రుల ఓట్లు కలిపితే వెంకయ్యకు కనీసం 482 ఓట్లు వస్తాయి. నామినేటెడ్ ఎంపీల ఓట్లతో వెంకయ్యకు 500 ఓట్ల వరకూ రావచ్చని అంచనా.



వెంకయ్య పార్లమెంట్ ప్రసంగాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మోదీ, చిత్రంలో జైట్లీ తదితరులు

వెంకయ్య దారి చూపాలి: మోదీ

"వెంకయ్యనాయుడి సమర్థతపై మాకు నమ్మకం ఉంది. ఉప రాష్ట్రపతిగా ఆయన ఎంపీలందరికీ మార్గదర్శకునిగా ఉండాలని కోరుకుంటున్నా" అని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ఎన్డీఏ ఎంపీలతో భేటీ అయిన మోదీ, అమిత్ షా ఉపరాష్ట్రపతి పదవికి మాక్ పోలింగ్ నిర్వహించారు. వెంకయ్యనాయుడు రాజ్యసభ సభ్యునిగా పార్లమెంటులో చేసిన ప్రసంగాల పుస్తకం "టైర్‌లెస్ వాయిస్, రెలెంట్‌లెస్ జర్నీ"ని ప్రధాని ఆవిష్కరించారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతి అయినా తర డ్రెస్ కోడ్ మారదని, తెల్ల పంచె, తెల్ల చొక్కానే వేసుకుంటానన్నారు.

ఉభయ సభల్లో బలాబలాలు

ఎన్డీఏ +		యూపీఏ +	
బీజేపీ	337	కాంగ్రెస్	103
అన్నాడీఎంకే	50	తృణమూల్	46
టీడీపీ	22+2	బీజేడీ	28
శివసేన	21	ఎస్పీ	23
టీఆర్ఎస్	14+2	సీపీఎం	17
వైసీపీ	7	జేడీయూ,	12
స్వతంత్రులు	9	ఎన్సీపీ	11
నామినేటెడ్	8	ఆర్జేడీ	7
అకాలీదళ్	7	బీఎస్పీ	5
ఎల్‌జేఎస్పీ	6	ఆప్	4
ఆర్ఎల్ఎస్పీ	3	ఏఐయూడీఎఫ్	3
పీడీపీ	3	జేడీఎస్	3
ఐఎన్ఎల్‌డీ	3	జేఎంఎం	3
అప్నాదళ్	2	ఐయూఎంఎల్	3
ఎన్‌పీఎఫ్	2	సీపీఐ	2
ఎన్ఆర్ కాంగ్రెస్	1	కేసీఎం	2
పీఎంకే	1	ఎంఐఎం	1
ఎస్‌డబ్ల్యూపీ	1	నేషనల్ కాన్ఫరెన్స్	1
ఎన్‌పీపీ	1	ఎన్‌డీఎఫ్	2
బీపీఎఫ్	1	మొత్తం	276
ఐఎన్ఎల్‌డీ	1		
ఆర్పీఐ	1		
మొత్తం	505		

నోట్ : రాజ్యసభలో 3, లోకసభలో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి



వరద ప్రాంతాల సందర్శనకు బోటులో వెళ్తున్న రాహుల్

రాహుల్ కారుపై రాళ్లదాడి

అంగరక్షకులకు గాయాలు.. రాహుల్‌గాంధీ క్షేమం

గాంధీనగర్, ఆగస్టు 4: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రయాణిస్తున్న కారుపై శుక్రవారం గుజరాత్‌లో రాళ్లదాడి జరిగింది. ముందుసీట్లో కూర్చున్న రాహుల్‌గాంధీ గాయాలుకాకుండా తప్పించుకున్నారు. పెద్ద రాయి ఒకటి వెనుక సీటు అద్దాన్ని బద్దలు కొట్టుకొని లోపలకు వచ్చిపడింది. వెనుక సీటులో ఉన్న ఎస్‌పీజీ గార్డులు గాయపడ్డారు. గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో వరద బాధిత ప్రాంతాల సందర్శనకు రాహుల్‌గాంధీ వచ్చినపుడు ఆయన కాన్వాయ్‌పై దాడి జరిగింది. ఇది బీజేపీ గూండాల పనేనని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

'గోడ' చాటు మాటలు!

- మెక్సికోతో గోడపై ట్రంప్ బేరాలు
- ఆ దేశ అధ్యక్షుడితో ఫోన్ చర్చలు
- లీక్.. దేశభద్రతకు ముప్పు: వైట్ హౌస్

వాషింగ్టన్, ఆగస్టు 4: 'మెక్సికో నుంచి అమెరికాలోకి అక్ర మ వలసలను అడ్డుకునేందుకు సరిహద్దుల్లో భారీ గోడ నిర్మిస్తా. దాని ఖర్చును మెక్సికో నుంచి వసూలు చేస్తా'.. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన. ఎన్నికలు ముగిసి అమెరికా అధ్యక్ష పీఠాన్ని అధిరోహించగానే ట్రంప్ మాట మారిపోయింది. 'సరిహద్దు గోడకు ప్రాధాన్యం లేదు' అని మెక్సికో అధ్యక్షుడు ఎన్‌రిక్ పెనా నీటోతోనే ట్రంప్ చెప్పేశారు. గోడ నిర్మాణానికి పైసా ఇచ్చేదిలేదని ఎన్‌రిక్ స్పష్టం చేయగా, 'ఫర్వాలేదు. విషయాన్ని మీడియాకు చెబితే నాకు ఇబ్బంది' అని ట్రంప్ విన్నవించుకున్నారు. ట్రంప్ ఈ ఏడాది జనవరి 27, 28 తేదీల్లో మెక్సికో అధ్యక్షుడు ఎన్‌రిక్ పెనానీటో, ఆస్ట్రేలియా ప్రధాని మాల్కం టర్న్‌బుల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆ సంభాషణలను 'వాషింగ్టన్ పోస్టు' పత్రిక



ట్రంప్-ఎన్‌రిక్ (ఫైల్)

యథాతథంగా ప్రచురించింది. రహస్యంగా ఉండాల్సిన దేశాధినేతల ఫోన్ సంభాషణల లీక్‌పై విమర్శలు వెల్లువెత్తుతుంటే, సరిహద్దు గోడపై ట్రంప్ వ్యాఖ్య అమెరికన్ల ఔన్నత్యాన్ని దిగజార్చేలా ఉందని ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిదేశభద్రతతో ముడిపడిన అంశమని, దీన్ని తీవ్రంగా పరిగణిస్తామని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. శరణార్థులను మా దేశంలోకి అనుమతించడం మేం చేసిన అతిపెద్ద తప్పు అని ఆస్ట్రేలియా ప్రధాని టర్న్‌బుల్‌తో ట్రంప్ ఫోన్‌లో చెప్పడం కూడా వివాదాస్పదమైంది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యంపై వాస్తవాలను నిర్ధారించేందుకు స్పెషల్ కౌన్సెల్ రాబర్ట్ ముల్లర్.. గ్రాండ్ జ్యూరీని ఏర్పాటు చేస్తారని వాల్‌స్ట్రీట్ జర్నల్ ఓ కథనాన్ని ప్రచురించింది.

జడ.. దడ దడ!

- మహిళల వెంట్రుకలకు కత్తెర వీడని మిస్టరీ
- భయం గుప్పిట ఢిల్లీ పరిసర గ్రామాలు


న్యూఢిల్లీ, ఆగస్టు 4: రాజస్థాన్, హరియాణా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ పరిధిలోని గ్రామాల్లో 'జడల జంఝూటం' మొదలైంది. 30 మంది మహిళల జడలను కోసేశారు. "ఉన్నట్టుండి తల పగిలిపోయేంతగా నొప్పి మొదలైంది. స్పృహ కోల్పోయాను. మెలకువ వచ్చి చూసేసరికి నా పొడవాటి జడ ముక్కలుముక్కలుగా తెగి కింద పడి ఉంది" అని శ్రీదేవి (55) అన్నారు. "హుషారుగా, ఆరోగ్యంగా ఉండే మా అమ్మ ఇప్పుడు నీరసపడిపోయింది. జడలో ఉన్న ఆమె శక్తిని మంత్రగాళ్లు లాగేసుకున్నారు" అని శ్రీదేవి కుమారుడు మనోజ్ అన్నారు. ఈ భయంతో అమ్మాయిలను బడికి పంపడం మానేశారు. పోలీసులు ఆకతాయిల పనిగా కొట్టేస్తున్నారు. స్థానికులు మాత్రం ఇది క్షుద్రశక్తులు, మంత్రగాళ్ల పనిగానే నమ్ముతున్నారు. స్థానిక జ్యోతిష్యులు, పండితుల సలహా మేరకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఊరి చుట్టూ 'రక్ష రేఖ'లు గీస్తున్నారు.

భారత్ కల నిజమవుతోంది!

- 'నావిక్' శకంలో మరో మైలురాయి
- మన అణు గడియారాలతో అనుసంధానం
- ఇస్రో, ఎన్‌పీఎల్ మధ్య ఒప్పందం

భారత్‌కల నిజమవుతోంది. అమెరికాపై ఆధారపడడానికి తెరపడనుంది. స్వదేశీ గ్లోబల్ పొజిషనింగ్ వ్యవస్థ నావిక్‌ను, నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ(ఎన్‌పీఎల్)కి చెందిన అణు గడియారాలతో అనుసంధానం చేయనున్నారు. ఈ మేరకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)- ఎన్‌పీఎల్ మధ్య శుక్రవారం ఒప్పందం కుదిరింది. ఇప్పటి దాకా ఇస్రోకు చెందిన ఉపగ్రహాలను అమెరికాకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్స్ అండ్ టెక్నాలజీ (ఎన్ఐఎస్‌టీ)కి చెందిన అణు గడియారాలతో అనుసంధానం చేస్తున్నారు. వీటిని ఎన్‌పీఎల్‌కి చెందిన స్వదేశీ అణు గడియారాలతో అనుసంధానం చేస్తే సమయ నియంత్రణకు అమెరికా ఎన్ఐఎస్‌టీపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. "అమెరికాపై ఎల్లప్పుడు మనం ఆధారపడలేం. అవగాహన ఒప్పందాలపై సంతకాలు పూర్తయ్యాయి కాబట్టి ఇకపై ఉపగ్రహాలలోని గడియారాలను మన అణు గడియారాలతో అనుసంధానం చేస్తాం.." అని ఎన్‌పీఎల్ డైరెక్టర్ దినేష్ అశ్వాల్ వెల్లడించారు. భూమిపై ఏ ప్రాంతంలో ఉన్నా ఉపగ్రహాల ద్వారా ఒక వ్యక్తి ఉన్న ప్రదేశాన్ని గుర్తించటానికి ఉపయోగించే టెక్నాలజీని గ్లోబల్ పొజిషనింగ్ వ్యవస్థ (జీపీఎస్) అంటారు. ఇది అమెరికాకు చెందినది. సైనికావసరాల విషయంలో అమెరికా కొన్ని సార్లు ఇబ్బంది పెడుతూ ఉంటుంది. దీంతో మన కోసం ఓ ప్రత్యేక ఉపగ్రహ వ్యవస్థను రూపొందించుకోవాలని నిర్ణయించి ఇస్రోకు బాధ్యత అప్పగించారు. ఇస్రో- నేవిగేషన్ విత్ ఇండియన్ కనిస్టిలేషన్ (నావిక్) పేరిట ఏడు ఉపగ్రహాలతో ఒక వ్యవస్థను ప్రయోగించింది. వీటి ద్వారా వాహనాల కదలికలను సులభంగా తెలుసుకోవచ్చు.

–స్పెషల్ డెస్క్



అణు గడియారాలంటే..

ప్రతి దేశం తమ సమయాన్ని తామే నిర్దేశించుకోవాలని ప్రయత్నిస్తుంది. దీని కోసం ప్రతి దేశానికి ఒక టైమ్ కీపింగ్ వ్యవస్థ ఉంటుంది. సాధారణంగా వీటిలో అత్యాధునికమైన అణు గడియారాలుంటాయి. వీటికి చాలా కచ్చితత్వం ఉంటుంది. ఇవి దాదాపు మూడు లక్షల ఏళ్లలో ఒక సెకను కాలాన్ని మాత్రమే తేడా చూపిస్తాయి. వీటిని సీసియంతో తయారుచేస్తారు.

నావిక్‌తో ప్రయోజనాలెన్నో..

పౌర సేవలతో పాటు నావిక్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వాహనాలను గుర్తించడంతో పాటు భారత సముద్ర జలాల్లో ఉన్న బోట్లను కూడా గుర్తించటానికి వాడవచ్చు. ఇస్రో దీనికోసం ప్రత్యేక ప్రణాళిక తయారుచేస్తోంది. మత్స్యకారుల బోట్లకు నావిక్ రిసీవర్లను పెట్టి అవి ఎక్కడ ఉన్నాయో గుర్తించవచ్చు.సముద్రంలోకి వెళ్లేటప్పుడు వారికి అవసరమైన సమాచారాన్ని అందించవచ్చు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.